13 . 2. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శుక్రవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 249 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## బలహీన వర్గాల జీవన ప్రమాణాలు పెంచేలా బడ్జెట్ లో బీసీ సంక్షేమ శాఖ ప్రతిపాదనలు ఉండేలా చర్యలు

- విజన్ 2047 లక్ష్యానికి అనుగుణంగా రవాణా శాఖ,ఆర్టీసీ కార్యాచరణ
- మంత్రి పొన్నం ప్రభాకర్.



మామునూరు ఎయిర్‌పోర్టు పనులు

## ప్రారంభించండి

- తెలంగాణ ఎయిర్‌పోర్ట్‌లకు అనుమతులు ఇవ్వండి
- కేంద్రమంత్రి రామ్మోహన్‌కు సీఎం రేవంత్ వినతి



## కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో రేవంత్ భేటీ

- గాంధీసరోవర్ ప్రాజెక్ట్ శంకుస్థాపనకు ఆహ్వానం
- రక్షణ భూముల బదలాయింపు చేయాలని వినతి

రాబోయే పదిన్నరేళ్ల పాటు

# నేనే సీఎం



- 2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు
- అప్పుడే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు
- నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది
- ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని ప్రతిపాదిస్తా
- నా ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ అనేది లేదు
- కిషన్‌రెడ్డి లేఖ రాస్తే సీబీఐకి ఫోన్‌ట్యాపింగ్ కేసు
- నిబంధనల ప్రకారమే సింగరేణి టెండర్లు
- ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో రేవంత్ రెడ్డి

*2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు జరుగుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అప్పుడే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయని పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని ఆయన వెల్లడించారు. నూటికి నూరు శాతం తన ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ లేదని స్పష్టం చేశారు. ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.*

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12( వెలుతురు):** కేంద్రబడ్జెట్‌లో తెలంగాణకు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు వచ్చిందని, హైదరాబాద్ నగరాన్ని బుల్లెట్ ట్రైన్ హబ్‌గా మారుస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఆ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రమంత్రికి ఇచ్చామన్నారు. ఫ్యూచర్‌సిటీ, ఎయిర్‌పోర్టునకు సమీపంలో 500-700 ఎకరాలు ఇవ్వాలనుకుంటున్నామని వెల్లడించారు. అమీర్‌పేటలో ఎన్టీఆర్ విగ్రహం పెట్టితీరుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నందమూరి తారకరామారావుకు భారతరత్న ఇవ్వాలని ప్రతిపాదిస్తానని తెలిపారు. 2018లో తెచ్చిన నిబంధనల ప్రకారమే సింగరేణిలో టెండర్లు జరిగాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సింగరేణి టెండర్లపై ప్రతి డాక్యుమెంట్?ను అసెంబ్లీలో పెడతానన్నారు. ఆరోపణలు తప్పని తేలితే కిషన్?రెడ్డి క్షమాపణలు చెబుతారా అని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. సింగరేణి సంస్థ అప్పులు తమ హయాంలో పెరగలేదన్నారు. కేసీఆర్? పెట్టిన బకాయిలే ఎక్కువగా ఉన్నాయని వివరించారు. సింగరేణి విషయంలో కేసీఆర్?ను కిషన్?రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదన్నారు. మొత్తగా



## రాష్ట్రంలో 44వేలకు పైగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

- అక్రిడిటేషన్ ప్రక్రియ మరింత పారదర్శకంగా అర్హులందరికీ న్యాయం
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



## ఇండియా - అమెరికా ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా కార్మిక, కర్షక సంఘాల భారీ ర్యాలీ ,ధర్నా

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 12:** ఇందిరా పార్క్ వద్ద ఇండియాఅమెరికా ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా కార్మిక, కర్షక సంఘాలు భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించాయి. ఈ నిరసన కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, దేశీయ పరిశ్రమలు, చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాలు, రైతులు, కార్మికుల ప్రయోజనాలను పణంగా పెట్టే విధంగా ఏ వాణిజ్య ఒప్పందం ఉండకూడదని స్పష్టం చేశారు. దేశ ఆర్థిక

- కాంగ్రెస్ ప్రలోభాలకు తెరదీసింది
- దేశమంతా కరీంనగర్ వైపు చూస్తోంది
- కౌంటింగ్ వద్ద అప్రమత్తంగా ఉండండి
- చిన్న పొరపాటు చేసినా నష్టపోతాం జాగ్రత్త
- కార్పొరేటర్ అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లతో కేంద్ర మంత్రి సమావేశం
- సంజయన్నా... మీ మేలు జన్మలో మరువలేం
- మీ కష్టం...మీ సహకారం... మీ సాయం ఎనలేనిది
- సంజయన్నకు ధన్యవాదాలు చెప్పిన కార్పొరేటర్ అభ్యర్థులు
- గెలిస్తే అందరం కలిసి కొండగట్టుకు పాదయాత్రగా వెళ్లి అంజన్నను దర్శించుకోవాలనే యోచన



## మెజారిటీ స్థానాలు బీజేపీకే రాబోతున్నయ్

*కరీంనగర్ కార్పోషన్ ఫలితాల్లో మెజారిటీ స్థానాలు బీజేపీ కైవసం చేసుకోబోతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. యావత్ దేశమంతా కరీంనగర్ ఫలితాలవైపు చూస్తోందన్నారు. బీజేపీకి అనుకూల ఫలితాలు రాబోతున్నాయని, కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుని చరిత్ర సృష్టించబోతున్నామని చెప్పారు. గురువారం రోజున కరీంనగర్ లోని రాజశ్రీ గార్డెన్ లో బీజేపీ కార్పోరేటర్ అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లతో బండి సంజయ్ కుమార్ సమావేశమయ్యారు.*

**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 12:** బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, పార్టీ సీనియర్ నేతలు వాసాల రమేశ్, సాయిని మల్లేశం, గుజ్జ శ్రీను తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ "కరీంనగర్ లో బీజేపీకి మెజారిటీ స్థానాలు రాబోతుండటంతో అధికార కాంగ్రెస్ పార్టీలో కలవరం మొదలైంది. ప్రలోభాలకు గురిచేసి బీజేపీ కార్పొరేటర్లను గుంజాలని చూస్తోంది. అప్పుడే కాంగ్రెస్ నేతలు ఫోన్లు చేస్తూ ప్రలోభాల స్కెచ్ కు తెరదీశారు. జాగ్రత్తగా ఉండండి."అని సూచించారు. పార్టీని మోసం చేస్తే

## ప్రభుత్వ కొత్త ఆరోగ్య పథకం

- అపరిమిత వైద్య సేవలు అందేలా పథకం
- ఉద్యోగుల హెల్త్‌కేర్ ట్రస్ట్ సమావేశంలో సీఎస్ వెల్లడి



## ఉగాదికి సనత్‌నగర్ టిమ్స్

### మార్చి రెండో వారానికల్లా పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశం



- సిద్ధమైన 16 ఆపరేషన్ థియేటర్లు
- రెడీగా సీటీ స్కాన్, ఎంఆర్ఐ మిషన్లు
- గుండె ఆపరేషన్ల కోసం క్యాథ్‌ల్యాబ్
- అవయవమార్పిడి కోసం ఆర్గాన్‌ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్
- ఏర్పాట్లపై మంత్రి దామోదర్ రాజనర్సింహా రివ్యూ

**హైదరాబాద్,ఫిబ్రవరి12 వెలుతురు:** పేదలకు కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని పూర్తి ఉచితంగా అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సనత్‌నగర్ టిమ్స్ ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. ఉగాది పండుగ రోజున ఈ హాస్పిటల్‌ను ప్రారంభించి ప్రజలకు అంకితం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈలోగా సివిల్ పనులు, ఎక్విప్‌మెంట్ ట్రయల్స్ అన్నీ పూర్తి చేసి, హాస్పిటల్‌ను వైద్య సేవలు అందించేందుకు సిద్ధం చేయాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆఫీస్‌లో టిమ్స్ సనత్‌నగర్ పనుల పురోగతి, డాక్టర్లు, సిబ్బంది నియామకంపై మంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, డీఎంఈ డాక్టర్ నరేంద్ర కుమార్, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ ఫణీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓపీ రూమ్‌లు, డయాగ్నస్టిక్స్, ఇన్‌పేషెంట్ డిపార్ట్‌మెంట్లు, వార్డులు, ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూల ఏర్పాటుపై మంత్రి ఆరా తీశారు. 1000 బెడ్ల కెపాసిటీతో నిర్మించిన సనత్‌నగర్ టిమ్స్‌లో మౌలిక






## నాపై కేసులు పెట్టినా వెనక్కి తగ్గను

- ట్రంప్ చేతుల్లో నరేంద్ర మోదీ పగ్గాలు ఉన్నాయి
- ఆ ట్రేడ్ డీల్ వల్ల దేశ రైతులు నష్టపోతారు
- రైతుల రక్తాన్ని ట్రంప్‌కు మోదీ అమ్మేశారు
- నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు చేసిన రాహుల్

## ఎవరికి ఎన్ని స్థానాలు?

- ఫలితాలపై అభ్యర్థుల్లో ఉత్కంఠ
- ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రధాన పార్టీలు
- ఎక్కడా తగ్గకుండా పెద్ద ఎత్తున ప్రచారాలు
- నేడే మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు
- ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తిచేసిన ఈసీ
- ఉదయం 8 గంటల నుంచి జరగనున్న లెక్కింపు






ఎన్ని కార్పోరేషన్‌లు అయినా

## ఎగిరేది గులాబీ జెండాయే

### శేరిలింగంపల్లి నేతలతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి12 వెలుతురు:** హైదరాబాద్ కార్పొరేషన్‌ను ఎన్ని కార్పొరేషన్లు చేసినా ఎగిరేది మాత్రం ఖచ్చితంగా

## నాపై కేసులు పెట్టినా వెనక్కి తగ్గను

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12( వెలుతురు):**

ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. తనపై కేసులు పెట్టినా, ప్రివిలేజ్ మోషన్ దాఖలు చేసినా తాను పట్టించుకోనని అన్నారు. తాను దేశ రైతుల కోసం పోరాడుతానని తెలిపారు. అలాగే భారత్- అమెరికా ట్రేడ్ ద్వారా ప్రధాని మోదీ దేశాన్ని, రైతులను అమ్మేశారని ఆరోపించారు. ఈ క్రమంలో మోదీని రైతు వ్యతిరేకిగా అభివర్ణించారు. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేతుల్లో నరేంద్ర మోదీ పగ్గాలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో తాను మాట్లాడిన ఓ వీడియోను రాహుల్ పోస్టు చేశారు.రైతుల జీవనోపాధిని హరించే లేదా దేశ ఆహార భద్రతను బలహీనపరిచే ఏ వాణిజ్య ఒప్పందం అయినా అన్నదాతలకు వ్యతిరేకమే. రైతు వ్యతిరేకి మోదీ ప్రభుత్వాన్ని ఆహార సరఫరాదారుల ప్రయోజనాలపై రాజీ పడనివ్వం. నిన్న(బుధవారం) నేను పార్లమెంటులో నిజం మాట్లాడాను. మీకు (ప్రభుత్వానికి) నచ్చకపోతే అది వేరే విషయం. దేశం సత్యాన్ని అర్థం చేసుకోగలదు. నేను రైతులపక్షాన నిలబడతాను. అస్సలు వెనక్కి తగ్గను. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ, నేను రైతులకు అండగా ఉంటాం. వారికి అన్యాయం జరగనివ్వమని అన్నారు. రైతులే దేశానికి పునాది అని రాహుల్ గాంధీ తెలిపారు. అమెరికాతో ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా ప్రధాని మోదీ దేశంలోని పత్తి, సోయాబీన్స్, యాపిల్, పండ్ల రైతులను అమ్మేశారని ఆరోపించారు. కొన్నేళ్లుగా విదేశీయులు దేశ వ్యవసాయ మార్కెట్‌ను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, వారికి నరేంద్ర మోదీ ఈ ట్రేడ్ డీల్ ద్వారా ద్వారాలు తెరిచారని మండిపడ్డారు. ఇది నిజమని, ఈ విషయం మోదీకి కూడా తెలుసని విమర్శించారు. మోదీ తన మిత్రులైన అదానీ, అంబానీ, విదేశీ శక్తుల కోసం మొత్తం దేశ వ్యవసాయ మార్కెట్లకు తలుపులు తెరుస్తారని ఆరోపించారు. మోదీ రైతు వ్యతిరేకి అని ఈ విషయం యావత్ దేశానికి, అన్నదాతలకు తెలుసని పేర్కొన్నారు.విదేశీ వ్యవసాయ ఉత్పత్తులకు భారత మార్కెట్ ద్వారాలు తెరవడం దేశ ఆహార భద్రత, రైతుల జీవనోపాధిపై చేసిన ప్రత్యక్ష దాడిగా రాహుల్ అభివర్ణించారు. పత్తి, సోయాబీన్, జొన్నలు, పండ్ల రైతులు ఇప్పటికే ప్రమాదంలో ఉన్నారన్నారు. దేశంలోని 99.5 శాతం మంది పేద, సన్నకారు రైతులే ఉన్నారని వెల్లడించారు. వారు పండించే పంటలకు మద్దతు ధర ఉండదని, సబ్సిడీలు కూడా అందవని పేర్కొన్నారు. ఈ క్రమంలో దేశ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. అమెరికాలో వ్యవసాయం యంత్రాలను ఉపయోగించి చేస్తారని, వారికి ప్రభుత్వం భారీ సబ్సిడీలు అందిస్తుందన్నారు.

## ఎన్ని కార్పొరేషన్‌లు అయినా ఎగిరేది గులాబీ జెండాయే

గులాబీ జెండానేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి తన అనుచరులతో కలిసి గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలోకేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఎమ్మెల్యేలు పోయినా.. పార్టీ వెన్నెముక కార్యకర్తలేనన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పార్టీని వీడినా, కార్యకర్తలు మాత్రం చెక్కుచెదరకుండా కేసీఆర్ నాయకత్వంలోనే ఉన్నారని ప్రశంసించారు. మొత్తం హైదరాబాద్‌లోనే శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీకి నంబర్ వన్ కోటగా నిలిచింది. స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు వెళ్లినా, బంగారం వంటి కొత్త నాయకులు వందల సంఖ్యలో పార్టీలో చేరుతున్నారు. శేరిలింగంపల్లిలోని 24 డివిజన్లలో క్లీన్ స్వీప్ చేసే సత్తా మనకుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అరచేతిలో వైకుంఠం చూపి అధికారం దక్కించుకుందని కేటీఆర్ విమర్శించారు. మరోవైపు బీజేపీ 12 ఏళ్లుగా తెలంగాణకు 12 పైసల పని కూడా చేయలేదని, అది 'పూజకు పనికిరాని పువ్వు' అని ఎద్దేవా చేశారు. 'వెట్టి పనికైనా, మట్టి పనికైనా మనోడే ఉండాలి' అన్న నానుడిని గుర్తు చేస్తూ, తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని కేటీఆర్ పేర్కొన్నారు. నగరంలో శాంతిభద్రతలు అదుపు తప్పాయని కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ ప్రతిష్ఠ దెబ్బతింటోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టపగలే సుల్తాన్ బజార్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో దోపిడీలు, చందానగర్‌లో జ్యువెలరీ షాపులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో వ్యాపారాలు, వాణిజ్య సంస్థలు కుదేలయ్యాయని, కొత్త కొలువులు రాకపోగా ఉన్నవి పోయే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. త్వరలో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల కోసం డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహించి పార్టీని మరింత పటిష్టం చేస్తామన్నారు కేటీఆర్. ఎమ్మెల్యే లేరని భయపడకండి, మీకు అండగా నేను, తలసాని శ్రీనివాస్ యాదవ్, అరికెపూడి, కృష్ణారావు ఉంటాం. ఏ అవసరమొచ్చినా మేము అందుబాటులో ఉంటామని కేటీఆర్ హామీ ఇచ్చారు. తప్పుడు ఓటు వేస్తే ఐదేళ్ల పాటు శిక్ష అనుభవించాల్సి వస్తుందని, ఓటు వేసే ముందు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని.. ముఖ్యంగా మహిళా లోకానికి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావడం శుభపరిణామమని, విజయ్ కుమార్ రెడ్డి వంటి యువకులు పార్టీకి ఆస్తి అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీష్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు , నేతలు పాల్గొన్నారు.

## మామునూరు ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభించండి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 వెలుతురు:**

వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టు పనులు త్వరగా ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రంలో నాలుగు కొత్త ఎయిర్‌పోర్టుల అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, సహాయం కోరారు. భేటీలో మామునూరు, కొత్తగూడెం, అంతర్గాం, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు సంబంధించిన పలు అంశాలు చర్చకు వచ్చాయి. మామునూరు విమానాశ్రయానికి భూ సేకరణ పూర్తి కావడంతో, అవసరమైన నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి వినతి చేశారు. అలాగే, కొత్తగూడెం ఎయిర్‌పోర్ట్ కోసం పాల్వంచలో స్థలం గుర్తించినందున, అబ్‌స్ట్రక్షన్ లిమిట్ సర్వే, ఫీజిబిలిటీ స్టడీలు త్వరగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అంతర్గాం ఎయిర్‌పోర్ట్ కోసం ప్రత్యామ్నాయ స్థలం గుర్తించినట్లు తెలిపిన సీఎం.. వెంటనే అనుమతులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని కోరారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ విషయంలో అదనంగా 249.82 ఎకరాల భూమి కేంద్ర ప్రభుత్వానికి సిద్ధంగా ఉందని సీఎం తెలియజేశారు. ఈ ఎయిర్‌పోర్ట్ నిర్మాణాన్ని ఒక సంవత్సరంలో పూర్తి చేసి, ఎయిర్‌బస్ సర్వీసులు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం వెంట ఎంపీలు కడియం కావ్య, మల్లు రవి తదితరులు ఉన్నారు.

## కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో రేవంత్ భేటీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 వెలుతురు :**

మూసీ పునరుద్ధరణలో భాగంగా హైదరాబాద్‌లో నిర్మించబోతున్న గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌కు హాజరు కావాలని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.అలాగే ఈ ప్రాజెక్టుకు అవసరమైన రక్షణ భూములను బదలాయించాలని వేడుకున్నారు. ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. గురువారం ఉదయం దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఫిబ్రవరి చివరి వారంలో నిర్వహించే గాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఈసా.. మూసీ నదుల సంగమ స్థలంలో కార్యక్రమం చేపడుతున్నట్లు రక్షణ మంత్రికి సీఎం వివరించారు. 1948 ఫిబ్రవరిలో మహాత్ముని చితాభస్మాన్ని ఈసా.. మూసీ సంగమ స్థలిలో నిమజ్జనం చేశారని కేంద్ర మంత్రికి తెలిపారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపడుతున్నట్లు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు వివరించారు. బాపూఘాట్‌ను ప్రపంచ స్థాయి విద్యా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పర్యావరణ చిహ్నంగా నిలపనున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు.అంతకు ముందు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయాలు, పరిపాలన అంశాలపై పార్టీ పెద్దలతో చర్చించారు. దావోస్ పర్యటన, హార్వర్డ్ శిక్షణ, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన విషయాలను వివరించారు. రేవంత్ రెడ్డి కొందరు కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారని అధికార వర్గాలు తెలిపాయి. పార్లమెంటుకు వెళ్లి ఎంపీలను కలిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు.

## మాదాపూర్‌లో హైడ్రా కూల్చివేతలు

**- నిర్మాణాలు కూల్చివేస్తుండగా అడ్డుకున్న స్థానికులు**

**హైదరాబాద్,ఫిబ్రవరి12( వెలుతురు):**

హైదరాబాద్‌లోని మాదాపూర్ ఖానామెట్‌లో ఉద్రిక్తత నెలకొంది. సర్వే నెంబర్ 55లో రోడ్డుపై ఉన్న దుకాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఇక్కడి అర్ధరాత్రివేళ ఆలయం సమీపంలోని నిర్మాణాలను కూల్చివేస్తుండగా ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు, స్థానికులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత ఏర్పడింది. ఈ నిర్మాణాలపై స్టేటస్ కో ఉండగా అయినప్పటికీ హైడ్రా అధికారులు కూల్చివేశారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా దౌర్జన్యంగా కూల్చివేతలు చేపట్టారని ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని బాధితులు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కాగా, అనుమతులు లేకుండా భవనాలు, షెడ్లు నిర్మించారని ఆరోపిస్తూ హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. ప్రభుత్వ భూమిలో రోడ్డు పక్కన అనధికారికంగా దుకాణాలు ఏర్పాటు చేశారని, అవి అక్రమ నిర్మాణాలని హైడ్రా అధికారులు చెబుతున్నారు.

## రాబోయే పదిన్నరేళ్ల పాటు నేనే సీఎం

ఉన్నానని తనను మాత్రమే ఆయన ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు."2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు జరుగుతాయి. జమిలి ఎన్నికల్లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయి. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు వచ్చింది. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు ప్రతిపాదనలు కేంద్రమంత్రికి ఇచ్చాము. ఫ్యూచర్‌సిటీ, ఎయిర్‌పోర్టు సమీపంలో 500-700 ఎకరాలు ఇవ్వాలనుకుంటున్నామని తెలిపారు. తన ప్రభుత్వంలో నూటికి నూరుశాతం ఫోన్?ట్యాపింగ్ లేదని రేవంత్ రెడ్డి అన్నారు. తాను ప్రజల అభిప్రాయాన్ని మాత్రమే తెలుసుకుంటానని ఆయన తెలిపారు. నాలుగు గోడల మధ్య జరిగే వ్యవహారం తనకు అవసరం లేదని వివరించారు. ఎస్ఐబీ ఫిర్యాదుతోనే కేసు దర్యాప్తు జరుగుతోందని వివరించారు. ఎస్?ఐబీలో పరికరాల మాయంతోనే కేసు బయటపడిందన్నారు. కిషన్?రెడ్డి లేఖ రాస్తే ఫోన్? ట్యాపింగ్ కేసు కూడా సీబీఐకి ఇస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్?కు రాజకీయ ప్రత్యర్థులే తప్ప శత్రువులు లేరని రేవంత్ రెడ్డి చెప్పారు. కాళేశ్వరంపై సీబీఐ దర్యాప్తు కోరుతూ లేఖరాసి 6 నెలవుతుందని, కేంద్రం ఇంతవరకు ఎందుకు నిర్ణయం తీసుకోలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. విద్యుత్? కొనుగోలు వ్యవహారం కేసును త్వరలోనే సీబీఐకి ఇస్తామని ఆయన వెల్లడించారు. రాబోయే పదిన్నరేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని, తనకు రాష్ట్రంలో ఎవరూ పోటీ లేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోనే కాకుండా, ప్రతిపక్షాల్లో కూడా తనకు పోటీ ఇచ్చే నాయకుడు లేడని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. బీఆర్ఎస్ నేతల విమర్శలపై స్పందిస్తూ, తనను విమర్శించిన వారికే తాను సమాధానం ఇస్తున్నానని, ఎవరిపైనా వ్యక్తిగత కక్ష సాధించడం లేదని అన్నారు. "కేసీఆర్‌ను జైల్లో పెట్టాలనుకుంటే ఎప్పుడో పెట్టేవాడిని. కానీ, ఆయన ఫామ్‌హౌస్‌కే పరిమితమై స్వీయ శిక్ష విధించుకున్నారు. అలాంటి వ్యక్తిని జైల్లో వేయాల్సిన అవసరం నాకు లేదు" అని రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫార్ములా సిటీ కేసులో మనీ లాండరింగ్ ఆరోపణలు ఉన్నప్పటికీ కేటీఆర్‌ను ఈడీ ఎందుకు విచారించడం లేదని ఆయన ప్రశ్నించారు.సింగరేణి బొగ్గు గనుల కేటాయింపు వివాదంపై రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పూర్తి వివరాలతో చర్చిస్తామని సీఎం తెలిపారు. కేంద్ర బొగ్గు శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి ఈ వ్యవహారంలో వాస్తవాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై సీబీఐ విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ రాసినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదని అన్నారు.

## ఎవరికి ఎన్ని స్థానాలు?

**హైదరాబాద్,ఫిబ్రవరి12( వెలుతురు):**

మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో ఓట్ల లెక్కింపునకు ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైన ఓటర్ల తీర్పు నేడు వెల్లడి కానుంది. ఉదయం 8 గంటల 123 కేంద్రాల్లో లెక్కింపు జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాల్టీల్లో 28 లక్షల 4వేల 274 ఓట్లు 7 కార్పొరేషన్లలో లక్ష 5 వేల 132 ఓట్లు లెక్కించాల్సి ఉంది. స్ట్రాంగ్ రూముల్లో 16 వేల 31 బ్యాలెట్ బాక్సుల్లో ఓట్లను భద్రపరిచారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియ, ఫలితాల వెల్లడికి సంబంధించిన మార్గదర్శకాలపై అధికారులకి రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభంకానుంది. ఆ తర్వాత బ్యాలెట్ బాక్సుల్లోని ఓట్లు లెక్కిస్తారు. పోలింగ్ కేంద్రం వారీగా 25 బ్యాలెట్ పత్రాలని ఒక బండిల్‌గా చేసి లెక్కింపు చేపట్టనున్నారు. ఒక్కో రౌండ్‌కు 40 కట్టలు అంటే వెయ్యి ఓట్లను కౌంటింగ్ టేబుల్‌కు పంపిస్తారు. ఓట్లను ఏజెంట్లకు చూపించి అభ్యర్థుల వారీగా ట్రేలో వేస్తారు. అభ్యర్థులకు వచ్చిన ఓట్లను 100 చొప్పున బండిల్ చేస్తారు. రౌండ్లు, టేబుళ్ల వారీగా అభ్యర్థులు నోటా, చెల్లని ఓట్ల వివరాలు నమోదు చేసి చివరకి ఫలితాలు ప్రకటించనున్నారు.ఓట్ల లెక్కింపు కోసం సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లని రాష్ట్ర ఎన్నికల సంఘం శిక్షణ ఇచ్చింది. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 సెక్షన్ అమల్లో ఉంటుంది. కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు, అభ్యర్థులు, వారి ఏజెంట్లకు మాత్రమే ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి అనుమతి ఉంటుందని ఎస్?ఈసీ స్పష్టంచేసింది. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తులకు కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతి లేదని తెలిపింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియను వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎస్?ఈసీ, డీజీపీ, కలెక్టర్ల కార్యాలయాల్లో ఉన్నతాధికారులు పరిశీలించనున్నారు. బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పట్టణాలు, నగరాలన్నీ కలిపి 73.01 శాతం పోలింగ్ నమోదైంది. మున్సిపాలిటీల్లో 75.88, కార్పొరేషన్లలో 66.05 శాతం మంది ఓట్లు వేశారు. మున్సిపాలిటీల్లో అత్యధికంగా చౌటుప్పల్‌లో 91.91 శాతం, అతి తక్కువగా నందికొండలో 59.68 శాతం పోలింగ్ నమోదైంది. చౌటుప్పల్‌తో పాటు చండూరు, జిన్నారం, పోచంపల్లి మున్సిపాలిటీల్లో 90 శాతానికిపైగా ఓటర్లు ఓటు వేశారు. 46 మున్సిపాలిటీల్లో 80 శాతం, 51 మున్సిపాలిటీల్లో 70 శాతం, 15 మున్సిపాలిటీల్లో 60 శాతం దాటింది. రెండు కార్పొరేషన్లలో పోలింగ్ 70 శాతానికి పైగా, నాలుగింటిలో 60 శాతానికి పైగా నమోదైంది. కార్పొరేషన్లలో నల్గొండలో 77.36 శాతం, కొత్తగూడంలో 74.52, రామగుండంలో 69.32, మహబూబ్‌నగర్‌లో 67.73, మంచిర్యాలలో 64.90, కరీంనగర్‌లో 62.98, నిజామాబాద్‌లో 59.12 శాతం పోలింగ్ జరిగింది. పట్టణాలు, నగరాల్లో పురుషుల కంటే మహిళలు ఎక్కువగా ఓటింగ్?లో పాల్గొన్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నింటిలో కలిపి పురుషులు 72.63 శాతం ఓట్లేయగా, మహిళలు 73.39 శాతం మంది ఓటు వేశారు.రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీల్లోని 2 వేల 582 వార్డుల్లో 13 లక్షల 61 వేల 285 మంది పురుషులు, 14 లక్షల 42 వేల 751 మంది మహిళలు, 238 మంది ట్రాన్స్‌జెండర్లు ఓట్లు వేశారు. ఏడు కార్పొరేషన్లలో 4 లక్షల 90 వేల 544 మంది పురుషులు, 5 లక్షల 14 వేల 475 మంది మహిళలు, 113 మంది ట్రాన్స్‌జెండర్లు ఓట్లు వేశారు. పోలింగ్ సరళిని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో ఎస్ఈసీ రాణికుముదిని, సీడీఎంఏ కార్యాలయంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి టీకే శ్రీదేవి నిరంతరం పర్యవేక్షించి, క్షేత్రస్థాయిలో అవసరమైన విషయాలను ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేశారు. మున్సిపల్? ఎన్నికల పోలింగ్ పూర్తయిందని ఊపిరి పీల్చుకున్న రాజకీయ పార్టీల నేతలు, అభ్యర్థులు తమకు ఎన్ని ఓట్లు పడ్డాయోనని అంచనా వేసుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్?ఎస్? పార్టీలు ఈ పురపాలక ఎన్నికలను ప్రతిష్మాత్మకంగా తీసుకున్నాయి. ఎక్కడా తగ్గకుండా పెద్ద ఎత్తున ప్రచారాలు నిర్వహించాయి. ఇప్పుడు వెలవడనున్న ఫలితాలపై అన్ని పార్టీల అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. తమ అభ్యర్థుల గెలుపు, ఓటములు ఎలా ఉండబోతున్నయి? అసలు ఓట్లు ఎన్ని పడ్డాయి. మెజార్టీ ఎంత వస్తుంది? అనే ప్రశ్నలలో మునిగి తేలుతున్నారు. పోలింగ్ బూత్‌ల వారీగా పడిన ఓట్లు, ఏజెంట్ల వద్ద ఉన్న వివరాలతో కాలనీల వారీగా ఎవరెవరు ఓట్లు తమకు వేశారోనని పలు విశ్లేషణలు చేసుకుంటున్నారు. పోలింగ్ సరళిని పార్టీల నాయకత్వాలకు వివరిస్తున్నారు. ఇప్పటికే కొందరు ఎగ్జిట్ పోల్స్ అంటూ కొన్ని మున్సిపాలిటీల్లో ఎవరికి ఎన్ని స్థానాలు వస్తాయి? ఎవరు మున్సిపల్? ఛైర్మన్?లను గెలుచుకోనున్నారో? అనే విషయాలను అంచనా వేసి చెబుతున్నారు. అనుకూలంగా ఉండే సర్వేలకు తెగ ఆనందపడిపోతున్నారు. ప్రతికూలంగా ఉంటే మీ సర్వే తప్పు అని కొట్టి పారేస్తున్నారు. మరోవైపు మక్తల్ మున్సిపాలిటీలో మొత్తం వార్డుల సంఖ్య 16. సంబంధిత కౌన్సిలర్ స్థానాలకు ప్రధాన పార్టీల అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఈ క్రమంలో పోలింగ్‌కు ఒక రోజు ముందు అంటే ఫిబ్రవరి 10వ తేదీన 6వ వార్డు నుంచి పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహదేవప్ప అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడంతో దుమారం చెలరేగింది. ఆ వెంటనే బీజేపీ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, కాంగ్రెస్? నాయకుల బెదిరింపుల వల్లే మహదేవప్ప చనిపోయారని ఆరోపణలు చేశారు.

కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి, ఎంపీ డీకే అరుణ, బీజేపీ చీఫ్ రామచందర్?రావు దీనిని కాంగ్రెస్ చేసిన హత్యనే అని ఆరోపించారు. ఆ వెంటనే పరిస్థితిని గమనించిన ఎన్నికల అధికారులు వార్డులో ఎన్నికను వాయిదా వేశారు. దీంతో మక్తల్?లో మున్సిపల్ ఎన్నికలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో 6వ వార్డు ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు? అసలు ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ ఎన్నిక ఈ నెల 16వ తేదీన ఉంటుందా? ఉండదా? అనే విషయాలు ప్రస్తుతం ఆసక్తికరంగా మారాయి.మక్తల్ 6వ వార్డు తప్ప బుధవారం మిగతా 15 చోట్ల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. స్టేట్? ఎలక్షన్? కమిషనర్? నిబంధనల ప్రకారం బుధవారం 15 వార్డులకు నిర్వహించిన ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాధారణంగానే ఈ నెల 13న కొనసాగనుంది. లెక్కింపు అనంతరం ప్రధాన రాజకీయ పార్టీల బలబలాలు బయటపడనున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని, ఫలితాల రోజు అంటే ఫిబ్రవరి 13న మూడు అంచెలతో పోలీసుల భద్రత మరింత కట్టుదిట్టంగా, పటిష్ఠంగా ఏర్పాటు చేస్తున్నారని సమాచారం.6వ వార్డు ఎన్నిక, ఫలితం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికలో కీలకం అయితే చందాపూర్, తిరుమలాపూర్ గ్రామ ఓటర్లతో పాటు బరిలో నిలిచే అభ్యర్థుల ఖర్చు అమాంతం రెట్టింపు అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మరోవైపు ఎక్స్ అఫీషియో ఓటర్ల (ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు) నమోదు, ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ల ఎంపిక ఇంతకు ముందు ప్రకటించిన తేదీల ప్రకారం జరుగుతాయా? లేదా అని అన్ని పార్టీల రాజకీయ నాయకుల్లో సందేహం నెలకొంది. మక్తల్?లో మరణించిన ఘటనపై మంత్రి వాకిటి శ్రీహరి మరోసారి స్పందించారు. 6వ వార్డు బీజేపీ అభ్యర్థి మృతితో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. మహదేవప్పకు తానెప్పుడూ ఫోన్ చేయలేదని, ఏమైనా సందేహం ఉంటే కాల్ డేటా కూడా పరిశీలించాలని కోరారు. తనపై వస్తున్న ఆరోపణలు రుజువైతే దేనికైనా సిద్ధమని ఆయన తేల్చి చెప్పారు. పోస్ట్‌మార్టమ్ రిపోర్ట్ తర్వాత అసలు కారణాలు తెలుస్తాయన్న మంత్రి, ఎన్నికల భయంతో మహదేవప్ప చనిపోయారని కుటుంబసభ్యుల అభిప్రాయంగా తెలిసిందని, అది కూడా పూర్తిగా నివృత్తి కావాలని చెప్పారు.

## ప్రభుత్వ కొత్త ఆరోగ్య పథకం

**హైదరాబాద్,ఫిబ్రవరి12( వెలుతురు):**

రాష్ట్రంలో ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకాన్ని పది రోజుల్లో ప్రారంభించాలని నిర్ణయించారు. ఉద్యోగులు తమ మూల వేతనంలో ఒకటిన్నర శాతం చందా ఇస్తే అంతే మొత్తంలో ప్రభుత్వం వాటాగా ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. సచివాలయంలో సీఎస్ రామకృష్ణారావు అధ్యక్షతన ఉద్యోగుల హెల్త్‌కేర్ ట్రస్ట్ సమావేశం జరిగింది.ఉద్యోగులు, పెన్షనర్లు, వారి డిపెండెంట్లకు నగదు రహిత అపరిమిత వైద్య సేవలు అందేలా కొత్త ఈహెచ్ఎస్ పథకం ఉంటుందని ఉద్యోగ సంఘాలు తెలిపాయి. పోలీస్ శాఖకు ఆరోగ్య భద్రత, ఎక్సైజ్ శాఖ సహాయత పథకాలను కూడా ఈహెచ్?ఎస్?లో చేర్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని అన్నారు. ఏటా ఉద్యోగులు, పెన్షనర్ల చందా రూ.528 కోట్లు కానుండగా ప్రభుత్వం రూ.528 కోట్ల రూపాయలు ఇవ్వనుంది. నూతన ఈహెచ్ఎస్ వివరాలను వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.రాష్ట్రంలో లక్షా 44 వేల మంది ఉద్యోగులు, పెన్షనర్లతో పాటు వారి డిపెండెంట్లు 12 లక్షల 84వేల ఉన్నారని తెలిపారు. ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్?లో ఉద్యోగ సంఘాల నుండి ఆరుగురు ప్రతినిధులు, పెన్షనర్ల నుండి ఇద్దరు సభ్యులుంటారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఒకరిని ట్రస్టు సీఈవోగా నియమిస్తారు. త్వరలో మార్గదర్శకాలు రూపొందించడంతో పాటు భవిష్యత్తులో అవసరమైన మార్పులు, చేర్పులు చేయనున్నట్లు సీఎస్ తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు, మోడల్ స్కూల్స్, గురుకులాల సిబ్బందికి కూడా ఈహెచ్ఎస్ వర్తింప చేయాలని ఉద్యోగ సంఘాలు కోరగా పథకం ప్రారంభమైన తర్వాత ట్రస్టులో తీర్మానం చేయవచ్చునని సూచించారు. పక్క రాష్ట్రాల్లో అత్యవసరంగా చికిత్స పొందినప్పుడు ఈహెచ్?ఎస్? వర్తింపజేసే విషయం కూడా పరిశీలిస్తామని తెలిపారు. నగదు రహిత వైద్య సేవల కోసం ఇప్పటి వరకు 515 ఆసుపత్రులను గుర్తించినట్లు అధికారులు వివరించారు. సమావేశంలో ఉన్నతాధికారులు సీవీ ఆనంద్, మహేష్ దత్ ఎక్కా, సందీప్ కుమార్ సుల్తానియా, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.ప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య సేవలను రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా అమలు చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ సేవలను ఉచితంగా అందించినప్పటికీ అవి నామమాత్రంగా ఉంటున్నాయి. ప్రైవేట్? హాస్పిటళ్లకు బకాయిలు సకాలంలో చెల్లించకపోవడంతో ఉద్యోగుల కార్డులు ఆసుపత్రుల్లో సరిగా చెల్లుబాటు కావడం లేదు. మొదట బిల్లులు చెల్లించి రీయింబర్స్‌మెంట్‌కు అప్లై చేసుకున్నా బిల్లుల్లో సగం మొత్తం కూడా తిరిగి రావడం లేదు. నూతనంగా అమలు అయ్యే పథకంలో ఉద్యోగుల బేసిక్ నుంచి ఒకటిన్నర శాతం డబ్బు భాగస్వామ్యంతో నూతన మార్గదర్శకాలు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధం అయినట్లు తెలుస్తోంది. ఉదాహరణకు ఒక ప్రభుత్వ ఉద్యోగికి రూ.50 వేల బేసిక్ ఉంటే నెలకు రూ.750 వరకు నూతన పథకంలో ఉద్యోగి కాంట్రిబ్యూషన్‌గా చెల్లించాల్సి ఉంటుందని సమాచారం. తొలుత ఈ పథకాన్ని బీమా విధానంలో అమలు చేయాలనుకున్నా తరువాత ట్రస్టు విధానంలోనే అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు పర్యవేక్షణలోనే ఇది కొనసాగనుందని సమాచారం.

## ఉగాదికి సనత్‌నగర్ టిమ్స్

వసతుల కల్పన తుది దశకు చేరుకుందని అధికారులు మంత్రికి వివరించారు. హాస్పిటల్ అత్యంత కీలకమైన 16 ఆపరేషన్ థియేటర్లు శస్త్రచికిత్సలకు సిద్ధంగా ఉన్నాయన్నారు. రోగ నిర్ధారణ కోసం అత్యాధునిక సీటీ స్కాన్, ఎంఆర్ఐ , డిజిటల్ ఎక్స్-రే మిషన్ల ఇన్‌స్టాలేషన్ పక్రియ పూర్తయ్యిందన్నారు. డయాగ్నస్టిక్స్ యంత్రాలు ఇన్‌స్టాలేషన్ జరుగుతోందన్నారు. మార్చి రెండో వారం నాటికి అన్ని పనులు, ఎక్విప్‌మెంట్ ఇన్‌స్టాలేషన్ పక్రియ పూర్తి చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. హాస్పిటల్ ప్రారంభమయ్యే నాటికి టెక్నీషియన్లకు, సిబ్బందికి ట్రైనింగ్ కూడా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. సనత్‌నగర్ టిమ్స్‌ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ కార్డియాక్ కేర్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఆర్గాన్ ట్రాన్స్‌ఎ÷-లాంటేషన్‌గా తీర్చిదిద్దాలని గతంలోనే అధికారులకు మంత్రి సూచించారు. ఇందుకు అనుగుణంగా అన్నిరకాల గుండె సంబంధిత ఆపరేషన్లు చేసేలా, అవయవమార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహించేలా క్యాథల్యాబ్స్, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ థియేటర్ల ఏర్పాటుపై మంత్రి ఆరా తీశారు. క్యాథల్యాబ్ ఏర్పాటు పనులు చివరి దశలో ఉన్నాయని, ఓటీలు ట్రయల్ రన్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. నగరంలోని నిమ్స్, ఉస్మానియా, గాంధీ హాస్పిటల్‌పై పెరుగుతున్న రోగుల ఒత్తిడిని తగ్గించేందుకు టిమ్స్ సనత్‌నగర్ ప్రధాన భూమిక పోషిస్తుందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. ఆయా హాస్పిటళ్లలో శస్త్రచికిత్సల కోసం నెలల తరబడి వేచి చూస్తున్న రోగులను ఇక్కడికి రిఫర్ చేసి, త్వరితగతిన వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. దీనికి సంబంధించి ఆయా హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు సమన్వయం చేసుకోవాలని మంత్రి సూచించారు. హాస్పిటల్ నిర్వహణకు అవసరమైన ప్రొఫెసర్లు, డాక్టర్లు, నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది నియామక పక్రియపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆరా తీశారు. పూర్తిగా కొత్త హాస్పిటల్ అయినందున.. డీఎంఈ, నిమ్స్ పరిధిలోని సీనియర్ డాక్టర్ల సేవలను సనత్‌నగర్ టిమ్స్‌లో వినియోగించుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. అలాగే, పారిశుధ్యం, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ సేవలను అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ విషయంలో ఇప్పటికే నగరంలోని పలు కార్పొరేట్ హాస్పిటల్స్, నిమ్స్, ఎయిమ్స్‌లో అనుసరిస్తున్న పద్ధతులను డీఎంఈ నేతృత్వంలోని కమిటీ అధ్యయనం చేసి, నివేదిక అందజేసింది. ఆయా హాస్పిటల్స్‌లో అవలంభిస్తున్న బెస్ట్ ప్రాక్టీస్ విధానాలనే టిమ్స్‌లోనూ అమల్లోకి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. మెడికల్ సర్వీసెస్‌తో పాటు సానిటేషన్, సెక్యూరిటీ వంటి నాన్ మెడికల్ సర్వీసెస్ విభాగాలు కూడా పటిష్టంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. రోగులకు ఓపీ రిజిస్ట్రేషన్ నుంచి డిశ్చార్జి వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ-హెచ్ఎంఐఎస్ (।-ఊఓఎ÷ూ) సాఫ్ట్‌వేర్ ద్వారా సేవలను అనుసంధానించాలని మంత్రి సూచించారు. రోగులకు, వారి సహాయకులకు నాణ్యమైన భోజనం అందించేందుకు సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. మార్చి 15 నాటికి పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న పనులన్నీ పూర్తి చేసి, ఉగాది నాటికి హాస్పిటల్‌ను ప్రారంభానికి సిద్ధం చేయాలని మంత్రి స్పష్టం చేశారు.

## మెజారిటీ స్థానాలు బీజేపీకే రాబోతున్నయ్

కన్నతల్లిని మోసం చేసినట్లేనని చెప్పిన బండి సంజయ్ "అధికార పార్టీ ఆశలకు లోబడి ఎవరైనా కాంగ్రెస్ లోకి వెళితే తీవ్రమైన పరిణామాలుంటాయి. కార్యకర్తల ఆవేశాన్ని తట్టుకోవడం అసాధ్యం"అని హెచ్చరించారు. ఫలితాల సందర్భంగా కౌంటింగ్ కేంద్రం వద్ద అభ్యర్థుల తరపున ఏజెంట్లు ఏం చేయాలనే అంశంపై మాజీ మేయర్ సునీల్ రావు వివరించారు. కౌంటింగ్ ఏజెంట్ల దృష్టి అంతా బ్యాలెట్ పేపర్ మీదే ఉండాలని చెప్పారు. చర్చల పేరుతో, గొడవల పేరుతో దృష్టి మళ్లించేందుకు ప్రత్యర్థులు ప్లాన్ చేసే అవకాశముందని, వాటికి తావివ్వకుండా బ్యాలెట్ పైనే దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా కౌంటింగ్ కేంద్రంలో ఎవ్వరితోనూ గొడవ పడొద్దని, ఏదైనా అభ్యంతరం ఉంటే రాతపూర్వకంగా రాసి ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయాలని చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్క సీటు పార్టీకి అత్యంత ముఖ్యమనే విషయాన్ని గుర్తుంచుకుని ప్రతి క్షణం జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం కార్పొరేటర్ అభ్యర్థులంతా బండి సంజయ్ కు ధన్యవాదాలు తెలిపారు "ఈ ఎన్నికల్లో మాకు టిక్కెట్లు ఇవ్వడమే కాకుండా మా గెలుపు కోసం మీరు పడ్డ కష్టాన్ని మరువలేం. ఈ ఎన్నికల్లో మీ కష్టం.. మీరందించిన సాయం... మీరందించిన సహకారం ఎనలేనిది." అని బండి సంజయ్ కు ధన్యవాదాలు చెప్పారు. ఎన్నికల్లో గెలిస్తే కరీంనగర్ నుండి కొండగట్టుకు పాదయాత్రగా వెళ్లి హనుమాన్ ను దర్శించుకుంటే బాగుంటుందని సూచన రాగా సమావేశానికి హాజరైన కార్పొరేటర్ అభ్యర్థులంతా అందరం కలిసే పాదయాత్రగా వెళ్లి హనుమాన్ ను దర్శించుకుందామని చేతులెత్తి సమ్మతిని తెలియజేశారు.

# కొత్త కార్మిక చట్టాలు కార్మికుల నష్టాలు

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 12:**
భారత కార్మిక రంగంలో చారిత్రక పరివర్తన: 2026 కొత్త కార్మిక చట్టాల సమగ్ర విశ్లేషణ మరియు ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మె నేపథ్యం

భారతదేశ శ్రామిక చరిత్రలో ఫిబ్రవరి 12, 2026 ఒక కీలకమైన మైలురాయిగా నిలవనుంది. దేశవ్యాప్తంగా ఉన్న పది ప్రధాన కేంద్ర కార్మిక సంఘాలు (CTUs) INTUC, AITUC, HMS, CITU, AIUTUC, TUCC, SEWA, AICCTU, LPF మరియు UTUC సంయుక్తంగా పిలుపునిచ్చిన ఈ సార్వత్రిక సమ్మె, 2025 నవంబర్ 21 నుండి అమల్లోకి వచ్చిన నాలుగు కొత్త కార్మిక చట్టాలకు (Labour Codes) వ్యతిరేకంగా జరుగుతున్న అతిపెద్ద నిరసన ప్రదర్శన. సుమారు 30 కోట్ల మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటారని అంచనా వేయబడింది. బ్రిటీష్ కాలం నాటి మరియు స్వాతంత్ర్యానంతర కాలంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ నాలుగు కోడ్‌లు కార్మికుల హక్కులను హరించివేస్తున్నాయని కార్మిక సంఘాలు తీవ్రంగా ఆరోపిస్తున్నాయి.

**ఆక్స్ ఫామ్ (OIfam) విశ్లేషణ:**
పెరుగుతున్న అసమానతలు మరియు ర్యాంకింగ్
ఆక్స్ ఫామ్ అంతర్జాతీయ నివేదిక (CRI 2024) ప్రకారం, భారతదేశంలో కార్మిక హక్కుల స్థితి ఆందోళనకరంగా ఉంది.

**ర్యాంకింగ్:**
కార్మిక హక్కులు మరియు వేతనాల (Labour Rights and Wages) విభాగంలో భారత్ 164 దేశాలలో 156వ స్థానంలో ఉంది. ఇది పొరుగు దేశాలైన నేపాల్ (115), శ్రీలంక (118) కంటే కూడా వెనుకబడి ఉండటం గమనార్హం.

**ఆదాయ వ్యత్యాసాలు:**
భారతదేశంలోని అత్యంత ధనవంతులైన 1 శాతం మంది దగ్గర దేశ మొత్తం సంపదలో 40 శాతానికి పైగా కేంద్రీకృతమై ఉండగా, దిగువన ఉన్న 50 శాతం మంది కార్మికుల వద్ద కేవలం 3 శాతం సంపద మాత్రమే ఉంది.

**వేతన వివక్ష:**
పురుష కార్మికుడు సంపాదించే ప్రతి ఒక రూపాయికి, మహిళా కార్మికురాలు కేవలం 63 పైసలు, దళిత కార్మికుడు 55 పైసలు మాత్రమే పొందుతున్నారు.

**కొత్త కార్మిక చట్టాలు:**
ప్రైవేట్ మరియు తయారీ రంగంపై ప్రభావం
కొత్త చట్టాలు ప్రైవేట్ సంస్థలకు 'హైర్ అండ్ ఫైర్' (Hiring and Firing) స్వేచ్ఛను ఇవ్వగా, కార్మికులలో అభద్రతను పెంచాయి.

**లేఆఫ్ పరిమితి పెంపు:**
100 నుండి 300 మంది కార్మికుల వరకు ఉన్న పరిశ్రమలు ఇప్పుడు ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా కార్మికులను తొలగించవచ్చు. దీనివల్ల 90 శాతం కంటే ఎక్కువ ఫ్యాక్టరీలలో కార్మికులకు ఉపాధి భద్రత లేకుండా పోతుంది.

**12 గంటల పనిదినం:**
వారానికి 48 గంటల పరిమితికి లోబడి, రోజువారీ పని గంటలను 12 గంటల వరకు పెంచే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించారు. ఇది శ్రమ దోపిడీకి దారితీస్తుందని యూనియన్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

**వర్కర్ రీ-స్కిల్లింగ్ ఫండ్:**
ఉద్యోగిని తొలగించినప్పుడు వారి నైపుణ్యం పెంచడానికి యాజమాన్యం 15 రోజుల వేతనానికి సమానమైన మొత్తాన్ని ఈ ఫండ్‌కు జమ చేయాలి. అయితే, శాశ్వత ఉద్యోగం పోయినప్పుడు ఈ 15 రోజుల మొత్తం వారి భవిష్యత్తుకు ఏమాత్రం సరిపోదు.

**ఐటీ (IT) రంగం:**
కొత్త పని సంస్కృతి మరియు సవాళ్లు
ఐటీ మరియు సాఫ్ట్‌వేర్ రంగంలో 'వర్క్ ఫ్రమ్ హోమ్' నమూనాను చట్టం మొదటిసారిగా గుర్తించింది.
డిస్కనెక్ట్ అయ్యే హక్కు (Right to Disconnect): పని గంటల తర్వాత ఆఫీసు కాల్స్ లేదా ఈమెయిల్స్‌కు స్పందించకుండా ఉండే హక్కును చట్టబద్ధం చేయాలని కార్మికులు కోరుతున్నా, ప్రస్తుత కోడ్‌లలో దీనిపై స్పష్టత లేదు.

**నైట్ షిఫ్టులు:**
మహిళా ఐటీ ఉద్యోగులు రాత్రి వేళల్లో పనిచేయడానికి అనుమతి ఇవ్వబడింది, కానీ భద్రతా ప్రమాణాల పర్యవేక్షణపై సందేహాలు ఉన్నాయి.
బ్యాంకింగ్ మరియు ఇన్సూరెన్స్ రంగాలు: ప్రైవేటీకరణ మరియు వ్యయాల భారం
ఫిబ్రవరి 12 సమ్మెలో AIBEA, BEFI వంటి ప్రధాన యూనియన్లు పాల్గొనడం వల్ల బ్యాంకింగ్ సేవలకు అంతరాయం కలగవచ్చు.

**ఆర్థిక భారం:**
వేతన నిర్వచనం మార్పు (50% రూల్) వల్ల ప్రైవేట్ బ్యాంకుల నిర్వహణ ఖర్చులు పెరిగాయి. ఉదాహరణకు, ఎణఖీజ బ్యాంక్ సుమారు 800 కోట్ల రూపాయల అదనపు భారాన్ని భరిస్తోంది.

**100% FDI ఇన్సూరెన్స్:**
ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ పెట్టుబడుల పరిమితిని 74% నుండి 100%కి పెంచే 'సబ్కా బీమా సబ్కా రక్షా' బిల్లును కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇది దేశీయ పొదుపును విదేశీ కంపెనీల చేతుల్లోకి నెట్టడమేనని వారు వాదిస్తున్నారు.
గిగ్ కార్మికులు (Gig Workers): గుర్తింపు ఉంది కానీ హోదా లేదు
తొలిసారిగా డెలివరీ బాయ్స్, డ్రైవర్లను 'గిగ్ కార్మికులు'గా చట్టం గుర్తించింది.

**సామాజిక భద్రత:**
అగ్రిగేటర్లు (Zomato, Uber etc.) తమ టర్నోవర్‌లో 1-2% సామాజిక భద్రతా నిధికి జమ చేయాలి.

**హక్కుల లేమి:**
వీరికి గుర్తింపు ఇచ్చినా, 'ఉద్యోగి' (Employee) హోదా ఇవ్వలేదు. దీనివల్ల వీరికి కనీస వేతనాలు, పని గంటల పరిమితి మరియు యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కు ఉండదు. ఇది కేవలం కార్పొరేట్ బాధ్యతలను తగ్గించడానికేనని ఆక్స్ ఫామ్ విమర్శిస్తోంది.



**అంతర్జాతీయ కార్మిక విధానాలతో పోలిక:**
భారత్ vs EU vs జపాన్
ప్రపంచ దేశాలతో పోల్చినప్పుడు భారత కొత్త చట్టాలు కార్మికుల రక్షణలో వెనుకబడి ఉన్నాయి.

**అంశం**
భారతదేశం (కొత్త కోడ్ 2026)
యూరోపియన్ యూనియన్ (జుఖ)
జపాన్ (WSR 2019)

**పని గంటలు**
రోజుకు 12 గంటల వరకు వెసులుబాటు
వారానికి 48 గంటలు, ప్రతి 24 గంటలకు 11 గం. విశ్రాంతి తప్పనిసరి
ఓవర్‌టైమ్‌పై కఠినమైన వార్షిక పరిమితులు (360 గంటలు)

**నిర్వహణ**
ఇన్‌స్పెక్టర్-కమ్-ఫెసిలిటేటర్ (సలహాదారులుగా)
కఠినమైన పర్యవేక్షణ మరియు రిజిస్ట్రేషన్ వ్యవస్థ
ఉల్లంఘిస్తే యజమానులకు క్రిమినల్ శిక్షలు మరియు జైలు శిక్ష ఉంటుంది

**గిగ్ కార్మికులు**
**'ఉద్యోగి' హోదా లేదు**
ప్లాట్‌ఫారమ్ వర్కర్లను 'ఉద్యోగులు'గా గుర్తించే దిశగా అడుగులు
సామాజిక రక్షణలను అన్ని వర్గాలకు విస్తరిస్తోంది
సుప్రీం కోర్టు మరియు రాజ్యాంగబద్ధమైన హక్కులు
కనీస వేతనం (Raptakos Brett): 1992లో సుప్రీంకోర్టు కనీస వేతనాన్ని నిర్ణయించేటప్పుడు ఆహారం, విద్య మరియు సామాజిక అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని చెప్పింది. కొత్త వేతన కోడ్ ఈ ప్రమాణాలను పట్టించుకోలేదని విమర్శలు ఉన్నాయి.
కనీస వయస్సు (Article 24): రాజ్యాంగం ప్రకారం 14 ఏళ్లలోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం నిషిద్ధం. ఎం.సి. మెహతా వర్సెస్ స్టేట్ ఆఫ్ తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు 'బాలకార్మిక వ్యవస్థ పేదరికానికి సాకు కాకూడదు' అని స్పష్టం చేసింది.

**ముగింపు:**
కార్మికులకు కలిగే ప్రధాన నష్టాల సారాంశం
**ఉపాధి భద్రత క్షీణత:** 300 మంది లోపు ఉన్న చోట ఎప్పుడైనా ఉద్యోగం నుండి తొలగించవచ్చు.
**సమ్మె హక్కుపై ఆంక్షలు:** 60 రోజుల ముందస్తు నోటీసు నిబంధన వల్ల నిరసన హక్కు నామమాత్రంగా మారింది.
**వేతన నష్టం:** 50% వేతన నిబంధన వల్ల పీఎఫ్ పొదుపు పెరుగుతుంది కానీ, ప్రతి నెలా చేతికి వచ్చే జీతం (Take`home pay) తగ్గుతుంది.

**అసంఘటిత రంగం విస్మరణ:**
గిగ్ మరియు ఇతర అసంఘటిత రంగ కార్మికులకు చట్టబద్ధమైన రక్షణలు కల్పించడంలో లోపాలు ఉన్నాయి.
ఫిబ్రవరి 12న జరగబోయే ఈ సార్వత్రిక సమ్మె, భారతదేశ అభివృద్ధిలో భాగస్వాములైన కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి జరుగుతున్న ఒక చారిత్రక పోరాటం. ప్రభుత్వం ఈ ఆందోళనలను పరిగణనలోకి తీసుకోకపోతే దేశంలో పారిశ్రామిక అశాంతి పెరిగే ప్రమాదం ఉందని విశ్లేషణలు హెచ్చరిస్తున్నాయి
ఈ సమ్మె కి కాంగ్రెస్ నుంచి అన్ని విధాలుగా సపోర్ట్ ఉంటుంది అని ఏఐసిసి తెలియజేసింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ తెలిపారు

# పోలీసుల గౌరవంపై బీఆర్ఎస్‌కు నైతిక హక్కు ఉందా?

**- రేవంత్ రెడ్డిని అరెస్టు చేసిన రోజులు మరిచిపోయారా..?**
**- ఫోన్ ట్యాపింగ్లు ఎవరి పాలనలో..?**
**- ద్వంద్వ వైఖరిపై డా. రేఖ బోయలపల్లి ప్రశ్నలు**

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 12:**



పోలీసుల గౌరవం పేరుతో ఆరోపణలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు తమ పాలనలో జరిగిన ఘటనలను ముందుగా గుర్తు చేసుకోవాలని తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి పేర్కొన్నారు. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలపై ఆమె స్పందిస్తూ, "2023లో రేవంత్ రెడ్డి గారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసినది ఎవరి ప్రభుత్వం? అప్పుడు పోలీసు చర్యలు సరైనవే అయితే, ఇప్పుడు చట్టప్రకారం నోటీసులు ఇవ్వడం ఎలా అవమానం అవుతుంది?" అని ప్రశ్నించారు.
బీఆర్ఎస్ పాలనలో ప్రతిపక్ష నాయకుల ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు వెలుగులోకి వచ్చాయని, ప్రస్తుతం ఆ అంశంపై దర్యాప్తు కొనసాగుతోందని ఆమె గుర్తు చేశారు. "నిజాలు బయటపడుతుంటే పోలీసులపై ఆరోపణలు చేయడం సరైంది కాదు. సాక్ష్యాలు అడగడం చట్ట ప్రక్రియలో భాగం" అని పేర్కొన్నారు.
బీఆర్ఎస్ హయాంలో అధికారుల వరుస బదిలీలు, ప్రతిపక్షాలపై కేసుల నమోదు, నిరసనల అణచివేత వంటి ఘటనలు ప్రజలకు తెలిసిందేనని ఆమె అన్నారు. "పోలీసులను స్వతంత్రంగా పనిచేయనివ్వకుండా రాజకీయ ఒత్తిడి తెచ్చింది ఎవరో రాష్ట్ర ప్రజలకు తెలుసు" అని వ్యాఖ్యానించారు.
రేవంత్ రెడ్డి గారిపై ఐపీసీ 504 కింద కేసు నమోదు చేసిన సందర్భాన్ని ప్రస్తావిస్తూ, "అప్పుడు అది పోలీసుల గౌరవాన్ని కాపాడటమే అయితే, ఇప్పుడు చట్టపరమైన చర్యలు తీసుకోవడం ఎందుకు తప్పు అవుతుంది?" అని ఆమె నిలదీశారు. చట్టం ముందు అందరూ సమానమని, దర్యాప్తు నుంచి తప్పించుకోవడానికి ఆరోపణలు చేయడం తగదని డా. రేఖ బోయలపల్లి పేర్కొన్నారు.

# పారామెడికల్ కాలేజీ విద్యార్థుల ఫీజు స్ట్రక్చర్ వివరాలను ఈ-పాస్ లో వెంటనే అప్లోడ్ చేయాలి



**హైదరాబాద్, వెలుతురు ఫిబ్రవరి 12 :**
రాష్ట్రంలోని పారా మెడికల్ కళాశాలల్లో చదివే దాదాపు 30 వేల మంది విద్యార్థుల ఫీజు స్ట్రక్చర్ వివరాలను ఈ-పాస్ లో వెంటనే ఆప్లోడ్ చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమా శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని పారా మెడికల కళాశాలల్లో చదువుతున్న ఎస్.సి. ఎస్.టి, బీ.సి లకు చెందిన విద్యార్థులకు సంబందించిన ఫీజు స్ట్రక్చర్ ను 2024 -25 నుండి ఈ-పాస్ లో పెట్టనందున దాదాపు 30 వేల మంది విద్యార్థులు స్కాలర్షిప్స్ కోల్పోయే ప్రమాదం ఉందని పారా మెడికల అసోసియేషన్ అధ్యక్షులు ఎం. శ్రీనివాస్, రావు, కార్యదర్శి మోహన్ రెడ్డి లు నేడు మంత్రి లక్ష్మణ్ కుమార్ కు విజ్ఞాపన పత్రాన్ని అందించారు. దీనిపై స్పందించిన మంత్రి ఈ విషయంలో వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిన సంబంధిత అధికారులను ఆదేశించారు.



# బండి సంజయ్ గారూ సీఎంకి లేఖ కాదు &ముందు మీ కేంద్రాన్ని ప్రశ్నించండి!

- రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలపై సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాయడం కాదు, మీ ప్రధాని మోదీకి లేఖ రాయండి!
- కేంద్రం ఎందుకు డిఏ లను నెలల తరబడి నిలిపేసింది?
- కేంద్ర ఉద్యోగులకు రావాల్సిన PRC ఎందుకు అమలు కాలేదు?
- NPS పేరుతో ఉద్యోగుల పెన్షన్‌ను ఎందుకు కార్పొరేట్లకు తాకట్టు పెట్టారు?

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో
- సంక్షేమ పాలన
- మహిళలకు ఉచిత బస్సు
- రైతులకు భరోసా
- ఆరోగ్యశ్రీ విస్తరణ

ఇవన్నీ చేస్తుంటే బీజేపీకి కడుపుమంట.
ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలంటే బీజేపీ ద్వంద్వ రాజకీయం కాదు రేవంత్ రెడ్డి పాలనకు సహకారం కావాలి.
హైదరాబాద్‌లో పోరాటం ఢిల్లీలో లొంగుబాటు ఇదే బండి సంజయ్ బ్రాండ్ పాలిటిక్స్!
రేఖ బోయలపల్లి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 12:**

# రాష్ట్రంలో 44వేలకు పైగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 12:**
రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ విధానం, అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ శ్రీమతి సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి సిపిఆర్‌వో శ్రీ జి. మల్సూర్‌లతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి ప్రభుత్వం ముందుగా జి.ఓ. 252 జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. అనంతరం జర్నలిస్టు సంఘాలతో సమావేశమై వారి సూచనలు, అభిప్రాయాలను సవివరంగా పరిగణనలోకి తీసుకొని అవసరమైన సవరణలు చేసి జి.ఓ. 103ను జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ సవరణల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా మరియు డిజిటల్ మీడియా విభాగాల్లో మొత్తం 44,706 అక్రిడిటేషన్ కార్డులు పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. గతంలో సుమారు 23 వేల మందికి మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు ఉండగా, తాజా నిర్ణయంతో దాదాపు 21 వేలకు పైగా కార్డుల సంఖ్య పెరుగుతుందని మంత్రి వివరించారు. 2.50 లక్షల పైగా



సర్క్యులేషన్ ఉన్న 8 పత్రికలకు 6,256 కార్డులు, 75 వేల నుండి 2.50 లక్షల వరకు సర్క్యులేషన్ ఉన్న24 పత్రికలకు 17,784 కార్డులు , 25001 నుంచి 75 వేల వరకు సర్క్యులేషన్ ఉన్న 30 పత్రికలకు 3,390, అదేవిధంగా 15001 నుంచి 25000 వరకు సర్క్యులేషన్ ఉన్న 169 చిన్న పత్రికలకు 11,661 , 15వేలలోపు సర్క్యులేషన్ ఉన్న 113 చిన్న పత్రికలకు 226, పీరియాడికల్స్‌కు 624, 20 న్యూస్ ఏజన్సీలకు 68 అక్రిడిటేషన్‌లు పొందుతాయని తెలిపారు. అలాగే 21 శాటిలైట్ ఛానళ్లకు 4,431 కార్డులు, 8 జాతీయ ఛానల్స్‌కు 32, వంద లోకల్ కేబుల్ ఛానళ్లకు 200 ,డిజిటల్ మీడియా విభాగానికి 10 కార్డులు మొత్తంగా 44,706 కార్డులు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో 16,056, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో 28,650 మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, అవసరాన్ని బట్టి మరోసారి సమావేశమై తదుపరి చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియా ప్రతినిధుల గౌరవం, భద్రత, సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

## ఇండియా - అమెరికా ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా కార్మిక, కర్షక సంఘాల భారీ ర్యాలీ ,ధర్నా

వ్యవస్థను బలోపేతం చేయాల్సిన సమయంలో విదేశీ కంపెనీలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో తీవ్ర ప్రభావాలు చూపుతాయని హెచ్చరించారు. ఇండియాఅమెరికా వాణిజ్య ఒప్పందం అమలులోకి వస్తే వ్యవసాయ రంగం తీవ్రంగా దెబ్బతింటుందని, రైతుల ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్ పోటీకి గురై కనీస ధర కూడా దక్కకుండా పోవచ్చని కార్మిక, కర్షక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు. కార్మిక హక్కులు, వేతన భద్రత, ఉద్యోగ రక్షణ అంశాల్లో స్పష్టత లేకుండా ఒప్పందాలు కుదుర్చుకోవడం సమంజసం కాదన్నారు. దేశీయ పరిశ్రమలను రక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించకుండా విదేశీ దిగుమతులకు మార్గం సుగమం చేస్తే చిన్న వ్యాపారులు నష్టపోతారని ఆయన పేర్కొన్నారు. రైతు, కార్మిక వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా తీసుకునే ఏకపక్ష నిర్ణయాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సమర్థించదని తెలిపారు. కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, ఈ ఒప్పందం ద్వారా కార్మిక చట్టాల్లో సడలింపులు, ప్రైవేటీకరణ వేగవంతం అవుతాయని భయం వ్యక్తం చేశారు. వ్యవసాయ సబ్సిడీలు, కనీస మద్దతు ధర వ్యవస్థపై ప్రభావం పడే అవకాశముందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పలు కార్మిక సంఘాల ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. దేశ ప్రయోజనాలను కాపాడే విధంగా పారదర్శక చర్చల తర్వాతే ఏ వాణిజ్య ఒప్పందమైనా కుదుర్చుకోవాలని నిరసనకారులు డిమాండ్ చేశారు.

# బలహీన వర్గాల జీవన ప్రమాణాలు పెంచేలా బడ్జెట్ లో బీసీ సంక్షేమ శాఖ ప్రతిపాదనలు ఉండేలా చర్యలు

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 12:**
2025 - 26 బడ్జెట్ లో కేటాయింపులు , విడుదలైన నిధులు ,చేసిన ఖర్చులు ఇంకా పెండింగ్ లో ఉన్న అంశాలపై బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ ల పై అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ వేరు వేరు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఢబీసీ సంక్షేమ శాఖలో 2025 -26 లో బడ్జెట్ కేటాయింపులు నిధుల విడుదల విద్యార్థుల స్కాలర్ షిప్ లు , బీసీ హాస్టల్ నిర్వహణ , స్టడీ సర్కిల్ ల్లో శిక్షణ , బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్, కళ్యాణ లక్ష్మి, రజక , నాయి బ్రాహ్మణ ల ఉచిత విద్యుత్ , కాటమయ్య రక్షణ కవచాలు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పథకాలకు నిధుల విడుదల లో ఇబ్బందులు లేవని సక్రమంగా లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. 2026-27 బడ్జెట్ లో చేర్చాల్సిన అంశాలు ,ప్రతిపాదనల పై అధికారులకు పలు సూచనలు చేశారు. బలహీన వర్గాలకు జీవన ప్రమాణాలు ఆర్థిక వృద్ధి సాధించేలా బడ్జెట్ లో ప్రతిపాదనలు పెట్టాలని డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో జరుగుతున్న బడ్జెట్ సన్నాహక సమావేశంలో ఈ అంశాలపై చర్చించాలని అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రవాణా శాఖ ఆర్టీసీ లో విజన్ 2047 కి అనుగుణంగా చేర్చిన అంశాలపై కార్యచరణ ముందుకు తీసుకోవాలని సూచించారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో రవాణా శాఖ లో స్థలాలు ఉండి కార్యాలయాలు లేని వాటికి సొంత భవనాలు నిర్మించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఆర్టీసీ లో లో పెండింగ్ అంశాలు ,కొత్త బస్సుల కొనుగోలు ,ఉద్యోగ నియామకాలు తదితర అంశాలపై చర్చించారు. సమీక్షా సమావేశం లో స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ శ్రీధర్,ఎంజెపి సెక్రటరీ సైదులు , జెటిసి లు చంద్రశేఖర్ గౌడ్, శివ లింగయ్య బీసీ సంక్షేమ శాఖ అధికారులు,ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# సంపాదకీయం.. దివాళా పథకాలకు అడ్డుకట్ట వేసేదెవరు

ఉచిత పథకాలు రాష్ట్రాల, దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నా..అధికారంలో ఉన్నవారు పట్టించుకోవడం లేదు. రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీస్తున్నా, జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నా పట్టించుకోవడం లేదు. తెలంగాణలో ఇప్పుడు జీతాలు కూడా అప్పులు చేసి ఇవ్వాల్సి వస్తోంది. విపక్షంలో ఉన్నవారు మరిన్ని ఉచితపథకాల గురింగి డిమాండ్ చేస్తున్నారు. మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో ఏమేమి చేశామో అని కాంగ్రెస్ వివరించింది. విపక్ష బిఆర్ఎస్ మాత్రం ఇవ్వని జాబితా చదివింది. తులం బంగారం ఇచ్చారా..రైతుబంధు వేశారా..పెన్షన్లు నాలుగు వేలు ఇచ్చారా అంటూ నిలదీశారు. గురుకులాలు అధ్వానంగా మారడానికి కాంగ్రెస్ కారణమన్నారు. ఇకపోతే ఇప్పటి లక్షా 25కోట్ల అప్పుల చేశారని అంటున్నారు. పెన్షనర్ల బకాయిలు చెల్లించడం లేదు. ఎపిలో జగన్ కూడా ఇదే తరహాలో ఫలానా పథకం ఆగిందని ఆరోపిస్తున్నారు. చంద్రబాబు కూడా చేతిక ఎముక లేదన్నట్లుగా పథకాలను అందిస్తున్నారు. ఈ పథకాలు కొంప ముంచుతున్నా ,రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఎన్నికల సమయంలో ఉచితానుచితాలు మరచి ఎప్పటి కప్పుడు ఆకర్షణీయ పథకాలను గుప్పిస్తున్నారు. అధికారంలో లేన్నప్పుడు ఉచితాల గురించి విమర్శించినవారే, తీరా అధికారంలోకివస్తే అదే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఉచిత పథకాలను ఏకరువు పెడుతున్నారు. ఎన్నికల్లో విపరీతంగా డబ్బులు పంచి పెడుతున్నారు. అభివృద్దిని పక్కనపెట్టి ఎన్నికల్లో ప్రయోజనం పొందదాని కన్నట్లు ఉచితాల మీద ఉచితాలు ప్రకటిస్తున్నారు. వీటివలన




పేదలకు చెప్పుకోదగిన శాశ్వత ప్రయోజనం దక్కదు సరికదా, అత్యవసరంగా లాభపడేది పార్టీలు మాత్రమే. ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలా కొడుతున్నాయి. జీతాలు ఇవ్వాలంటే మళ్ళీ అప్పులకు దేబిరించాల్సి వస్తోంది. ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరికను ఎవరూ పట్టించు కున్నట్లు లేదు. అత్యున్నత ధర్మాసనం వ్యాఖ్యలను కూడా సీరియస్‌గా తీసుకోవడం లేదు. ప్రజల బతుకులు బాగుపడే శాశ్వత ఆలోచన చేయడమే ప్రభుత్వ కర్తవ్యం కావాలి. ప్రస్తుత పరిస్థితులలో ఓటు కొనుక్కోకూడదు. ఓటు అమ్ముకోకూడదు అని చెబితే వినే వారెవరూ లేరు. ఉచితాల పంపిణీలపై రాజకీయ నాయకులకు కనువిప్పు కావాలి. ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడిపోతోంది. ఉచిత పథకాలకి ఖజానా ఖాళీ అయిపోతోంది. దానిని నింపడానికి మళ్ళీ అప్పులు. ఈ పద్దతి ఏ ప్రభుత్వానికీ మంచింది కాదు. లక్షల కోట్లు అప్పులు తెచ్చి, వడ్డీలు కట్టలేక, ఉద్యోగుల జీతాలు కూడా భారమై ప్రభుత్వాలు నవ్వుల పాలవుతున్నాయి. జీతాలు కూడా చెల్లించ లేనప్పుడు మళ్లీ జనం నుంచే వసూలు చేయాలి. ఓటర్లకు ఆశ పెట్టి తాత్కాలిక లబ్దిని చేకూర్చడం ఎంతవరకు సబబో నేతలు ఆలోచన చేయడం లేదు. ఉచితాల పంపిణీ వలన జనంలో పేదరికం తగ్గిపోయిం దని చెప్పడం అలవాటు చేసుకున్నారు. ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తూ, తీరా అధికారంలోకి వచ్చాక చేతు లెత్తేయడం పరిపాటిగా మారింది. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించినా పట్టింపు లేదు. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ వంటివన్నీ ఖజానాను దివాళా తీయిస్తున్నాయి. ఎన్నికల సంఘం కూడా దీనిపై దృష్టి సారించాలి. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవడం మంచి పద్ధతి. ఆధునిక భారతదేశం అంధకార యుగంలోకి జారిపోతోందని ప్రధాని నరేంద్ర మోడీ ఒకా నొక సందర్భంలో ఆందోళన వ్యక్తం చేసారు. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్ ప్రెస్ వేలు, విమానాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించలేమని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గతంలో హెచ్చరించారు. ఆనాడు దీనిని అనేక రాజకీయపార్టీలు కూడా వ్యతిరేకించాయి. మోడీకి సంక్షేమం పట్ల సానుకూల వైఖరి లేదని విమర్శించారు. కానీ ఎంతో విచిత్రంగా ఆ తర్వాత ఏడాది మధ్యప్రదేశ్‌లో లక్ష్మీమోహనాపథకం క్రింద మహిళలకు నెలకు రూ.1250 చొప్పున చెల్లిస్తామని, క్రమంగా దాన్ని రూ. 3వేల వరకు పెంచుతామని భారతీయ జనతా పార్టీ ప్రకటించింది. మొన్న మహారాష్ట్రలో కూడా ఇదేవిధంగా ఇలాంటి పథ కాన్నే ప్రకటించారు. బీహార్‌లో కూడా ఇలాంటి పథకంతోనే గట్టెక్కారు. అంతకు ముందు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూడా అంతేచేసింది. దీన్నిబట్టి ఉచితాలను వ్యతిరేకించినవారే సమయాను కూలంగా వాటిని మళ్లీ తెరపైకి తెస్తున్నారు. నగదుబదిలీల వల్ల ప్రజల వినియోగ సామర్థ్యం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఎంతో కొంత తోడ్పడుతుందనే వాదన ఒకటి ఉన్నది. అయితే ఉచిత మంత్రం అన్నిసార్లూ అందరికీ ఉపయోగపడదన్నది నిన్న మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో కేజీవాల్, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో జగన్ వంటి వారి ఓటమిని ఆపలేకపోయాయి. అందుకే అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు ఉచితాల విషయమై రాజ్యాంగపరంగా నిషేధాలు విధించడం అవసరమేమో ఆలోచించాలి. భారతదేశ ఆర్థిక పరిస్థితిని ఆందోళనకర స్థాయికి తీసుకెళ్తాయని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. తెలంగాణ, ఎపిల అభివృద్ధికి ఉచిత పథకాలే అడ్డంకిగా మారాయి. తక్షణం వాటిని నివారించడంతో పాటు. ఈ బాధ్యతను కేంద్రప్రభుత్వమే తీసుకోవాలి. ఎన్నికల సంఘం కూడా ఈ పథకాల ప్రకటనలను నిషేధించాలి. ఒకసారి ఉచిత పథకాలు ప్రవేశ పెట్టాక వాటిని సమీక్షించుకునేందుకు ఏ ప్రభుత్వం ముందుకు రావడం లేదు. కిలో రూపాయి బియ్యం ఇందుకు ఉదాహరణ.

## నాలుగేళ్ల మోడీ విదేశీ ఖర్చు రూ. 462.58కోట్లు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12( వెలుతురు):** గత నాలుగేళ్లుగా అంటే 2021-2025ల మధ్య కాలంలో ప్రధాని మోడీ విదేశీ ప్రయాణాల కోసం అక్షరాలా రూ. 462.58కోట్లు ఖర్చు చేసింది. 2021-2025 మధ్య ప్రధాని మొత్తం 43 దేశాలను పలుమార్లు సందర్శించారు. వీటిలో అత్యధికంగా ఖర్చు చేసింది అమెరికా పర్యటనలకే. మొత్తం వ్యయంలో 16శాతం (74.4కోట్లు) నాలుగుసార్లు అమెరికా సందర్శనలకు ఖర్చు చేశారు. వ్యయం పరంగా జపాన్, ఫ్రాన్స్‌లు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. జపాన్, ఫ్రాన్స్‌ల కోసం మొత్తం వ్యయంలో సుమారు 9శాతం ఖర్చు చేశారు. 2025లో ఫ్రాన్స్ సందర్శన అత్యంత ఖరీదైన పర్యటనగా నిలవనుంది. ప్రధాని మోడీ ఒక్కరే వెళ్లిన ఈ పర్యటన కోసం సుమారు 25.5కోట్లు ఖర్చు చేసినట్లు సమాచారం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ సమ్మిట్‌లో పాల్గనడంతో పాటు మార్సెయిల్‌లో భారత రాయబార కార్యాలయాన్ని ప్రారంభించారు. 2023 జూన్‌లో అమెరికా పర్యటనకు రూ.22.8కోట్లు వ్యయం కాగా, 2021 సెప్టెంబర్‌లో అమెరికా సందర్శనకు రూ.19.6 కోట్లు ఖర్చు చేశారు. ఈసందర్శనల ఉద్దేశ్యం క్వాడ్ సదస్సు, ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించడం. అమెరికా, యుఎఇ, జపాన్‌లలో ఒక్కో దేశాన్ని నాలుగు సార్లు సందర్శించారు. ఫ్రాన్స్‌ను మూడు సార్లు, బ్రిటన్, రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికాల్లో ఒక్కోదేశాన్ని రెండు సార్లు సందర్శించారు. దౌత్య సంబంధాల బలోపేతం కోసం ఈ పర్యటనలు చేసినట్లు ప్రధాని మోడీ పేర్కొన్నప్పటికీ.. దేశంలో ఓ వైపు ఇప్పటికీ ఆహారం, వసతి కోసం ఇబ్బందిపడుతుండటం గమనార్హం. ఈ సందర్శనల కోసం వినియోగించే ప్రభుత్వ వ్యయాన్ని ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికోసం ఖర్చు చేయాలని పలువురు మేథావులు, నిపుణులు పేర్కొంటున్నారు.విదేశీ ప్రయాణాల కోసం అత్యధదిక వ్యయంపై ప్రతిపక్షాలు గతంలో ప్రశ్నలు లేవనెత్తిన సంగతి తెలిసిందే.

## తెలంగాణ ప్రజల జేబుపై అధిక దోపిడీ, ప్రభుత్వం మౌనం...

# గుట్కా, సిగిరెట్, మాఫియాకు స్వేచ్ఛనా..?



మన్నారం నాగరాజు.
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

*తెలంగాణ సమాజం నేడు ఎదుర్కొంటున్న అనేక నిశ్శబ్ద దోపిడీల్లో ఒకటి సిగరెట్లు, గుట్కా, పాన్ మసాలా వ్యాపారం. ఇది కేవలం వ్యసన వ్యాపారం కాదు. ఇది ఒక సమాంతర ఆర్థిక సామ్రాజ్యం. ఇది ప్రజల ఆరోగ్యాన్ని మింగేస్తున్న క్యాన్సర్‌లాంటి దందా. ఇది ప్రభుత్వ వ్యవస్థల బలహీనతను బయటపెడుతున్న బహిరంగ సాక్ష్యం. ఇది రాజకీయ నాయకుల మౌన సహకారాన్ని ప్రశ్నిస్తున్న అద్దం. ఇది పోలీసు యంత్రాంగం చేతులెత్తేసినట్టు చెప్పే నిజం. ఈ వ్యాపారం కోట్ల రూపాయల టర్నోవర్‌తో నడుస్తోంది. గ్రామాల నుంచి మహానగరాల వరకూ ప్రతి వీధిలో, ప్రతి మూలలో, ప్రతి బస్టాప్ వద్ద గుట్కా, పాన్ మసాలా విక్రయ కేంద్రాలు దర్శనమిస్తాయి. చట్టపరంగా నిషేధం ఉన్నప్పటికీ, అమలులో మాత్రం అది అస్తిత్వమే లేనట్టు వ్యవహరిస్తున్నారు. చిన్నపిల్లల చేతుల్లో గుట్కా ప్యాకెట్లు, యువత నోట్లో పాన్ మసాలా, వృద్ధుల దగ్గర సిగరెట్లు,ఇవి తెలంగాణ సమాజానికి అలవాటైన దృశ్యాలుగా మారిపోయాయి.*

గుట్కా, పాన్ మసాలా వినియోగం వల్ల నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులు, గుండె సంబంధిత సమస్యలు విపరీతంగా పెరుగుతున్నాయి. పేద ప్రజలు తమ కష్టార్జితాన్ని ఈ వ్యసనాల కోసం ఖర్చు చేసి, చివరికి ఆస్పత్రుల చుట్టూ తిరిగే దుస్థితి ఎదుర్కొంటున్నారు. కుటుంబాలు ఆర్థికంగా కుంగిపోతున్నాయి. ఆరోగ్య భీమా లేని సామాన్యుడు చికిత్స ఖర్చులతోనే జీవితాన్ని కోల్పోతున్నాడు.

ఇంత ఘోరమైన పరిస్థితి ఉన్నప్పటికీ, ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపుతున్నాయి. రాజకీయ నాయకులు పన్నుల పేరుతో ఆదాయాన్ని చూసి మౌనంగా ఉండటం, అధికార యంత్రాంగం లంచాల వలలో చిక్కుకోవడం, పోలీసు శాఖ చేతులెత్తేయడం,ఇవి అన్నీ ఈ దందాకు ఊతమిస్తున్నాయి. అక్రమ సరుకు రవాణా, స్మగ్లింగ్, మాఫియా నెట్‌వర్క్‌లు ప్రభుత్వ కళ్లముందే పనిచేస్తున్నాయి.

ఈ వ్యాపారం కేవలం వ్యక్తిగత వ్యసన సమస్య కాదు, ఇది ఒక సామాజిక, రాజకీయ, నైతిక సంక్షోభం. ప్రజల ఆరోగ్యంపై దాడి చేస్తున్న ఈ వ్యాపారంపై ప్రభుత్వం కఠిన చట్టాలు అమలు చేయాలి, నిషేధాన్ని కచ్చితంగా అమలు చేయాలి, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. లేకపోతే, తెలంగాణ సమాజం ఈ నిశ్శబ్ద దోపిడీలో నెమ్మదిగా కానీ నిర్దయగా నాశనమవుతూనే ఉంటుంది. ఇక

కేంద్ర ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో పొగాకు ఉత్పత్తులపై పన్నులు పెంచిన వెంటనే, ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతున్నట్లు ప్రచారం జరిగింది. "సిగరెట్, గుట్కా, పొగాకు వంటివి ఖరీదైనవిగా చేస్తే ప్రజలు వినియోగం తగ్గిస్తారు" అన్నదే ప్రభుత్వ వాదన. కానీ వాస్తవంలో ఈ పన్ను పెంపు ప్రజారోగ్యానికి కంటే మాఫియా దందాలకు కొత్త అవకాశంగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఉదాహరణకు, ప్రముఖ సిగరెట్ కంపెనీ వంటి సిగరెట్ ప్యాకెట్లు 10 సిగరెట్లకు గరిష్ఠంగా 170 రూపాయలు ఉండాల్సిన చోట, కొందరు వ్యాపారులు 220, 230, 240 రూపాయలకు విక్రయిస్తున్నారు. పాత స్టాక్‌ను కొత్త ధరల పేరిట అమ్ముతూ ఒక్క ప్యాకెట్‌పై 50 నుంచి 70 రూపాయల వరకు అక్రమ లాభం దోచుకుంటున్నారు. వినియోగదారుడికి కొత్త పన్ను పెంపు అర్థం కాక, "ఇది ప్రభుత్వ ధరే" అని భావించి అదనపు డబ్బు చెల్లిస్తున్నాడు.

ఇది ఒక రకంగా నల్లబజారు వ్యవస్థను బలపరుస్తోంది. ప్రభుత్వం పన్నులు పెంచినా, వాటిని పర్యవేక్షించే వ్యవస్థలు బలహీనంగా ఉండటంతో వ్యాపారులు ఇష్టారీతిన ధరలు నిర్ణయిస్తున్నారు. చట్టపరంగా వీఆ్రా కంటే ఎక్కువ ధరకు అమ్మడం నేరం అయినప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో, బస్టాండ్లు, హైవే దుకాణాల్లో ఈ నిబంధనలను ఎవరూ పట్టించుకోవడం లేదు. వినియోగదారుల హక్కులను కాపాడాల్సిన అధికారులు నిశ్శబ్దంగా ఉన్నారు.

పన్ను పెంపు లక్ష్యం ఆరోగ్య పరిరక్షణ అయితే, ధరల నియంత్రణతో పాటు ప్రజల్లో అవగాహన కల్పించాలి. కానీ ప్రభుత్వం ధరలను మాత్రమే పెంచి, మిగిలిన బాధ్యతను మార్కెట్ చేతుల్లో వదిలేసింది. ఫలితంగా ప్రభుత్వానికి పన్ను ఆదాయం పెరుగుతుండగా, వ్యాపారులకు అక్రమ లాభాలు దక్కుతున్నాయి. బాధితుడు మాత్రం సామాన్యుడు.

కాబట్టి, పొగాకు ఉత్పత్తులపై పన్నులు పెంచడం మాత్రమే కాదు, వాటి విక్రయంపై కఠిన నియంత్రణ, తరచు తనిఖీలు, వీఆ్రా అమలు, వినియోగదారుల ఫిర్యాదు వ్యవస్థ బలపరచడం అత్యవసరం. లేకపోతే "ఆరోగ్య పరిరక్షణ" పేరుతో తీసుకున్న బడ్జెట్ నిర్ణయం, ప్రజలపై దోపిడీకి చట్టబద్ధ ముసుగుగా మారుతూనే ఉంటుంది. ఒక్క షాపులోనే రోజుకు 100 ప్యాకెట్లు అమ్మితే 7,000 రూపాయల అక్రమ లాభం. నెలకు లక్షల రూపాయలు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది షాపులు, హోల్‌సేలర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఉంటే, ఇది వేల కోట్ల రూపాయల అక్రమ ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. ఈ దందా ఎక్కడి వరకు విస్తరించిందో, ఎవరి జేబుల్లోకి డబ్బులు వెళ్లుతున్నాయో, ప్రభుత్వానికి ఎంత పన్ను నష్టం జరుగుతోందో ఎవరికీ తెలియదు. తెలియకపోవడం ప్రభుత్వానికి అనుకూలం. తెలిసినా చర్యలు తీసుకోకపోవడం నేరం.

తెలంగాణ ప్రభుత్వం ప్రజల ముందు ప్రశ్నకు సమాధానం చెప్పాలి. సిగరెట్లు, గుట్కా ధరలు ఎందుకు నియంత్రణలో లేవు? అక్రమ ధరలు వసూలు చేస్తున్న వ్యాపారులపై ఎందుకు కేసులు నమోదు కావడం లేదు? గుట్కాపై నిషేధం ఉన్నా ఎందుకు రాష్ట్రంలో దొరుకుతోంది? ట్రక్కుల ద్వారా అక్రమంగా దిగుమతి అవుతున్న నిల్వలను పోలీసులు ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు? మాఫియా నేతలు ఎందుకు అరెస్టు కావడం లేదు? చిన్న పాన్ షాపు వాడే బలి అవుతున్నాడు, కానీ పెద్ద మాఫియా రాజులు మాత్రం చట్టానికి అందని ఎత్తుల్లో ఉన్నారు. ఇది పాలనా వైఫల్యమా, లేక పాలనలో భాగస్వామ్యమా?

సిగరెట్లు, గుట్కా వ్యాపారం అనేది భారతదేశంలో బిలియన్ల రూపాయల పరిశ్రమ. చట్టబద్ధమైన కంపెనీలు పన్నులు చెల్లిస్తాయి. ప్రభుత్వానికి వేల కోట్ల ఆదాయం వస్తుంది. కానీ అదే సమయంలో నకిలీ ఉత్పత్తులు, అక్రమ దిగుమతులు, పన్ను ఎగ్గొట్టే నెట్‌వర్క్‌లు ప్రభుత్వాన్ని దోచుకుంటున్నాయి. ఈ డబ్బు రాజకీయ ఫండింగ్‌కు, నేరాలకు, అవినీతికి, మాఫియా సామ్రాజ్యాలకు ఉపయోగపడుతుంది. ప్రజల డబ్బు ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేస్తూ, ప్రజలే పన్నులు



చెల్లిస్తూ, మాఫియా జేబులు నింపుతున్న విచిత్ర వ్యవస్థ ఇది. తెలంగాణలో గుట్కా, ఖైనీ, జర్దా వంటి ఉత్పత్తులపై నిషేధం ఉందని ప్రభుత్వం చెబుతుంది. కానీ ప్రతి పాన్ షాపులో అవే ఉత్పత్తులు కనిపిస్తాయి. పోలీసులు అప్పుడప్పుడు దాడులు చేస్తారు, కొన్ని సీజ్‌లు, కొన్ని అరెస్టులు. కానీ ఇవన్నీ నాటకీయ ప్రదర్శనలు మాత్రమే. అసలు మాఫియా నెట్‌వర్క్‌ను తాకే ధైర్యం ఎవరికి లేదు. ఎందుకంటే మాఫియా వెనుక రాజకీయ, మరియు పోలీస్ బాసుల రక్షణ ఉందనే ప్రజల నమ్మకం బలంగా ఉంది.

రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తారు. ఆ డబ్బు ఎక్కడి నుంచి వస్తుంది? వ్యాపారవేత్తలు, కాంట్రాక్టర్లు, మాఫియా ఇదే అసలు వాస్తవం. గుట్కా, సిగరెట్ల మాఫియా రాజకీయాలకు నిధులు ఇస్తుందనే ఆరోపణలు కొత్తవి కాదు. ఈ నేపథ్యంలో, ఈ అక్రమ వ్యాపారంపై కఠిన చర్యలు తీసుకుంటే రాజకీయ నిధుల మార్గాలు మూసుకుపోతాయనే భయం ఉందా? ప్రజల ఆరోగ్యం కన్నా రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమా?వినియోగదారుడు ఇక్కడ రెండు విధాలుగా దోపిడీకి గురవుతున్నాడు. ఒకవైపు సిగరెట్లు, గుట్కా వల్ల ఆరోగ్యానికి తీవ్రమైన ప్రమాదం. నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె జబ్బులు, శ్వాసకోశ వ్యాధులు ఇవన్నీ పొగాకు ఉత్పత్తుల ప్రత్యక్ష ఫలితాలు. మరోవైపు అక్రమ ధరలతో జేబు చిల్లు అవుతోంది. పేద కూలీ, డ్రైవర్, చిన్న ఉద్యోగి, యువత తమ కష్టార్జితాన్ని ఈ వ్యసనాలపై ఖర్చు చేస్తున్నారు. ప్రభుత్వం ఒకవైపు ఆరోగ్య పన్నులు పెంచి ప్రజల్ని రక్షిస్తున్నట్టు చెప్పుకుంటూ, మరోవైపు మాఫియా ప్రజల్ని దోచుకుంటుంటే మౌనంగా ఉంది.ప్రభుత్వానికి వచ్చే పన్నుల గురించి మాట్లాడితే, పొగాకు ఉత్పత్తులపై వసూలు చేసే పన్నులు నిజంగా ప్రజల ఆరోగ్యానికి ఉపయోగపడుతున్నాయా అనే ప్రశ్న తలెత్తుతుంది. ఆ డబ్బును వ్యసన నివారణ, క్యాన్సర్ చికిత్స, అవగాహన కార్యక్రమాలకు కేటాయిస్తున్నారా? లేక సాధారణ బడ్జెట్‌లో కలిపి ఇతర ఖర్చులకు వినియోగిస్తున్నారా? ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేసే ఉత్పత్తుల నుంచి వచ్చిన డబ్బు ప్రజల ఆరోగ్యానికి ఖర్చు కాకపోతే, అది నైతికంగా ప్రభుత్వంపై పెద్ద మచ్చ.

సిగరెట్లు, గుట్కా మాఫియా ఒక సమాంతర ఆర్థిక వ్యవస్థను సృష్టిస్తోంది. ఇది అధికారిక ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తోంది. పన్నులు ఎగ్గొట్టడం వల్ల ప్రభుత్వ ఆదాయం తగ్గుతోంది. అదే సమయంలో అక్రమ సంపద పెరుగుతోంది. ఈ సంపద నేరాలకు, అవినీతికి, రాజకీయ మలినానికి ఉపయోగపడుతుంది. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదం.ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం ప్రజల సేవకుడు. ప్రజల ఆరోగ్యం, ఆర్థిక భద్రత, వినియోగదారుల హక్కులు కాపాడటం ప్రభుత్వ ప్రధాన బాధ్యత. సిగరెట్లు, గుట్కా మాఫియా ప్రజల్ని దోచుకుంటుంటే ప్రభుత్వం మౌనంగా ఉండటం ప్రజాస్వామ్యానికి చేసిన ఘోర ద్రోహం. ఇది పాలనా వైఫల్యం కాదు, పాలనా నేరం.

తెలంగాణ ప్రభుత్వం తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలి. సిగరెట్లు, గుట్కా ధరలపై నియంత్రణ విధానాలు అమలు చేయాలి. అక్రమ ధరలు వసూలు చేసే వ్యాపారులపై కేసులు నమోదు చేయాలి. అక్రమ నిల్వలపై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలి. మాఫియా నేతలను అరెస్టు చేయాలి. వారికి రక్షణ కల్పిస్తున్న పోలీసు, రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి. రాజకీయ నాయకుల పాత్రపై స్వతంత్ర విచారణ జరపాలి. ప్రజలు కూడా మౌనంగా ఉండకూడదు. వినియోగదారుడు కేవలం కొనుగోలుదారు కాదు, ప్రజాస్వామ్యంలో ఒక శక్తివంతమైన పౌరుడు. అధిక ధరలు, నకిలీ ఉత్పత్తులు, అక్రమ వ్యాపారం పై ప్రశ్నించడం అతని హక్కు. మీడియా ఈ అంశంపై మౌనాన్ని విడిచిపెట్టి పరిశోధనాత్మక కథనాలు చేయాలి. సామాజిక సంస్థలు, పౌర సమాజం ఉద్యమించాలి.తెలంగాణ సమాజం ఎన్నో ఉద్యమాలతో రాష్ట్రాన్ని సాధించింది. ప్రజల ఆత్మగౌరవం ఈ రాష్ట్రానికి పునాది. ఆ ఆత్మగౌరవాన్ని మాఫియా దోపిడీకి, ప్రభుత్వ మౌనానికి బలిచేయలేం. ప్రజల జేబు, ప్రజల ఆరోగ్యం, ప్రజల గౌరవం ఇవన్నీ కాపాడటం ప్రభుత్వ ధర్మం. ఆ ధర్మం విస్మరించబడితే ప్రజల ప్రశ్న మరింత గట్టిగా మారుతుంది. ప్రజల కోపం ప్రజాస్వామ్య రాజకీయాలను కదిలిస్తుంది.

సిగరెట్లు, గుట్కా, పాన్ మసాలా అక్రమ వ్యాపారం ఒక చిన్న అంశం కాదు. ఇది తెలంగాణ పాలనకు లిట్మస్ టెస్ట్. ప్రజల పక్షాన ప్రభుత్వం నిలబడుతుందా? లేక అక్రమ దారుల పక్షాన మౌనంగా ఉంటుందా ? ఈ ప్రశ్నకు సమాధానం ప్రజలు కోరుతున్నారు. సమాధానం రాకపోతే ప్రజలే సమాధానం చెప్పే రోజు వస్తుంది .

## సార్వత్రిక సమ్మెకు మద్దతుగా వామపక్ష విద్యార్థి సంఘాల నిరసన



హైదరాబాద్, వెలుతురు ఫిబ్రవరి 12:
దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలుపుతూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం హిమాయత్‌నగర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి కే. గణేష్ మాట్లాడుతూ, కార్మికులు, రైతులు, విద్యార్థుల హక్కులను పరిరక్షించేందుకు దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మెకు తమ సంఘం పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ప్రజావ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగాలు, విద్య, ఉపాధి అవకాశాల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు కందుకూరి వంశీ కుమార్, జిల్లా నాయకుడు బన్నీ తదితరులు పాల్గొన్నారు. సమ్మె విజయవంతం కావాలని పిలుపునిస్తూ విద్యార్థులు ఐక్యత ప్రదర్శించారు.

## కన్నెర్ర చేసిన కార్మిక లోకం

**- కేంద్ర విధానాలపై సామెల్ కార్తీక్ ధ్వజం..**



శేరిలింగంపల్లి, వెలుతురు ఫిబ్రవరి 12:
కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ ఆర్థిక, కార్మిక విధానాలపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి సామెల్ కార్తీక్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టిన కీలక చట్టప్రతిపాదనలు దేశాన్ని ఆర్థిక సంక్షోభ దిశగా నెడుతున్నాయని ఆయన ఆరోపించారు. అగ్రరాజ్యం అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాలు దేశీయ పరిశ్రమలకు ప్రమాదకరమని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ, వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గతంలో రైతు వ్యతిరేక నిర్ణయాలతో ప్రజల ఆగ్రహానికి గురైన భారతీయ జనతా పార్టీ ఇప్పుడు కార్మికులను బలహీనపరిచే కుట్ర పన్నుతోందని విమర్శించారు. పుష్కరకాల పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీశారని ఆరోపించారు. మాజీ ప్రధాన మంత్రి పి వి నరసింహరావు, మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రపంచ ఆర్థిక సంక్షోభ సమయంలో దేశాన్ని రక్షించి బలమైన ఆర్థిక వ్యవస్థకు పునాది వేశాయని గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలనలో పారిశ్రామికాభివృద్ధికి బాటలు వేసి, ఎనిమిది గంటల పనికి చట్టబద్ధత కల్పించి కార్మికుల హక్కులను పరిరక్షించామని పేర్కొన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన కొనసాగుతోందని, ఆ నమూనాను దేశవ్యాప్తంగా అమలు చేయాలనే దిశగా రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారని తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత కార్మిక సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ, భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు, భారత జాతీయ కార్మిక సంఘం, కార్మిక విభాగం, కర్షక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల్లో 8వ వార్డు, 9వవార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేసిన మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు

**- ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరటం ఖాయం**

**- మంచాల సహకారం సంఘం మాజీ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు జెనిగే వెంకటేష్ యాదవ్**

ఇబ్రహీంపట్నం వెలుతురు ఫిబ్రవరి 12:



ఇబ్రహీంపట్నంలో మంచాల వ్యవసాయ సహకార సంఘం మాజీ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ జిల్లానా యకుడు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికలసందర్భంగా ఇబ్రహీంపట్నం ఎ మ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాలమేరకు 8వవార్డుకాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి వర్త్య రాం దాస్ నాయక్ 9వవార్డు అభ్యర్థి దారు రాఘవేందర్ రావు కు మద్దతుగా వారిగెలుపు కోసం రెం డు వార్డుల్లో ప్రతిగడపకు వెళ్లి రాత్రిపగలు తేడాలేకుండా కృషిచేసిప్రచారంచేసిన మంచాల మం డలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు ఇబ్రహీంపట్నం మున్సి పాలిటీలో ఏవార్డుకి వెళ్ళినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రజలనుండి మంచి స్పందన వచ్చింది అని అన్నారుఎక్కడికెళ్లిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులకుబ్రహ్మరథంపడుతూ స్వాగతం పలి కారు అని అన్నారు గత సంవత్సరాల పాలనలో చేయలేని అభివృద్ధి మన ప్రియతమ ఇబ్రహీం పట్నంఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అధికారంచేపట్టిన రెండుసంవత్సరాలలో ఎన్నోఅభివృద్ధి కా ర్యక్రమాలు ప్రారంభించి ప్రజల గుండెల్లో అభివృద్ధి చేసే ఒక మంచి ఎమ్మెల్యేగాపేరు తెచ్చుకున్న డు అన్నారు గురువారం రోజున ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డి చేసిన అభి వృద్ధి పనులవల్లనే ఇబ్రహీంపట్నంమున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయడంక మోగించబోతుంది అనిఅన్నారు కాంగ్రెస్ పార్టీ గెలవడంఖాయంఅని అన్నారు

## బీజేపీ ఎదుగుదలను చూసి సిద్ధాంతాన్ని మరిచిన కామ్రేడ్‌లు

**- బొంగు రఘు గౌడ్, బీజేపీ నాయకులు.**



హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 12:
ఐదేండ్ల కొకసారి రంగులు మార్చే కమ్యూనిస్ట్ లు భూమి పుత్రులు, అసలు వీరి ఐచీూ (చైనా నా, రష్యా నా, పాకిస్తాన్ నా) ఎక్కడో ఉందో ముందు ప్రజలకు చెప్పాలి. కమ్యూనిస్ట్ పార్టీ ఎక్కడ పుట్టింది. భారత్, చైనా యుద్ధ సమయంలో లో ఎవరి పక్షాన నిలిచారు చరిత్ర పాటాలు చదవమనండి.. కామ్రేడ్ లు వచ్చే ఐదేండ్లలో ఎవరి తో ఉంటారో, ఎవరి కోసం పోరాడుతారో వారికే తెలియదు చెప్పమనండి. సిద్ధాంత మీద రానీదాని కోసం రాద్ధాంతం చేస్తూ పేద ప్రజలను మభ్యపెట్టి మదర్సా ల చుట్టూ తిరిగే మీరా నీతులు చెప్పేది, పుట్టబోయ ప్రతి వాడు మా వాడే అని ముందే పొత్తులు వెతికే మీకు సిద్ధాంతం ఉందా.. పుట్టే ప్రతి పార్టీ ఏ సిద్ధాంతం మీద వస్తుందో తెలియదు కానీ ముందే మా వాడని కట్చిప్ వేసే మీకు సిద్ధాంతం ఎక్కడ ఉంది. కాంగ్రెస్ కి ప్రత్యామ్నాయం అని చెప్పుకతిరిగిన మీరు ఇప్పుడు ఎవరి జండాలు మోస్తున్నారు. అమాయక ప్రజలను ఎవరి జండాలు మోయమంటున్నారు చెప్పండి. కామ్రేడ్ లు. రాష్ట్రంలో ఒంటరిగా ఉంటే కూడా పక్క నాలుగు అసెంబ్లీ లు గెలిచే సత్తా ఉన్నా ఒక్క సీటు కోసం దాహం తీర్చమని కాంగ్రెస్ తో లేదా తెరాస తో, పవన్ జన సేన తో, తెలుగు దేశం తో లేదా ఎంఐఎం లతో పరిగెత్తే కామ్రేడ్ లా నీతులు చెప్పేది. ప్రజలు ఎప్పుడో మరిచారు కామ్రేడ్ లను.. ఇంకా ఉన్నారా అని ప్రజలు జజ కెమరా లు పెట్టీ భూతద్దంలో చూస్తున్నారు కమ్యూనిస్ట్ లను. ప్రజలు ఎక్కడ మరచి పోతారో అని ఉనికి కోసం అప్పుడప్పుడు జనాల మధ్యలకు వచ్చి చప్పట్లు కొట్టిపోయే మీరు ప్రజలకు చేసిన మేలు చెప్పండి.. ప్రభుత్వాలే ప్రజలకు ప్రక్క గృహాలు కట్టి ఇస్తుంటే కామ్రేడ్ లు ఇంకా గుడిసెల ఇప్పిస్తామని మభ్యపెడుతూ ప్రజలను బహిరంగ సభలకు తీసుకెళ్లడం అమాయక ప్రజలను మోసం చేయడం కాదా.. కాంగ్రెస్ తో స్నేహం చేయని ఎన్నికలు ఏవో చెప్పండి. కాంగ్రెస్ తో స్నేహం చేస్తూనే అమాయక పేద ప్రజలను నమ్మించడం కోసం అప్పుడప్పుడు కాంగ్రెస్ పై దాడి చేసి నట్లుగా నటిస్తూ కాలం వెల్లదిస్తున్న కామ్రేడ్ లకు అభివృద్ధి గురించి ఏమి తెలుసు, అధికారం కోసం నూతన ఆర్థిక విధానాలను వ్యతిరేకించే పార్టీలతో పొత్తులు వెతికే మీరా అభివృద్ధి గురించి మాట్లాడేది. బిజెపి ఎదుగుదలను ఆపడం కోసం కాంగ్రెస్ పార్టీ తో చేతులు కలుపుతున్న కామ్రేడ్ లది ఏ సిద్ధాంతమో ... కృత్రిమ కరువు ను సృష్టించి ప్రజలను ఆకలి చావులకు గురిచేడం కమ్యూనిస్టుల విధానం అని గుర్తు చేశారు.

## ఉద్యమాల ధార-నందిని సిదధారెడ్డి కవిత్వం

హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 12:
తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల - మహేంద్ర హిల్స్ మరియు తెలుగు భాషా చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో "డాక్టర్ నందిని సిధారెడ్డి సాహితీ సమాలోచన" అంతర్జాతీయ సదస్సు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మహేంద్ర హిల్స్ లో జరుగుతుంది. గురువారం రోజున ప్రారంభ సభ ప్రారంభమైంది. అనంతరం పత్ర సమర్పకులు నందిని





సిధారెడ్డి సాహిత్యం పై వివిధ కోణాలలో చేశారు ఈ సదస్సుకు మహేంద్ర హిల్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ స్నేహలత గారు అధ్యక్షత వహించారు. మా మహేంద్ర హిల్స్ కళాశాలలో ఈ సదస్సు జరగడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కాశీం గారు ప్రిన్సిపల్, ఆర్ట్స్ కళాశాల, ఓ.యు విచ్చేసి తను సాంఘిక సంక్షేమ పాఠశాలలో చదివానని, ఈరోజు నేను ఈ స్థాయిలో నిలబడడానికి కారణం గురుకులం అని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక ఉద్యమానికి ప్రాంతీయ అస్తిత్వాన్ని జోడించిన కవి సిధారెడ్డి అంటారు ఖాసీం గారు. ఆ తర్వాత ఆత్మీయ అతిథిగా విచ్చేసిన డాక్టర్ మాడభూషి సంపత్ కుమార్ గారు (తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం) సిధారెడ్డి సాహిత్యము నేటి తరానికి అవసరం అన్నారు. మరొక విశిష్ట అతిథి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఐ.ఏ.ఎస్ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ప్రసంగిస్తూ వారి కవిత్వం, వ్యక్తిత్వం ఒకటే అంటారు. వారు నిబద్ధతకు నిదర్శనం అన్నారు. ఆ తర్వాత తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి గారు మాట్లాడుతూ విద్యార్థులు సిధారెడ్డి గారి సాహిత్యాన్ని చదవాలని సూచించారు. వారు సాహిత్య అకాడమీ అధ్యక్షులుగా 120 పుస్తకాలు ఆవిష్కరించారని తెలిపారు మరియు తెలుగు భాష చైతన్య సమితి అధ్యక్షులు పి.బడేసాబ్ మాట్లాడుతూ తెలుగు భాషా చైతన్య సమితి పుష్కరకాలంగా సాహితీ కృషిని తెలియజేశారు. ఆ తర్వాత ప్రత్యేక అతిథులుగా రాపోలు సీతారామరాజు గారు (దక్షిణాఫ్రికా తెలుగు సాహిత్య వేదిక) ఆన్లైన్లో "ప్రాణహిత కవితా సంపుటి" గురించి ప్రసంగించారు.శ్రీ ఆ తర్వాత చాడ సృజన్ రెడ్డి గారు యూకే నుంచి ఆన్లైన్లో సందేశం ఇస్తూ తెలంగాణ భాష, కట్టు, బొట్టు, అస్తిత్వం సిధారెడ్డి సాహిత్యంలో ఉందని వివరించారు. ఆ తర్వాత డాక్టర్ కోయి కోటేశ్వరరావు గారు కీలక ఉపన్యాసం చేశారు. సిధారెడ్డి గారు మహాకవి, పుష్పక విమానం లాంటి వాడు వీరి సాహిత్యంలో చెమట, రక్తం, కన్నీరు ఉంటాయన్నారు. డాక్టర్ కొండా నాగేశ్వరరావు గారు, అసోసియేట్ ప్రొఫెసర్,ఇంగ్లీష్ డిపార్ట్మెంట్, ఉస్మానియా విశ్వవిద్యాలయం మాట్లాడుతూ నందిని సిధారెడ్డి సాహిత్యము, ఆంగ్ల సాహిత్యము గ్లోబలైజేషన్ గ తులనాత్మక అధ్యయనం గురించి చాలా చక్కని పి పి టి తో వివరించారు. నందిని సిధారెడ్డి గారి సాహిత్యానికి నోబెల్ ప్రైజ్ రాదగిందని పేర్కొన్నారు. సదస్సు సంచాలకులు మహేంద్ర హిల్స్ గురుకుల కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ శ్రీ భాష్యం అనురాధ గారు సదస్సు యొక్క లక్ష్యాన్ని వివరిస్తూ నేటితరం విద్యార్థులకు సిధారెడ్డి సాహిత్యం తెలుసుకోవాల్సిన ఆవశ్యకతను చాలా చక్కగా వివరించారు. ఈ సదస్సులో డిగ్రీ కళాశాలల డిసిఓ డాక్టర్ సునీత పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ జయప్రకాష్ సంపాదకులు, తెలుగు భాష చైతన్య సమితి. ప్రధాన కార్యదర్శి ఎడ్ల కల్లేష్, కార్యదర్శి ఎల్ జగన్ పూర్తి సహకారాన్ని అందించారు. కళాశాల అధ్యాపక బృందం, పత్ర సమర్పకులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## కేంద్రం ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలి

**- లేబర్ కోడ్ లకి వ్యతిరేకంగా జాతీయ రహదారిపై రాస్తారోకో**

**- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి**

బషీర్ బాగ్ వెలుతురు 12 ఫిబ్రవరి :
నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలని మానుకోవాలని పిడిత ప్రజలకి మేలు చేసే విదంగా పరిపాలన చేయాలనీ భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు.
కార్మిక,ప్రజా పోరాటాల ద్వారా సాధించిన పాత కార్మిక చట్టాలనే అమలు చేయాలనీ కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలనీ కేంద్ర రాష్ట్ర,కార్మిక సంఘాల పిలుపులో భాగంగా దేశవ్యాప్త సార్వత్రిక ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు,సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్టు మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ గారి అధ్యక్షతన గురువారం నాడు రావి నారాయణ రెడ్డి ఫేజ్ 2 సిపిఐ పార్టీ కార్యాలయం నుండి 400 మంది అబ్దుల్లాపూర్ మెట్టు మండల కేంద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం విజయవాడ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి గారు ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడారు.మతం పేరుతో రాజకీయం




చేస్తున్న మోడీ ప్రభుత్వం నిరుపేద మరియు మధ్యతరగతి ప్రజలకి వ్యతిరేకంగా అంబానీ,అదాని అనుకూలంగా పరిపాలన చేస్తు కార్మికులకు,కర్శకులకి వ్యతిరేకంగా నిర్ణయాలు చేస్తున్నారని మండిపడ్డారు.పాత కార్మిక చట్టాలు కార్మికులకి సంక్షేమం అందిస్తే కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు మాత్రం పెట్టుబడు దారులకి లాభాలు తెచ్చి పెట్టె విదంగా ఉన్నాయని అందుకే కార్మిక లోకం అంత దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేస్తున్నారని అన్నారు.గ్రామ ప్రజలకి చేరువైన జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తిరిగి అమలు చేయాలనీ,నా×జ లో విదేశీ పెట్టుబడులని అనుమతించకూడదని డిమాండ్ చేశారు.నిరసన కారణంగా హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి పోలీసులకి సిపిఐ నాయకులకి మధ్య కాసేపు తోపులాట జరిగింది.నాలుగు నల్ల చట్టాలని రద్దు చేయకపోతే నిరంతరం కార్మిక వర్గం అంత కేంద్ర ప్రభుత్వ విధానాలకి వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్,మెట్టు మండల కార్యదర్శి కేతారాజు నర్సింహ,బిఓసి జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్,మహిళా సంఘం నాయకులు అరుణ,పొన్నాల యాదగిరి,సైదులు ముదిరాజ్,బిఓసి నాయకులు దావుల రాములు, రమేష్ నాయక్, రవి, ఈశ్వరయ్య, యాదగిరి, కారంపొడి నర్సింహా, మధు, నవే షాప్, ఉప్పలయ్య, పేరాల గోపి, అశోక్, శోభన్, లక్ష్మి, ప్రియా, అన్నపూర్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్ట బందోబస్తులో ఓట్ల లెక్కింపు

**- లెక్కింపు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( వెలుతురు న్యూస్):
మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీ లలో ఓట్ల లెక్కింపు కోసం అలియాబాద్ మున్సిపాలిటీకి సంబంధించిన మజీద్పూర్ లోని శ్రీ టి చైతన్య హై స్కూల్ లో, మూడు చింతలపల్లి మున్సిపాలిటీకి సంబంధించిన జగ్గం గూడాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో, ఎల్లంపేట్ మున్సిపాలిటికి సంబంధించి బైబిల్ కాలేజీ లలో 14 టేబుళ్లతో ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేయడం



జరిగిందని జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ఒక్కొక్క టేబుల్ కు ఒక సూపర్ వైజర్, ఇద్దరు అసిస్టెంట్లతో కలిపి మొత్తం 153 సిబ్బందితో ఉదయం 8 గంటల నుండి మొదలు పెట్టి ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. లెక్కింపు ప్రక్రియ మొత్తం సిసి కెమెరాల పర్యవేక్షణలో గట్టి బందోబస్తు మధ్య నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజల ప్రశాంతతకు ఎటువంటి భంగం వాటిల్లకుండా, ముందస్తు భద్రతలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా



ఉండడానికి లెక్కింపు కేంద్రాల పరిసర ప్రాంతాలలో 500రేడియస్ లోపల ఐదుగురికి మించి గుమిగూడరాదని, నిబంధనలు అతిక్రమించినట్లయితే చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.

## ఎమ్మెల్యే వీరేశం కి మహా శివరాత్రి ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ ఈవో



**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 12:**
నార్కెట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించనున్న మహాశివరాత్రి పర్వదినోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కి ఆలయ ఈవో మెహన్ బాబు , స్థానిక సర్పంచ్ నేతగాని క్రిష్ణయ్య అర్చకులు మర్యాదపూర్వకంగా అందజేశారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే దంపతులను సన్మానించిన మునుగోడు సర్పంచ్



**మునుగోడు వెలుతురు ఫిబ్రవరి 12:**
మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మీ దంపతులను హైదరాబాద్ లోని తన నివాసంలో మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ దంపతులు సాధారణంగా కలిసి బొకే అందజేసి శాలువాతో సన్మానించారు..మునుగోడు గ్రామ పంచాయతీ అభివృద్ధి గూర్చి చర్చించారు..

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సమ్మె

**- కేంద్ర కార్మిక చట్టాల రద్దు చేయాలంటూ నిరసన**

**- గ్రామీణ కార్మికులకు గుర్తింపు, సరైన వేతనాల కోసం డిమాండ్**





**గుండాల ఫిబ్రవరి 12 (వెలుతురు):**
కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గుండాల మండలంలో గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశా కార్మికులు, వివిధ కార్మిక సంఘాల సభ్యులు కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకుడు మద్దెపురం రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేసి కార్మికుల శ్రమను దోపిడీ చేసే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఈ చట్టాలకు వ్యతిరేకంగా నిరసనలు చేపడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం అధికారికంగా గుర్తించి వారి శ్రమకు తగిన ఫలితం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల సామాన్య ప్రజలపై భారం పెరుగుతున్నాయని అన్నారు. పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఉప్పుల కొమురయ్య, ఇటిక్యాల పరశురాములు, గ్రామపంచాయతీ కార్మికుల నాయకుడు కాసం శోభ, ఆశా కార్మికుల మండల నాయకురాలు తదితర కార్మిక సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీపీ ఎస్ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ



**గుండాల, ఫిబ్రవరి 12 (వెలుతురు):**
గుండాల మండలంలోని ఎంపీపీ ఎస్ అనంతారం పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) అగ్గి రాములు ఈరోజు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న బోధన విధానాన్ని పరిశీలించి, విద్యార్థుల విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులతో చర్చించారు.పాఠశాలలో ఉపాధ్యాయురాలు పి. రజిని కుమారి ఇతర ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు పాఠాలను బోధిస్తూ ఉండగా ఎంఈఓ పరిశీలించారు. బోధనలో నాణ్యతను పెంచాలని, విద్యార్థుల అభ్యాసంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా ఎంఈఓ తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ లింగయ్య భోజన ఏర్పాట్లను పరిశీలించి, విద్యార్థులకు సరైన పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణు, సుధాకర్, స్వీపర్ రమేష్ పాల్గొన్నారు.

# కదం తొక్కిన కార్మిక లోకం

**- కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి**

**- వ్యవసాయ రైతు వ్యతిరేక విధానాలు నశించాలి**

**- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి**




**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 12:**
దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఈరోజు నార్కెట్ పల్లిలో నర రాఘవ రెడ్డి స్మారక భవనంలో పెద్ద ఎత్తున సభ నిర్వహించి భారీ ప్రదర్శన ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి హాజరై మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక,రైతు వ్యతిరేక విధానాలు నశించాలి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని రైతాంగ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్



కోడ్లను తీసుకువచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థల ను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని విభజీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన విత్తన విద్యుత్ సవరణ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్, వివోఏ, ఆశ వర్కర్స్, మధ్యాహ్నం భోజనం, భవన నిర్మాణ,హమలి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారికి కనీస వేతనం 26000 నిర్ణయించాలని ఆశలకు ఫిక్స్ వేతనం నిర్ణయించి వేతనాలు ఇవ్వాలని సెర్ఫ్ ద్వారా కనీస వేతనం నిర్ణయించి ఇవ్వాలని అన్నారు, గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, భావన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు పరిరక్షించాలని, పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు, కార్మికులపై అధికారుల వేధింపులను అరికట్టాలని, పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం ప్రతి కార్మికులకు కల్పించాలని కార్మిక హక్కుల రక్షణ కోసం ప్రతి ఒక్క కార్మికులు పోరాటంలో పాల్గొనాలని పోరాటం ద్వారానే హక్కులు సాధించుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న, మండల కన్వీనర్ అరుణ జ్యోతి, బొల్లెద్దు సైదులు,వివిధ సంఘాల నాయకులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, కుమ్మరి శంకర్,దండు రవి ఆమనగంటి ఐలయ్య,సోమనబోయిన సైదులు, దండు నాగరాజు, మంద ఎల్లయ్య, చిక్కుల రమేష్, లింగస్వామి,ఇంద్రకంటి ఈశ్వర్,మంద ఎల్లయ్య,మద్రి యాదగిరి, చెరుకు శ్రీకాంత్, వడ్డేపల్లి రవి, కలమ్మ, వసంత, నరేష్,సతీష్,లింగయ్య, వెంకన్న షకీల్,మల్లేష్,శేఖర్,కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పాల్గొన్నారు

# యాదగిరిగుట్ట ఆలయం మహాద్భుతం

**- యాదగిరీశుడి ఆశీస్సులతో యుఫోరియా మూవీ మరిన్ని అద్భుతాలు సాధిస్తుంది**

**- మహా మహిమాన్విత దైవం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి - ప్రముఖ దర్శకుడు గుణశేఖర్**

**-యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన దర్శకుడు గుణశేఖర్**

**పుట్ట హనుమంత్**
**( సీనియర్ జర్నలిస్టు)**
**యాదగిరిగుట్ట , ఫిబ్రవరి 12 ( వెలుతురు )**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులతో తమ లేటెస్ట్ మూవీ యుఫోరియా మరిన్ని అద్భుత విజయాలు సాధిస్తుందని ప్రముఖ సినీ దర్శకుడు గుణశేఖర్ అన్నారు. గురువారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్ట ఆలయం అత్యద్భుతంగా తీర్చిదిద్దారని అన్నారు. స్వామి వారు మహా మహిమాన్వితమైనటువంటి శక్తి గల దేవుడు అని ఆయన దయతో ప్రతి ఒక్కరూ బాగుండాలని ఆకాంక్షించారు . తాను తరచుగా యాదగిరిగుట్టకు వస్తుంటానని తెలిపారు. స్వామి వారి ఆశీస్సులతో తమ సినిమాలు మంచి విజయాలు సాధిస్తున్నాయని అన్నారు. వీలైతే భవిష్యత్తులో యాదగిరిగుట్ట స్వామి వారిపై మంచి స్క్రిప్ట్ తయారు చేసి, సినిమా తీసే ఆలోచనను చేస్తామని తెలిపారు. కాగా తమ లేటెస్ట్ మూవీ యుఫోరియా మంచి విజయం సాధించిందని



అన్నారు. అన్ని ప్రాంతాల్లో అన్ని వర్గాల నుండి తమ సినిమాకు మంచి ఆదరణ లభిస్తుందని తెలిపారు. పేరెంటింగ్ పైన తీసినటువంటి ఈ సినిమా అందరి ఆదరణను చూరగొంటుందని తెలిపారు. తమ సినిమా మరింత పెద్ద ఎత్తున విజయం సాధించాలని కోరుతూ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని వేడుకున్నామని తెలిపారు. ఈ మూవీని అన్ని వర్గాల వారు థియేటర్లలో చూసి ఆదరించాలని కోరారు. ఈ సినిమా కేవలం థియేటర్లలో మాత్రమే చూడడానికే తీశామని తెలిపారు. ఓటిటి కోసం ఎదురు చూడవద్దని ప్రతి ఒక్కరూ థియేటర్ కు వచ్చి తమ మూవీని చూసి ఆదరించాలని కోరారు. ప్రతి ఒక్కరు థియేటర్కు వచ్చి ఈ సినిమా చూస్తే ఇందులో ఉన్న మంచి కంటెంట్ ఏమిటి అన్నది తెలుస్తున్నదని అన్నారు. వాస్తవ సంఘటనల ఆధారంగా తీసిన ఈ సినిమాకు అంతటా విశేష స్పందన లభిస్తుందని , నేటి సమాజంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయి వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలి అనే అంశాలను ప్రస్తావిస్తూ ఈ సినిమా తీసామని తెలిపారు. వాస్తవ సంఘటనల ఆధారంగా ప్రస్తుత పరిస్థితులపై తీసిన ఈ మూవీలో మంచి భావోద్వేగాలు ఉన్నాయని, ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరు తమ సినిమాకు కనెక్ట్ కావడం ఖాయమని అన్నారు. ఆయన వెంట యుఫోరియా మూవీ హీరో విగ్నేష్ గవిరెడ్డి, లూరా ఫిలిమ్స్ సభ్యులు, షార్ట్ ఫిలిం డైరెక్టర్ శ్రేయస్ , సినిమా యూనిట్ సభ్యులు ఉన్నారు.

## హుగ్గేలి పాఠశాలలను సందర్శించిన డీఈఓ

**- పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ...**

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 12:**
సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, సిఎంఓ వెంకటేశం గురువారం హుగ్గేలి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల మరియు జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పట్లోళ్ల విమల శ్రీనివాస్ రెడ్డి పాఠశాలకు హాజరయ్యారు. ముందుగా ప్రాథమిక పాఠశాలలో అందుబాటులో ఉన్న మౌలిక వసతులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సర్పంచ్ పట్లోళ్ల విమల శ్రీనివాస్ రెడ్డి డీఈఓ చేతుల మీదుగా స్టడీ



మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి, రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు. ఉపాధ్యాయులకు బోధనలో నాణ్యత పెంపొందించాలని సూచించారు.

## జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్ - 2025 (2వ ఎడిషన్) ప్రారంభించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు)ఫిబ్రవరి 12**
జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్2025 (2వ ఎడిషన్) ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కామారెడ్డి జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్2025 టోర్నమెంట్ల 2వ ఎడిషన్ గురువారం ఇందిరాగాంధీ స్టేడియంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , అదనపు కలెక్టర్ విక్టర్ లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ,



నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. చీఫ్ మినిస్టర్స్ కప్ వంటి పోటీలు గ్రామీణ పట్టణ ప్రాంతాల యువతకు తమ ప్రతిభను చాటుకునే వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించి, జిల్లాకు కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, క్రీడాకారులు అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా వివిధ క్రీడా విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు.ఈ సందర్భంగా ఈ క్రీడా పోటీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ మొదటగా కబడ్డీ ఆడుతూ పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో క్రీడా అధికారులు వెంకటేశ్వర్లు గౌడ్, ఆర్డిఓ వీణ, తహసిల్దార్ జనార్ధన్, పిడి మెప్మ , కోచ్,లు, క్రీడాకారులు , తదితరులు పాల్గొన్నారు.

## బోడ శేఖర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 12:**
నార్కట్ పల్లి పట్టణకేంద్రానికి చెందిన బోడ శేఖర్ మేడారం దైవ దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణం లో రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేముల నర్సింహ గౌడ్ 20,000 రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు ఆర్థికంగా ఒక భరోసాను ఇచ్చారు. తదనంతరం వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మంద గోపాల్ బోడ శంకర్ మంద వేణు మంద రవి మంద నాగరాజ్ బోడ చంద్రశేఖర్ బోడ స్వామి బోడ సందీప్ సైదులు తదితరులు పాల్గొన్నారు

### చిన్నారి కన్ను పోయేల చితక్కొట్టిన అంగన్వాడీ టీచర్

**రాజన్న సిరిసిల్ల ఫిబ్రవరి 12 వెలుతురు:**
అల్లరి చేస్తున్నాడని బాలుడి కన్ను పోయేలా అంగన్వాడీ టీచర్ కొట్టింది. ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో తమ కుమారుడు విద్వాన్ను అంగన్వాడీ కేంద్రంలో వదిలేసి తమ పనులు చేసుకునేందుకు కొంపెల్లి లక్ష్మి, విజయ్ కుమార్ దంపతులు వెళ్లారు. తరువాత అంగన్వాడీ టీచర్ రాణి, తమ కుమారుడికి జ్వరం వచ్చిందని, ఇంటికి తీసుకెళ్లాలని బాలుడి తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పింది. అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి చూసేసరికి, బాలుడి కంటికి, చేతులకు తీవ్ర గాయాలు ఉండడం గమనించి, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు అంగన్వాడీ టీచర్ మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కూకట్ పల్లిలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం
## మూడు రోజుల్లో కోలుకున్న 51 ఏళ్ల రోగి..



**కూకట్ పల్లి ఫిబ్రవరి 12 వెలుతురు:** కేపీహెచ్‌బీ కాలనీలోని ఆర్కే లండన్ కొలొరెక్టల్, గ్యాస్ట్రో సెంటర్‌లో అరుదైన శస్త్రచికిత్స ను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. తాండూరుకు చెందిన 51 ఏళ్ల వ్యక్తి తీవ్రమైన కడుపునొప్పితో ఆసుపత్రికి చేరగా, వైద్య పరీక్షల్లో అతని చిన్న పేగు మడత పడినట్లు వైద్యులు గుర్తించారు. వైద్యుల వివరాల ప్రకారం, ఈ పరిస్థితి అత్యంత ప్రమాదకరమైనదిగా భావించ బడింది. వెంటనే స్పందించిన డాక్టర్ రామకృష్ణారావు రోగి పరిస్థితిని సమగ్రంగా పరిశీలించి అత్యవసర శస్త్రచికిత్స చేపట్టారు. చిన్న పేగు మడత పడిన నేపథ్యంలో క్లిష్టతరమైన “చిమేరా” విధానంలో ఆపరేషన్ నిర్వహించి సమస్యను పూర్తిగా పరిష్కరించారు. శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్యం వేగంగా మెరుగుపడగా, మూడు రోజుల్లోనే సాధారణ జీవనశైలికి తిరిగి చేరే స్థాయికి కోలుకున్నట్లు వైద్యులు తెలిపారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో ఇంత వేగంగా కోలుకోవడం అరుదైన విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారావు మాట్లాడుతూ, రోగులు ఆసుపత్రికి వచ్చినప్పుడు వారికి వైద్యం అందించడం ఎంత ముఖ్యమో, అంతకంటే ముందు వారికి భరోసా కల్పించడం అత్యవసరమని అన్నారు. రోగి ధైర్యం, కుటుంబ సభ్యుల సహకారం కూడా చికిత్స విజయానికి తోడ్పడతాయని చెప్పారు. విజయవంతమైన శస్త్రచికిత్సకు గాను డాక్టర్ రామకృష్ణారావుతో పాటు వైద్య బృందానికి రోగి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పుట్టినరోజు వేడుకలు....




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 12 వెలుతురు:**
కేపీహెచ్‌బీ కాలనీ 5వ ఫేస్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి జనసైనికులు, వీర మహిళలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కాలనీవాసులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు హాజరై ప్రేమ కుమార్‌కు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ, తనకు ఫోన్ ద్వారా, ప్రత్యక్షంగా, పరోక్షంగా, అలాగే వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీస్సులు, అభిమానమే తనకు బలమని, ప్రజాసేవలో మరింత కట్టుబాటుతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా సైబరాబాద్ కమిషనరేట్
# 24వ వార్షికోత్సవం...

**- కూకట్ పల్లి పోలీస్ స్టేషన్‌లో జెండా ఆవిష్కరణ**
**ప్రజలకు సేవలందించడమే లక్ష్యం: ఏసీపీ నరేష్ రెడ్డి**





**కూకట్ పల్లి ఫిబ్రవరి 12 వెలుతురు:**
సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఏర్పడి 24 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఘనంగా వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ నరేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించి, అనంతరం కేక్ కట్ చేసి పిల్లలు, పెద్దలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ, సైబరాబాద్ కమిషనరేట్ ఏర్పడినప్పటి నుంచి శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలలో పోలీస్ అధికారులు సమర్థవంతంగా సేవలందిస్తున్నారని తెలిపారు. ప్రజల అవసరాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించడమే పోలీసుల ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో మరింత మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అనంతరం కూకట్‌పల్లి పోలీస్ ఇన్స్పెక్టర్ కె.వి. సుబ్బారావు మాట్లాడుతూ పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసం మరింత బల పడేలా కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమానికి విచ్చేసిన ఏసీపీ నరేష్ రెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది, స్థానికులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై లు రామకృష్ణ, చంద్రశేఖర్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి ఏసీపీ నరేష్ రెడ్డి, సీఐ కె.వి. సుబ్బారావును ఘనంగా శాలువాలతో సన్మానించి కేక్ తినిపించారు. కూకట్ పల్లి పోలీస్ అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన పేర్కొన్నారు.

## యాచారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో
# రాస్తారోకో నిరసన కార్యక్రమం

**కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి**
**సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య**



**యాచారం వెలుతురు ఫిబ్రవరి 12:**
యాచారం మండలం దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మెకు పిలుపులో భాగంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోయాచారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీర్యాలీ నిర్వహించి అనంతరం సాగర్ రహదారిపై రాస్తారోకో నిర్వహించి నిర సన తెలిపారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడా ల యాదయ్య మాట్లాడుతూ విరోచితంగా పోరాడి ప్రాణత్యాగాలతో సాధించుకున్న29కార్మిక చ ట్టాలను కేంద్రంలోని బిజెపి



ప్రభుత్వం రద్దుచేసి వాటిస్థానంలో4లేబర్ కోడ్ లను6సంవ త్సరాల క్రితం2019,2020 సంవత్సరాలలోతెచ్చికార్మిక సంఘాలు కార్మిక చట్టాలులేనిదేశంగామార్చా ల ని కార్మికులని నిరాయుధులను చేసి పెట్టుబడుదారులు పారిశ్రామి కవేతలు కార్పొరేట్లకు లాభా లు పెంచేందుకు2025 నవంబర్ 21న లేబర్ కోడ్స్అమల్లోకి నోటిఫికేషన్ జారీ చేసిందని విమ ర్శించారుకేంద్ర ప్రభుత్వంనాలుగు లేబర్ కోడ్ లవల్ల అమలుతో40కోట్ సంఘటితఅసంఘటిత కార్మికులువారి కుటుంబాలుచితికి పోయేలాచట్టాలను మారుస్తున్నదని బ్రిటిష్ ప్రభుత్వంతోపోరా డి సాధించుకున్నారు ట్రేడ్ యూనియన్ చట్టం1926 ప్రకారం యూనియన్లు ఏర్పాటు కార్మికుల హక్కుఆ సంఘటితమయ్యేహక్కునిరసనలు సమ్మెచేసే హక్కులపై ఉక్కుపాదం మోపుతున్నార ని విమర్శించారు ఉద్యోగభద్రత పట్ల యజమాన్యాలకున్న అన్నిబాధ్యతలనుతొలగించారని వి మర్శించారుహైర్ అండ్ ఫైర్ పద్ధతి తీసుకొచ్చిపర్మినెట్ ఉద్యోగాలకు మంగళంపాడారుకోర్ యా క్టివిటీ లో సైతంవిచ్చలవిడిగాకాంట్రాక్ట్ కార్మికులను నియమించుకోవడంచట్ట పరంచేశారు.ఫిక్స్ టర్మ్ ఉపాధిని శాశ్వతం చేసింది ఈ విధానవల్లపెట్టుబడిదారులకుఅనేక రేట్లులాభాలు పెంచేం దుకు అవకాశం కల్పిస్తుందని విమర్శించారు కార్మికులకు రిటన్స్ మెంట్ లేఆఫ్ లకు వందమంది కార్మికులు పనిచేసే పరిశ్రమ విజయంయజమాన్యం ప్రభుత్వంఅనుమతి తీసుకోవాలని నిబంధ ననుఎత్తివేసి 300 అమ్మలకు పెంచారు లేబర్ అధికారుల కోరలుపీకి ఫెసిలిటేటర్ గామార్చివా రినిమధ్యవర్తులుగా రాయబారాలు చేసే అనమాకులుగా నిర్ణయించారులేబర్ కోర్టులను రద్దుచే సి వాటి స్థానంలో పారిశ్రామిక ట్యూబ్యునల్ ఏర్పాటు చేయనున్నారని విమర్శించారు కనీస వే తనాలుబదులుగా ఫ్లోర్ లెవెల్ కనీస వేతనంఅమలు చేయనునట్టు లేబర్ కోడ్ లలో పేర్కొన్నా రు కనీస వేతనాలు నిర్ణయానికి ఇప్పటివరకుఉన్నడాక్టర్ అట్రాయిడ్ సిఫార్సులు1957 ఇండి యన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫార్సులు1992 నాటి లాప్టాకోస్ బ్రెట్ కేసుల్లో సుప్రీంకోర్టుఇచ్చిన తీ ర్పులకు తిలోదకాలిచ్చారుఈ కోడ్ లో కనీస వేతనం నిర్వచనమే లేదువేతనాలు ఎలా నిర్ణయి స్తారు చెప్పలేదు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నేషనల్ ఫ్లోర్ లెవెల్వేతనంరోజుకు 178 రూపాయలు నేలవేతనం 4628 రూపాయలకు తక్కువ కాకుండా ఏరాష్ట్రంలోఇవ్వ కూడదంటు న్నారు ఇదే అమలు అయితే ప్రస్తుతం కార్మికులు అదనంగా పొందే వేతనాల్లోభారీకోతలు తప్ప వని కార్మికులు జీవించడమే గాహనంగా మారునున్నది అని అన్నారుపని ఎన్నిఎన్నిగంటలు ఉం డాలో ఎప్పుడు విరామం ఉండాలో ఎంత స్ప్రెడ్ పవర్ టైమ్ ఉండాలో ప్రభుత్వమే నిర్ణయిస్తుం దని పేర్కొన్నారు మేడేస్ఫూర్తితో పోరాడి సాధించుకున్న 8 గంటలపనిదినం యొక్కపోరాటస్ఫూ ర్తిని నేటికీ కార్మిక వర్గానికి తెలియకుండాచేసే ప్రయత్నాలకు పునుకున్నారు మన రాష్ట్రం తోపా టుఇప్పటికే అనేక రాష్ట్రాల్లో పనిదినాన్ని10 గంటలకు స్ప్రెడ్ ఓవర్ టైంను12గంటలకు పెంచు తూ చట్టసవరణ చేశారని విమర్శించారు ఈలేబర్ కోడ్ లు ఈఎస్ఐ పిఎఫ్ గ్రాట్యుటీ పెన్షన్ మ రియు ప్రసుతి ప్రయోజనాలవంటి అన్ని ప్రయోజనాలను మింగేస్తున్నారని విమర్శించారు భవన ఇతర నిర్మాణ కార్మికులకు పని భద్రత పిఎఫ్ ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డు లో పేర్కొన్నపథకాలు ఎలా లభిస్తాయని అంశంలో లేబర్ కోర్సులో నిర్దిష్టమై న ప్రస్తావనే లేదని విమర్శించారుఅలాగే అంగ న్వాడి ఆశ మధ్యాహ్న భోజనంఐకెపి,వివోఏ ఆర్ పి ఉపాధిహామీ నేషనల్ హెల్త్ మిషన్ లాం టివి స్కీంలల్లో పనిచేస్తున్న వారిని కనీసం కార్మికులుగాకూడా గుర్తించడంలేదని విమర్శించారు అదే విధంగా మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సరైన బడ్జెట్ కేటాయించకుండా మహాత్మాగాంధీ పేరును తొలగించి వికాస్ జి రాంజీ పేరు పెట్టాలని ఆలోచనచాలా దుర్మార్గమైన ఆలోచన అని అన్నారు వెంటనే వికాస్ జి రాంజీ పేరును వెంటనే రద్దుచేసి మహాత్మాగాంధీ గ్రా మీణ ఉపాధిహామీపథకం పేరు తో కొనసాగించాలని ఆపథకానికి సరైన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారుకావున కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వెంటనే 4 లేబర్ కోడ్స్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో కార్మికులు కర్షకులు కలిసి దేశవ్యాప్తంగా ఉద్య మం చేస్తామని బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారుఈ కార్యక్రమంలో సిపిఎంపార్టీ మండల కార్య దర్శి ఆలంపల్లి నరసింహవ్యవసాయ కార్మికసంఘంజిల్లా అధ్యక్షులు పి అంజయ్య సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందునాయక్ డివైఎఫ్ఐ జిల్లాఉపాధ్యక్షులు అలంపల్లి జంగయ్య రైతు సంఘం మండలఅధ్యక్షులు తావునాయక్ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జం గయ్య ఎస్ఎఫ్ఐ మండలకార్యదర్శి విప్లవకుమార్ ధర్మానగూడెంమాజీ సర్పంచ్ భాషయ్య కొత్త పల్లి మాజీ ఉపసర్పంచ్ జగన్ ప్రజాసంఘాలనాయకులు పెరియా టి వెంకటయ్య బాలరాజు స త్యం కందుల శ్రీరాములు బర్ల మల్లేష్ రమేష్ సురేష్ సత్యనారాయణ జంగారెడ్డి వినోద్ కుమార్ ఆనంద్ బ ట్టు జంగయ్య వెంకట్ రెడ్డి సాయికుమార్ గణేష్ యూనియన్ల నాయకులు టి కవిత మైసమ్మ జయమ్మ అండాలు వసంత శోభారాణి లలిత అలివేలు యాదగిరిడివికె రమేష్ నరేం దర్ పద్మ నరేందర్ సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు కార్మికులుతదితరులుపాల్గొన్నారు

## నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు డిమాండ్‌తో
## బాలానగర్ లో కార్మిక బంద్ విజయవంతం




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 12 వెలుతురు:**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం బాలానగర్ పారిశ్రామిక ప్రాంతం కార్మికుల ఆందోళనతో మార్మోగింది. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపులో భాగంగా సిఐటీయు, ఎఐటీయూసీ తదితర సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. ఉదయం నుంచే పారిశ్రామిక ప్రాంతమంతా ఎర్రజెండాలతో కళకళలాడింది. వందలాది కార్మికులు ర్యాలీగా సాగుతూ “లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి”, “కార్మిక వ్యతిరేక విధానాలు రద్దు చేయాలి” అంటూ నినాదాలు చేశారు. బంద్ ప్రభావంతో అనేక ఫ్యాక్టరీలు, వర్క్‌షాపులు, గోదాములు మూతపడ్డాయి. ఉత్పత్తి కార్యకలాపాలు నిలిచిపోవడంతో పరిశ్రమల యాజమాన్యాలు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు సమాచారం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ నాయకులు సత్యం శ్రీరంగం, సిఐటీయు నాయకుడు ఐలాపురం రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక హక్కులపై ప్రత్యక్ష దాడిగా మారాయని ఆరోపించారు. పని గంటలు పెంపు, ఉద్యోగ భద్రత తగ్గింపు, కాంట్రాక్ట్ విధానం విస్తరణ వంటి అంశాల ద్వారా కార్మికులను అనిశ్చితిలోకి నెట్టే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. దేశ సంపద సృష్టిలో కార్మికుల పాత్ర కీలకమని, అయితే ప్రభుత్వ విధానాలు కార్పొరేట్ లాభాలకే మద్దతు ఇస్తున్నాయని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. హక్కుల పరిరక్షణ కోసం కార్మికులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ బంద్‌లో సిఐటీయు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, బాలానగర్ పారిశ్రామిక ప్రాంతానికి చెందిన వందలాది కార్మికులు పాల్గొన్నారు. ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతం చేస్తామని సంఘ నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో వెంకట్ నర్సయ్య, ఎం. శంకర్, ఏ. విజయ, చైతన్య, రమణ, నాగరాజు, సుదర్శన్ రెడ్డి, సప్పుడి భాస్కర్, నర్సింగ్ యాదవ్, అనిత, సబియా, పి. శంకర్, రాములు, రజియా తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను కలసి కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి...

**కూకట్ పల్లి ఫిబ్రవరి 12 వెలుతురు:**



వివేకానంద నగర్ డివిజన్ నుంచి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా టికెట్ ఇచ్చి కార్పొరేటర్ గా గెలిపించి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును మాజీ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి శాసనసభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాధవరం కృష్ణారావు కూడా పాల్గొన్నారు. ఈ భేటీలో పార్టీ నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. వివేకానంద నగర్ డివిజన్ అభివృద్ధికి గత ఐదేళ్ల కాలంలో సహకరించిన డివిజన్ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అందించిన సహకారం వల్లే అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యాయని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పని చేస్తానని, ప్రజా సేవలో ఎప్పుడూ ముందుంటానని ఆమె స్పష్టం చేశారు.

# నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికులకు ఉరితాళ్లు

**- కేంద్ర నిర్ణయం వెనక్కి తీసుకోకపోతే దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మె హెచ్చరిక**
**: డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 12 వెలుతురు:**
దశాబ్దాల పాటు పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేవలం నాలుగు లేబర్ కోడ్‌లుగా మారుస్తూ కార్మికుల హక్కులను హరించే చర్యలకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతోందని టీపీసీసీ అధికార ప్రతినిధి, పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం తీవ్రంగా విమర్శించారు. ఈ నూతన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపుతో దేశవ్యాప్తంగా నిర్వహించిన అఖిల భారత సార్వత్రిక సమ్మెలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో జరిగిన ధర్నాలో ఆయన పాల్గొని కాంగ్రెస్ పార్టీ తరపున మద్దతు ప్రకటించారు. ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, ఏఐటీయూసీ, హెచ్‌ఎంఎస్, టీయూసీఐ, టీఎన్‌టీయూసీ, బీఆర్‌టీయూ, ఏఐయుటీయూసీ తదితర కార్మిక సంఘాలు, అలాగే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లేబర్ సెల్ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలుస్తున్న కార్మిక వర్గాన్ని అణిచివేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఆరోపించారు. పరిశ్రమల్లో యూనియన్ వ్యవస్థను బలహీనపరుస్తూ, పెట్టుబడిదారులకు అనుకూలంగా నూతన లేబర్ కోడ్‌లు రూపొందించారని విమర్శించారు. 2025 డిసెంబర్ శీతాకాల సమావేశాల్లో ఈ కోడ్‌లను నోటిఫై చేయడం ద్వారా అమలు దిశగా అడుగులు వేసిందని పేర్కొన్నారు. ఈ చట్టాల అమలుతో ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, యూనియన్ హక్కులు దెబ్బతింటాయని, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు కార్మికులు సిద్ధమవుతారని హెచ్చరించారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయడంతో పాటు, వేతనాల్లో సమానత్వం కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఎల్ఐసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటు భాగస్వామ్యాన్ని నిలిపివేయాలని, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసనలో కార్మిక సంఘాల ప్రతినిధులతో పాటు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో వెంకట్ నర్సయ్య, ఎం. శంకర్, ఏ. విజయ, చైతన్య, రాజశేఖర్ ఐలాపురం, తూము వేణు, రమణ, నాగరాజు, సుదర్శన్ రెడ్డి, సప్పుడి భాస్కర్, నరసింహ యాదవ్, తూము మనోజ్, తూము రజినీకాంత్, జ్యోతి, జోజమ్మ, అనిత, సబియా, పి. శంకర్, రాములు, రజియా, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నేత, సర్పంచ్ సొల్లు అజయ్ వర్మను పరామర్శించిన కేంద్రమంత్రి బండి...



**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 12:**
మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కరీంనగర్ జిల్లా పరిషత్ వద్ద పోలీసులు జరిపిన లాఠీఛార్జిలో తీవ్రంగా గాయపడి న బిజెపి నేత, సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ ను కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పరామర్శించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ నేతలు 58 డివిజన్ లో దొంగ ఓట్లు వేయిస్తున్నారనే సమాచారం మేరకు కరీంనగర్ జిల్లా పరిషత్ పోలింగ్ కేంద్రానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లిన నేపథ్యంలో పోలీసులు జరిపిన విచక్షణ రహిత లాఠీ చార్జ్‌లో బిజెపి రాష్ట్ర నాయకులు, గునుకుల కొండాపూర్ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ మోచేయి, కాలు కు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాలపాలై కరీంనగర్లోని కార్తికేయ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న అజయ్ వర్మను కేంద్ర మంత్రి బండి సంజయ్ పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ వైద్యులతో మాట్లాడి అజయ్ వర్మ కు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

# 2026 ఆర్థిక అక్షరాస్యత దినోత్సవం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఫిబ్రవరి 12**
ఆర్ బి ఐ ఫిబ్రవరి 9 నుండి ఫిబ్రవరి 13 వరకు కే వై సి సురక్షితమైన బ్యాంకింగ్‌కు మీ మొదటి అడుగు" అనే థీమ్‌తో 2026 ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ థీమ్‌కు అనుగుణంగా, ఎఫ్ ఎల్ డబ్ల్యూ 2026 దృష్టి మీ కస్టమర్‌ను తెలుసుకోండి (కే వై సి) అవసరాలు, సెంట్రల్ కే వై సి రిజిస్ట్రీ (సి కె వై సి), నవీకరించబడిన కే వై సి ని నిర్వహించడం యొక్క ప్రాముఖ్యత, ఖాతా పరిశుభ్రత మరియు క్రమశిక్షణ మరియు కే వై సి సంబంధిత మోసాలు మరియు ఖాతాల దుర్వినియోగం, డబ్బు మ్యూలింగ్‌తో సహా జాగ్రత్త గురించి ప్రజలకు అవగాహన పెంచడంపై ఉంటుంది. దీనికి సంబంధించి మేము దోమకొండ పట్టణంలో కే వై సి, రెక్కీ నీ నవీకరించమని నినాదాలు చేస్తూ వాక్‌టన్ నిర్వహించాము. ఈ వాక్‌టన్‌లో శ్రీ. జె. చంద్రశేఖర్ ఎల్ డి ఎం దోమకొండ సర్పంచి ఐరేని నర్సయ్య ,దోమకొండ ఎం పి ఓ రవికుమార్, దోమకొండ మాజీ జడ్పీటీసీ తీగల తిర్మల్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మధు, మేనేజర్ ఎన్ డి సి సి బి.మేనేజర్ కెనరా బ్యాంక్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి వేడుకల కోసం సమీక్ష సమావేశం...

***సమావేశానికి హాజరైన పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్***



**బీరంగూడ వెలుతురు ఫిబ్రవరి 12:**
బీరంగూడ డివిజన్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి కోసం నిర్వహించబోయే మహా జాతర ఏర్పాట్లపై గురువారం ఆలయ ఆవరణలో నిర్వహించిన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే తో పాటు సమావేశంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహగౌడ్ పాల్గొన్నారు. .ఈ సమావేశంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, తహసిల్దార్ వెంకటేష్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, సిఐ నరేష్, ఆలయ ఈవో శశిధర్, ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించిన యువనాయకులు

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 12:**



అకాల మరణం చెందిన రాధారపు లక్ష్మమ్మ పార్థివదేహానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ఈకార్యక్రమం లో,వార్డ్ మెంబెర్ రేపాక పారిజాత యాదయ్య, యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్, కాటపల్లి యాదయ్య, మందడి విధ్యాసాగర్ రెడ్డి ,రాస వెంకటేశం,ఈర్లపల్లి మల్లయ్య,రవ్వ నర్సింహా, బొల్ల నాగరాజు, గోళ్లేపల్లి యాదయ్య,గర్దాస్ కరుణాకర్, గర్దాస్ వెంకటేశం, గర్దాస్ మహేష్, బోనగిరి మధు, వెలిమినేటి నరేష్, బోనగిరి వెంకటేష్, సింగణబోయిన దినేష్, ఆంజనేయులు,నీరుడు నరేష్, జిట్టబోయిన వెంకటేష్, గర్దాస్ శ్రీకాంత్, కొమ్మగోని సంజీవ, మల్లం శ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూ పిలుపుతో జహీరాబాద్ లో పరిశ్రమల బంద్

**- లేబర్ కోడ్ల రద్దుకై కార్మికుల డిమాండ్...**

**- రాస్తారోకోలో నాయకుల అరెస్ట్...**







**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 12:**
దేశవ్యాప్తంగా నిర్వహించిన సమ్మెలో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు భారీ నిరసన కార్యక్రమాలు చేపట్టారు. సమ్మె ప్రభావంతో పలు పరిశ్రమలు బంద్ అయ్యాయి. కార్మికులు భారీ బైక్ ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించి, అనంతరం రాస్తారోకో చేపట్టారు. రాస్తారోకోలో పాల్గొన్న పలువురు నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముందుగా సీడీసీ కార్యాలయం ఎదుట నిర్వహించిన సభలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లతో కార్మికుల హక్కులను హరించారని, హైర్ అండ్ ఫైర్ విధానంతో శ్రమ దోపిడీకి చట్టబద్ధత కల్పిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటివరకు అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చారని ఆరోపించారు.
లేబర్ కోడ్ల ద్వారా వేతనాల నిర్ణయంలో ఉన్న త్రైపాక్షిక విధానాన్ని రద్దు చేసి 'ఒకే దేశం ఒకే వేతనం' పేరుతో రోజుకు రూ.178 కనీస వేతనం నిర్ణయించడం వల్ల కార్మికుల ఆదాయం తగ్గే పరిస్థితి ఏర్పడిందన్నారు. పని గంటలను 8 నుంచి 12 గంటలకు పెంచడం, ఓవర్‌టైంకు తగిన పారితోషికం లేకపోవడం కార్మికులకు అన్యాయమన్నారు. ట్రేడ్ యూనియన్ నమోదు నిబంధనలను కఠినతరం చేసి కార్మికుల సంఘటిత శక్తిని దెబ్బతీస్తున్నారని విమర్శించారు.
పరిశ్రమల లేఆఫ్, లాకౌట్, మూసివేత నిబంధనలను సడలించి యజమానులకు అనుకూలంగా మార్చారని, ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్ వంటి హక్కులను కాంట్రాక్ట్ కార్మికుల నుంచి క్రమంగా తొలగించే ప్రయత్నం జరుగుతోందన్నారు. అనేక రాష్ట్రాల్లో ఉన్న కార్మిక సంక్షేమ బోర్డులను రద్దు చేసి కార్మికుల విద్య, వైద్యం, వివాహ, ప్రసూతి సహాయాలను నిలిపివేయాలని కుట్ర జరుగుతోందని ఆరోపించారు.
కనీస వేతనం నెలకు రూ.26 వేలుగా నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకోవడానికి కార్మికులంతా ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్‌తో పాటు వివిధ యూనియన్ల నాయకులు నరేష్, మహేశ్వర్, నర్సయ్య, శశికళ, గౌరమ్మ, నాగమణి, సందీప్ రెడ్డి, వహాబొద్దీన్, నందమ్మ, అంజమ్మ, యశోద, ఎల్లప్ప, నారాయణ, ఆనంద్, స్వరూప, వంశీ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు EHS పథకం అమలు కోసం విధివిధానాల ఖరారు ...

**బషీర్ బాగ్ వెలుతురు 12 ఫిబ్రవరి :**
ఉద్యోగుల జేఏసీ చీఫ్ సెక్రటరి తో హైదరాబాద్‌లో ఈ రోజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారి అధ్యక్షతన ఉద్యోగుల ఆరోగ్య భద్రత పథకం ఎంప్లాయిస్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ అమలు అంశంపై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సెంట్రల్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ పథకం అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాన కార్యదర్శి గారు తెలిపారు. ఆ కమిటీలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల నుండి ఆరుగురు సభ్యులు, పెన్షనర్ల నుండి ఇద్దరు సభ్యులు ఉంటారు. అదనంగా, ప్రభుత్వ ఉద్యోగులలో ఒకరిని సీఈఓగా రాష్ట్ర ప్రభుత్వం నియమించనుంది. ఉద్యోగులు మరియు పెన్షనర్ల నుండి బేసిక్ పే లో 1.5% మొత్తాన్ని కంట్రిబ్యూషన్‌గా తీసుకోవాలని ఆమొత్తానికి సమానంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వంతు వాటాగా నిధులు జమ చేస్తుందని తెలిపారు . నగదు రహిత (ఝుంప్త్రశ్రీవంం) వైద్య సేవల



కోసం అర్హత కలిగిన 515 ఆసుపత్రులను ప్రస్తుతానికి గుర్తించడం జరిగిందని,పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని నిర్ణయించబడింది. ప్రస్తుతం పోలీస్ శాఖకు ఆరోగ్య భద్రత స్కీం కింద, ఎక్సైజ్ శాఖకు సహాయత స్కీం కింద ఆరోగ్య పథకాలు అమలులో ఉన్నాయని, భవిష్యత్తులో ఆ శాఖల ఉద్యోగులను కూడా జుుూ పథకంలో చేర్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలిపారు. అవసరమైన విధి విధానాలను 15 రోజులలోగా సిద్ధం చేసి, 45 రోజులలోగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఈ పథకాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు ప్రధాన కార్యదర్శి గారు వెల్లడించారు. ఈ సమావేశంలో చీఫ్ సెక్రటరి రామకృష్ణ రావు , దీవీణ ఎక్కా , స్పెషల్ సీఎస్ (సాధారణ పరిపాలన ), క్రిస్టినా జె చోంగ్తు , ప్రిన్సిపల్ సెక్రటరీ ( మెడికల్ & హెల్త్), సీవీ. ఆనంద్ చీఫ్ సెక్రటరీ, అజయ్ కుమార్, ఛైర్మెన్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ పాల్గొన్నారు . తెలంగాణ గెజిటెడ్ అధికారుల సెంట్రల్ అసోసియేషన్ ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఉద్యోగులు మరియు పెన్షనర్లకు సమగ్ర ఆరోగ్య భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు కృతజ్ఞతలు చెప్పారు పాల్గొన్నవారు మారం జగదీశ్వర్, ఛైర్మన్ ఏలూరి శ్రీనివాసరావు, సెక్రటరీ జనరల్ చావ రవి, దామోదర్ రెడ్డి, వంగ రవీందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి - పెన్షనర్లు, ముజీబ్ హుస్సేన్, బి. శ్యామ్, దాస్య నాయక్, రమేష్, లక్ష్మయ్య, అబ్దుల్లా, ఉమాదేవి.

# మంచాలలో దేశవ్యాప్త సమ్మె కార్యక్రమంలో భాగంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి భారీర్యాలీ

**- కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి**

**- సిపిఎం పార్టీ మంచాల మండలం కార్యదర్శి రావుల జంగయ్య**



**మంచాల వెలుతురు ఫిబ్రవరి 12:**
మంచాల మండలం కేంద్రంలో సిపిఎంపార్టీ ఆధ్వర్యంలోకేంద్ర ప్రభుత్వంఅనుసరిస్తున్న ఆర్థిక పారిశ్రామిక విధానాల వల్ల ప్రజలు కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని విద్యుత్ సవరణ చట్టం2025నుఉప సహకరించు కోవాలని తదితర డిమాండ్ పైనా ఈదేశవ్యాప్త స్వా ర్వాతిక సమ్మెలో భాగంగా మంచాల ఎంపీడీవో ఆఫీసు నుంచి మంచాల బస్ స్టాప్ వరకుర్యాలీ అనంతరం సభను ఏర్పాటు చేశారు ఈకార్యక్రమంలో కేంద్రరాష్ట్రప్రభుత్వాలు అనుసరి స్తున్న కా ర్మికవ్యతిరేక విధానాలపైన పోరాటం చేయడానికి కార్మికులంతా ఐక్యత కావాలని కోరారుఈ కా ర్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లాఉపాధ్యక్షులుడి జగదీష్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గ్యార పాండు ప్రజా సంఘాలనాయకులు రైతు సంఘంజిల్లా నాయకులు శ్రీనివాసరెడ్డి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రావులజంగయ్య సిపిఎంపార్టీ మండల కమిటీ సభ్యులు శ్యాంసుందర్ మహిళా సంఘం మండల నాయకురాలు చెన్నారెడ్డిగూడ.సర్పంచ్ పగడాలవిజయ కేవీపీఎస్ జి ల్లా ప్రధానకార్యదర్శి ప్రకాష్ ఎస్ఎఫ్ఐ జిల్లాకార్యదర్శిశంకర్ గ్రామ పంచాయతీ మండలఅధ్యక్ష కా ర్యదర్శులుదూసరి భాస్కర్ జాపాలజంగయ్య మధ్యాహ్న భోజనం కార్మికులు ఆశా వర్కర్లుఅంగ న్వాడి టీచర్ ఆయాన్లు గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధికి అధికారులు సర్పంచ్ లతో సమన్వయం చేసుకుని అభివృద్ధి చేసుకోవాలి

**- మండలంలోని ప్రతి గ్రామంలో త్రాగునీరు పారిశుధ్యం విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలి**

**- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**అబ్దుల్లాపూర్ మెట్ వెలుతురు ఫిబ్రవరి 12:**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలం పరిధిలోని వివిధ గ్రామాలసర్పంచ్ లుపంచాయితీ కార్యదర్శులు రెవెన్యూ అధికారులు సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష ని ర్వహించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డిఈసందర్భంగా మాట్లాడుతూప్రతి గ్రా మంలో ప్రజలకు సమస్యలు లేకుండా చూడాలని కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారుప్రతి గ్రామానికి రాజకీయాలకు అతీతంగా నిధులు మంజూరు చేస్తున్నట్ల తెలిపారు అధికారులు స ర్పంచ్ లను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారుత్వరలో మరిన్ని ఇం దిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు.వచ్చే వేసవి కాలందృష్ట్యా ప్రజలకు త్రాగునీటి సరఫ రాలో ఇబ్బందులురాకుండా చూడాలని అధికారులను ఆదేశించారురైతులకు అవసరమైన ఎ రువులుఅందించాలనినాణ్యమైన విద్యుత్ అందించాలని సూచించారుప్రతి గ్రామంలోపారి శుధ్యం పైప్రత్యేక దృష్టిపెట్టి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈకార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు మా జీప్రజా ప్రతినిధులు వివిధశాఖల అధికారులుతదితరులు పాల్గొన్నారు



## ఇంద్ర పాలనగరం గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరం కార్యక్రమం.




**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 12:**
గ్రామం ఇంద్రపాలనగర కామినేని ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతి ఆవరణలో నిర్వహించిన ఉచిత దంత వైద్యశిబిరాని ప్రారంభించిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ఈకార్యక్రమంలో కామినేని వైద్య బృందం,రేపాక యాదయ్య, యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్ ,కాటపల్లి యాదయ్య, మందడి విధ్యాసాగర్ రెడ్డి గారు, రాస వెంకటేశం,ఈర్లపల్లి మల్లయ్య,రవ్వ నర్సింహా, బొల్ల నాగరాజు,గోళ్లేపల్లి యాదయ్య,గర్దాస్ కరుణాకర్, గర్దాస్ వెంకటేశం, గర్దాస్ మహేష్,బోనగిరి మధు, వెలిమినేటి నరేష్, బోనగిరి వెంకటేష్, సింగణబోయిన దినేష్, ఆంజనేయులు,నీరుడు నరేష్, జిట్టబోయిన వెంకటేష్, గర్దాస్ శ్రీకాంత్, కొమ్మగోని సంజీవ, మల్లం శ్రీరాములు, గునిగంటి రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## జీవనోపాది నిర్వహణపై మహిళలకు అవగాహన సదస్సు



**మోత్కూర్, ఫిబ్రవరి 12,(వెలుతురు న్యూస్ ):**
మహిళలకు జీవనోపాదుల నిర్వహణపై మండల పరిషత్ కార్యాలయంలో మోత్కూరు, అడ్డగుడూరు గుండాల, ఆత్మకూర్ మండల ఏపిఎంలకు,సీసీలకు,వివో ఏలకు,సీఆర్పీలకు స్టార్ట్ అప్ విలేజ్ ఎంటర్ ప్లేన్యూర్ షిప్ ప్రోగ్రాం పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సేర్ఫ్ ఎస్ పిఎం ఉమాపతి,ఏపీడి జంగారెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో మహిళలు నిర్వహిస్తున్న వ్యాపారాల విస్తరణ కోసం,కొత్త వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవడం కోసం, అవగాహన కల్పించారు. వ్యాపార నిర్వహణ అభివృద్ధి కోసం సంఘములో ,సంఘ బంధంలో తీర్మానాలు చేయించి కావాల్సిన ఋణ సదుపాయ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శివరామకృష్ణ,ఎస్బిఐ మేనేజర్ కిరణ్,కెనరా బ్యాంక్ మేనేజర్ అశోక్, ఏపీఎంలు కేపీ రాజు, పకీరయ్య, నరసింహ,వెంకటేశ్వర్లు, కళావతి జిల్లా సమైక్య అధ్యక్ష కార్యదర్శులు రేణుక, పల్లవి, స్వాప్ అధ్యక్షులు శైలజ,అడ్డగూడూర్ అధ్యక్షులు లక్ష్మి,నాలుగు మండలాల సీసీలు, వివో ఏలు,సీఆర్పీలు పాల్గొన్నారు.

## సింగరేణి సిఎండిగా బుద్ధప్రకాశ్ బాధ్యతలు



**హైదరాబాద్,ఫిబ్రవరి12 వెలుతురు:** సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీగా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో అధికారిక బాధ్యతలు స్వీకరించారు. 2002 బ్యాచ్ తెలంగాణ కేడర్‌కు చెందిన బుద్ధ ప్రకాష్ గతంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు ప్రభుత్వ కార్యదర్శిగా పనిచేశారు. రవాణా, భూమి రికార్డులు , సామాజిక సంక్షేమంలో విస్తృత అనుభవం ఆయనకు ఉంది. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపుల కమిషనర్ , ఇన్‌స్పెక్టర్ జనరల్, సర్వే సెటిల్మెంట్లు అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ , భూభారతి ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు.

## పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తం

- అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలి
- ముందు జాగ్రత్త చర్యలపై అధికారులతో సిఎస్ సమీక్ష



**హైదరాబాద్,ఫిబ్రవరి12 వెలుతురు:** భారీ పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణకు, కార్మికుల భద్రతకు ప్రభుత్వ యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు ఉన్నతాధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు, చర్యలపై స్పష్టమైన ఒక మాన్యువల్ ను సిద్ధం చేయాలని సి.ఎస్ ఆదేశించారు. గురువారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సిగాచి ఇండస్ట్రీస్‌లో జరిగిన దుర్ఘటన పై ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను సంబంధిత అధికారులతో సి.ఎస్ సమీక్షించారు. ఈ ప్రమాదంలో మరణించిన కార్మికుల, బాధిత కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లింపులు, కోర్టు కేసుల పురోగతిపై సంబంధిత విభాగాల ఉన్నతాధి కారులతో సి.ఎస్ సమీక్ష చేశారు. ఈసందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా భారీ, మధ్యతర, చిన్నతరహా పరిశ్రమలలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలలో వివిధ విభాగాలు సమన్వయంతో తనిఖీలు నిర్వహించుకోవడానికి జాయింట్ ఇన్స్పెక్షన్ టీమ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణకు రెగ్యులర్ మానిటరింగ్ ఉండే విధంగా అధికారులతో తనిఖీ నిర్వహించాలని అన్నారు. జిల్లా స్థాయిలో రెవెన్యూ, పోలీస్, పరిశ్రమలు, కార్మిక, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, కాలుష్య నియంత్రణ మండలి శాఖల అధికారులతో కూడిన తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి ఆ వివరాలను ఆన్ లైన్ లో పొందుపరిస్తే అన్ని విభాగాల అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని సి.ఎస్ అన్నారు. పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు, భద్రతా ఆడిట్, అలాగే కార్మికుల భద్రతకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని సి.ఎస్ సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సంజయ్ కుమార్, దాన కిషోర్, ÷ర్ సర్వీస్స్ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్, సంగారెడ్డి కలెక్టర్ ప్రవీణ్య, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఈఅఆం) కమిషనర్ శశాంక, కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ రవి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## 15న సంత్ సేవాలాల్ జయంతి

- బంజారా భవన్‌లో కార్యక్రమాలు



**హైదరాబాద్,ఫిబ్రవరి12 వెలుతురు:** ఈ నెల 15 వ తేదీ ఉదయం 11.00 గంటలకు హైదరాబాద్లో ఉన్న బంజారాహిల్స్ లోని సేవాలాల్ బంజారా భవన్లో లంబాడీ గిరిజనుల సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి ఘనంగాజరుగనుంది. ఈ జయంతి ఉత్సవాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, రాష్ట్రానికి చెందిన అందరు గిరిజన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక కార్పొరేటర్ తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని గిరిజన సంక్షేమ శాఖామాత్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా లంబాడీ గిరిజన సాంప్రదాయ పద్ధతి ప్రకారం సంత్ సేవాలాల్ ఆరాధన కార్యక్రమాలు, గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ 2024 నాటి సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొని గౌ. ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారు అప్పటి వరకు వేడుకలకు ఖర్చు పెడుతున్న రూ. కోటిని రూ. రెండు కోట్లుగా రెట్టింపు చేయడమే కాకుండా బంజారా ఉద్యోగులకు ఉత్సవాలు జరుపుకోవడానికి వీలుగా ఫిబ్రవరి 15 నాడు స్పెషల్ లీవ్ శాంక్షన్ చేశారని గుర్తు చేశారు. ఈ నెల 15 నుంచి 21 వరకు అన్ని జిల్లాలలోని అన్ని ఎమ్మెల్యే నియోజకవర్గాలలో జరుగనున్న సేవాలాల్ జయంతి ఉత్సవాల నిర్వహణకై రాష్ట్ర ప్రభుత్వం రూ. రెండు కోట్లు మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజలు, ప్రజా ప్రతినిధులు, మీడియా మిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతూ అందరికీ ఆహ్వానం పలికారు.

## పంచాయితీలకు మరో రూ.387 కోట్లు విడుదల

- ఫలించిన మంత్రి సీతక్క వినతి



**హైదరాబాద్,ఫిబ్రవరి12 వెలుతురు:** గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం కింద రూ.387 కోట్లని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. మొదటి విడతగా ఇప్పటికే రూ. 259.36 కోట్లు విడుదలైన విషయం తెలిసిందే. తాజా విడతతో కలిపి మొత్తం నిధులు రూ. 646.36 కోట్లు విడుదలయ్యాయి. తెలంగాణకు 15వ ఆర్థిక సంఘం కింద సుమారు రూ. 3,000 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తి చేసి, కేంద్రం కోరిన సమాచారాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ సమర్పించింది. ఇందుకు అనుగుణంగా విడతలవారీగా కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఇంకా సుమారు రూ. 2,400 కోట్లు విడుదల కావాల్సి ఉంది. గ్రామాల అభివృద్ధి కోసం పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని కేంద్రానికి తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు.

## దేశ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్న మోడీ

**- రామన్నపేటలో సార్వత్రిక సమ్మె విజయవంతం**




**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 12** దేశ భవిష్యత్తున అమెరికా ,ఆదాని, అంబానీకి తాకట్టు పెడుతూ కార్మిక,కర్షకుల భవితవ్యాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ విధానాలను కార్మిక లోకమంతా ఎండగట్టాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగె సోములు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అవాళంభించే ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా రామన్నపేట మండల కేంద్రంలో సిఐటియు ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమ్మె విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా అనేక రంగాల కార్మికులు సమ్మెలో పాల్గొని అనంతరం భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12: సంవత్సరాలు గడుస్తున్న తరుణంలో కార్పొరేట్లకు విదేశీ పెట్టుబడులకు తివాలు పరుస్తూ కార్మిక వర్గాన్ని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. ఎండ్లకిండ్లుగా స్కీమ్ వర్కర్లు వెట్టిచాకిరి చేస్తున్న ఎటూ కానీ జీతాలతో కాలం ఎల్లదీస్తున్నారన్నారు. ఏప్టిన్ ఫైల్ బహిర్గతం అవుతుందనే భయంతో మోడీ అమెరికాతో రహస్య వాణిజ్య ఒప్పందం పెట్టుకున్నాడని ఈ ఒప్పందంతో దేశీయ వ్యవసాయ రంగం నిర్వీర్యం అవుతుందని అన్నారు. పోరాడి సాధించుకున్న లేబర్ చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోట్లు గా మార్చి కార్మికుల శ్రమను దోచుకుంటుందని విమర్శించారు. ఉపాధిహామీ చట్టాన్ని తుంగలో తొక్కి విబీజీరామ్ జి పేరుతో కొత్త నాటకం ఆడుతుందని అన్నారు. మోడీ ప్రభుత్వం అలంబించే ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ప్రజలంతా రోడ్ల మీదకు వచ్చి సార్వత్రిక సమ్మెలో స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని ప్రభుత్వం వెనక్కి తగ్గకుండా పోరాటాలు ఉధృతం అవుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము, ఐలు జిల్లా కార్యదర్శి మామిడి వెంకట్ రెడ్డి, ఎంపీ ఆర్డీ జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్, వ్యాకాస జిల్లా నాయకులు బలుగూరి అంజయ్య, అంగన్వాడి వర్కర్స్ మండల అధ్యక్షురాలు గురుకు లలిత, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కందుల హనుమంతు, రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్, కేజీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు, సిఐటియు నాయకులు గాదె కృష్ణ,గాదె ఎల్లయ్య, మునికుంట్ల లెనిన్, బుడ్డా ప్రసాద్, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష,కార్యదర్శులు శానగొండ రాము, మెట్టు శ్రవణ్ కుమార్, మెట్టు శ్రవణ్ కుమార్, గుండాల ప్రసాద్, గోగు లింగస్వామి, మొటే అంజయ్య, చిట్టి మల్ల శేఖర్, మేడి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక చట్టాలను రద్దు చెయ్యాలి

**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి**



**మోత్కూర్, ఫిబ్రవరి 12,(వెలుతురు న్యూస్):** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. కేంద్రం తెచ్చిన కొత్త చట్టాలను రద్దు చెయ్యాలని, నిరంకుశ పాలనను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం రోజున మోత్కూర్ పట్టణం అంబేద్కర్ చౌరాస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు, నిరంకుశ పాలనను నిరషిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని, ఈ సమ్మె కేవలం కార్మిక సంఘాల హక్కులకు సబందించినది మాత్రమే కాదని, దేశ ప్రజలందరు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారాల కోసం జరుగుతుందని అన్నారు. రైతాంగం పండించే పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా కొత్త విత్తనచట్టం, నూతన విద్యుత్ బిల్లు చట్టం సవరణ తేవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ వ్యవసాయ కార్మికుల పనిహక్కును కాలరాస్తుందని, ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు విఫలమైయ్యాయని విమర్శించారు. మహిళలపై రోజు రోజుకు హత్యలు అత్యాచారాలు జరుగుతున్నాయని, మనువాద బ్రహ్మనీయ బావజాలంతో దళితులపై దాడులు, ప్రభుత్వ రంగం ఎప్పుడు ప్రైవేటు పరం అవుతుందో నని ప్రభుత్వఉద్యోగులు, సమస్త రంగాలలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే కార్మిక కర్షక, రైతు వ్యవసాయ కూలీలకు నష్టం కలిగించే చట్టాలను వెనక్కితీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రాచకొండ రాములమ్మ, సీఐటీయూ మండల నాయకులు మెంట ఎల్లయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ౦ని శ్రీను, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కూరెళ్ళ నరసింహ,కందుకూరి నర్సింహ్, గుండు లక్ష్మి, డప్పు లింగమ్మ, పందుల రాములు, నల్ల అండాలు, కూరేళ్ళ అనూష, అరవింద్, కూరేళ్ళ అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి పార్టీ పెట్టడం పక్కా

- ఉద్యమకారులకు అన్యాయం జరిగింది
- ఊహించిన దానికి భిన్నంగా నిర్ణయాలు
- అందుకే మళ్లీ పోరాటం చేయాల్సి వస్తోంది
- కోదండరామ్ లాంటి వారు ఆలోచన చేయాలి
- తన పక్కన పైరవీకారులు లేరన్న కవిత



**హైదరాబాద్,ఫిబ్రవరి12 వెలుతురు:** తాను కచ్చితంగా రాజకీయ పార్టీని స్థాపిస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ పేరుతోనే పార్టీ ఉంటుందని పేర్కొన్నారు. జాగృతి రాజకీయ శక్తిగా మారుతుందని తెలిపారు. స్వీయ అస్థిత్వం, ఉద్యమ ఆకాంక్షలు, తెలంగాణ వాదాన్ని నిలబెట్టుకోవడం కోసమే రాజకీయ పార్టీని స్థాపిస్తున్నట్లు పేర్కొన్నారు. తమ పార్టీ ఫక్తు రాజకీయ పార్టీగా ఉండదని కుండబద్దలు కొట్టారు. రాజకీయ పార్టీ స్థాపిస్తానంటే.. తనపై దాడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన పక్కన పైరవీకారులు లేరని.. ఎప్పుడూ ఉద్యమకారులే ఉన్నారని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు కవిత. గురువారం నాడు బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కల్యాణమండపంలో జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ జరిగింది. ఈ సభలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. ఉద్యమకారులను పట్టించుకోలేదు కాబట్టే ఆ పెద్ద మనిషి అధికారం కోల్పోయారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని పరోక్షంగా విమర్శించారు. గత పాలకులు అహంకారం ఎక్కువై ఓడిపోయారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై విమర్శలు సంధించారు. కేసీఆర్ హయాంలో అసెంబ్లీ ముందు ఉద్యమకారుడు ఆత్మాహుతి చేసుకుని చనిపోయాడన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని సైతం ఉద్యమకారులు బంగ్లా నుంచి బయటకు గుంజుతారని జోస్యం చెప్పారు. తెలంగాణ వచ్చిన తర్వాత 63 సీట్లతో అధికారం ఇస్తే.. అన్ని పార్టీలను విలీనం చేసుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీపై ఆమె నిప్పులు చెరిగారు. ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలో ప్రజాస్వామ్య విలువలు కాల రాయబడ్డాయన్నారు. ఇందిరా పార్క్ వద్ద ధర్నా చౌక్ ఎత్తేశారని.. సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తే అరెస్టులు చేశారంటూ కవిత ఆందోళన వ్యక్తం చేశారు. అప్పట్లో ఎవర్ని గెలిపించినా.. బీఆర్ఎస్ పార్టీలోకే వెళ్తారన్న పరిస్థితి వచ్చిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత.. చిన్న వారికి లాభం జరగలేదని తెలిపారు. కానీ మెగా కృష్ణారెడ్డి మాత్రమే కుబేరుడు అయ్యాడంటూ వ్యంగ్యంగా అన్నారు. అలాగే ఉద్యమకారులకు న్యాయం చేసే బాధ్యత తీసుకోవాలంటూ ప్రొఫెసర్ కోదండరాంకు ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత సూచించారు. ప్రో.కోదండరాం, మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తదితరుల లాంటి వారి వల్లే సీఎం రేవంత్ రెడ్డిని ఉద్యమకారులు నమ్మారన్నారు. అయితే రెండేళ్లుగా ఎందుకు మాట్లాడటం లేదంటూ ప్రో.కోదండరాంను ఈ సందర్భంగా కవిత సూటిగా ప్రశ్నించారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ సంక్షేమ బోర్డు ప్రకటన చేయాలంటూ రేవంత్ ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఉద్యోగాల్లో 25 శాతం కోటాను ఉద్యమకారుల పిల్లలకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.మలిదశ తెలంగాణ ఉద్యమం మొదలైన ఆరేండ్ల తర్వాత కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి పెట్టారని మాజీ ఎమ్మెల్సీ కవిత అన్నారు. 1995లో వరంగల్ డిక్లరేషన్ తో మలిదశ తెలంగాణ ఉద్యమం మొదలైందని ఆమె చెప్పారు. స్వరాష్ట్ర ఉద్యమంలో మారోజు వీరన్న, గద్దర్ లాంటి వారు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ తెలంగాణ గడ్డపై విరామం లేకుండా ఒకదాని తర్వాత మరొక ఉద్యమం కొనసాగుతూనే వచ్చిందన్నారు. 2001లో కేసీఆర్ టీఆర్ఎస్ పెట్టారని, నిప్పుకణికలా మండుతున్న ఉద్యమాన్ని అగ్గిరాజేసిందని అన్నారు. 2014లో తెలంగాణ తెచ్చుకున్నంక ఉద్యమకారులకు దక్కుతదని అనుకున్నమో వారికి న్యాయం జరగలేదు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యమకారులకు సరైన న్యాయం జరగలేదని ఎక్కడైనా ఉద్యమకారులకు పదవులు దక్కితే వారు మిగతా వారిని పురుగులను చూసినట్లు చూశారని విమర్శించారు. 'తెలగాణ ఉద్యమ సమయంలో మనను కొట్టించారో వారు సార్ పక్కనే చేరిండ్రు.. కేశవరావు జాదవ్ చనిపోతే ఆయనకు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయా..? జయశంకర్ బొమ్మ కేబీఆర్ పార్కు వద్ద పెట్టాలని నాటి మున్సిపల్ మంత్రి కేటీఆర్ ను పదే పదే అడిగిన.. సుప్రీంకోర్టు తీర్పు అడ్డొచ్చింది.. ట్యాంకు బండ్ మీద పెడతామన్న పెట్టుకోలేక పోయినం.. అక్కడున్న ఆంధ్రోళ్ల విగ్రహాలు తీస్తరని అనుకున్నం... తీయకపోతివి.. కనీసం మనోళ్ల విగ్రహాలైన పేట్టకపోతివి.. ఆ బాధ వెంటాడుతూనే ఉన్నది. ఇప్పుడొచ్చినైన ఎవరి బొమ్మలు పెడుతుండో అర్థం కాని పరిస్థితి ఉంది. ఉద్యమానికి వ్యతిరేకంగా గన్ను పట్టుకొని తిరిగిన రేవంత్ రెడ్డిని గెలిపించుకున్నం.. ఆయనకు ఏం సోయి ఉంటది తెలంగాణ అంటే. రవీంద్ర భారతిలో గద్దర్, బిరదరాజు రామరాజు, సుద్దాల విగ్రహాలు ఉండాల్సింది... ఎవరి విగ్రహాలున్నాయి. చేతులో ఉన్నప్పుడు చేసుకోలేదు. ఇప్పుడు మన చేతులో పోరాటం తప్ప ఏమీ లేదు. ఇప్పుడు పోరాడితేనే ఉద్యమ కారులకు న్యాయం జరుగుతుంది.' అని కవిత అన్నారు. తెలంగాణలోని ప్రైవేట్ సంస్థల్లో స్తానికులకు 20 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్జడెట్ సమావేశాల్లో ఇందుకు సంబంధించిన బిల్లును పాస్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఇందుకోసం తెలంగాణ జాగృతి పోరాడుతుందని చెప్పారు. వందల, వేల సంఖ్యలో ఉద్యమకారులు ఈ రాష్ట్రంలో ఉన్నారని, ఇందుకోసం యాప్ లాంచ్ చేశామని అందులో వివరాలు నమోదు చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాబోయే బ్జడెట్లో నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. చేయకుంటే ఊరుకునేది లేదని సీఎం రేవంత్ రెడ్డిని కాదు ప్రొఫెసర్ కోదండరామ్ ను హెచ్చరిస్తున్నానన్నారు.

## దూరదర్శన్ తొలితరం న్యూస్ రీడర్ సరళా మహేశ్వరి కన్నుమూత



**హైదరాబాద్,ఫిబ్రవరి12( వెలుతురు) :** భారత టెలివిజన్ రంగంలో సుపరిచితమైన ముఖం, దూరదర్శన్ సీనియర్ న్యూస్ యాంకర్ సరళా మహేశ్వరి (71) కన్నుమూశారు. ఆమె మృతి పట్ల దూరదర్శన్ నేషనల్ చానల్ సోషల్ మీడియా వేదికగా తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. ఆమె సౌమ్యమైన స్వరం, స్పష్టమైన ఉచ్చారణ, వార్తలను హుందాగా అందించే తీరుతో భారతీయ వార్తా ప్రపంచంలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని నివాళి అర్పించింది. "దూరదర్శన్ కుటుంబం తరపున సరళా మహేశ్వరికి హృదయపూర్వక నివాళులు. ఆమె తన సరళత, హుందాతనంతో వీక్షకులలో చెరగని ముద్ర వేశారు" అని డీడీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. సరళాతో కలిసి పనిచేసిన సీనియర్ యాంకర్ షమ్మీ నారంగ్ కూడా ఆమె మృతిపై విచారం వ్యక్తం చేశారు. "సరళా సౌజన్యానికి, మర్యాదకు ప్రతిరూపం. అపారమైన భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తి" అని ఆయన పేర్కొన్నారు. ఆమె మృతితో టెలివిజన్ జర్నలిజంలో ఒక స్వర్ణయుగం ముగిసిందని మహిళా కాంగ్రెస్ అభివర్ణించింది. ఢిల్లీ యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేస్తున్న సమయంలో, 1976లో సరళా మహేశ్వరి దూరదర్శన్‌లో న్యూస్ అనౌన్సర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించారు. భారత టెలివిజన్ రంగంలో లైవ్‌లో వార్తలు చదివిన తొలితరం యాంకర్లలో ఆమె ఒకరు. 1984 వరకు డీడీలో పనిచేసి, ఆ తర్వాత యూకే వెళ్లి 1986 వరకు బీబీసీలో న్యూస్ రీడర్‌గా సేవలందించారు. 1988లో తిరిగి భారత్‌కు వచ్చి మళ్లీ దూరదర్శన్‌లో చేరారు. బ్లాక్ అండ్ వైట్, తొలితరం కలర్ టీవీల కాలంలో తన ప్రశాంతమైన, హుందా శైలితో ఆమె ప్రతి ఇంట్లోనూ సుపరిచితమైన, విశ్వసనీయమైన యాంకర్‌గా నిలిచారు.

## పోలీస్ పెట్రోలింగ్ కారు ఢీకొని యువతి మృతి

### - రెండేళ్ల తరవాత జాహ్నవికి భారీ పరిహారం



**కర్నూలు, ఫిబ్రవరి12( వెలుతురు):** అమెరికాలో ఓ బాధ్యత గల పోలీసు అధికారి నిర్లక్ష్యం వల్ల రోడ్డు ప్రమాదంలో మరణించిన కర్నూలు యువతి కందుల జాహ్నవి(23) అనే యువతి కుటుంబానికి న్యాయం జరిగింది. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీస్ అధికారిని విధులనుంచి తొలగించడంతో పాటు మృతురాలు కుటుంబానికి అక్కడి ప్రభుత్వం రూ.262 కోట్ల భారీ పరిహారాన్ని ఇవ్వనున్నట్లు ప్రకటించింది. కర్నూలు జిల్లాకు చెందిన జాహ్నవి పై చదువుల కోసం అమెరికా వెళ్లింది. 2023 జనవరిలో సియాటెల్ నగరంలో రోడ్డు దాటుతున్న జాహ్నవిని పోలీస్ పెట్రోలింగ్ కారు ఢీకొట్టిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో జాహ్నవి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ప్రమాదానికి కారణమైన డేనియల్ అడరర్ అనే పోలీసు అధికారి కనీసం బాధ్యతగా ప్రవర్తించక పోగా ఎగతాలిగా మాట్లాడారు. ఆమె చనిపోయింది, ఆమె చాలా మాములు మనిషి, 11 వేల డాలర్లు ఇస్తే సరిపోతుంది హహహ ' అంటూ ఎగతాలిగా మాట్లాడాడు. కారుతో ఢీకొట్టి కనీసం పాశ్చాతాపం లేకండా వెకిలిగా ప్రవర్తించిన అధికారిపై సియాటెల్ నగర యంత్రాంగ చర్యలు తీసుకంది

## సింగరేణిలో కార్మిక సమ్మె ప్రభావం

### - సమ్మెతో పూర్తిగా నిలిచిన పనులు



**పెద్దపల్లి, ఫిబ్రవరి12( వెలుతురు):**
దేశవ్యాప్త సమ్మెలోభాగంగా సింగరేణి రామగుండం ఏరియాలోని ఆర్జీ-3, అర్జీ-2, ఏపీఏ ప్రాంతాల్లో పర్మనెంట్, కాంట్రాక్ట్ కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొన్నారు. కార్మికుల ఐక్య సమ్మెతో పనులు నిలిచిపోయాయి. కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ కార్మిక వర్గం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో బీఎంఎస్ మినహా అన్ని కార్మిక సంఘాలు పాల్గొన్నాయి. భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులలో కార్మికులు స్వచ్ఛందంగా విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు.గోదావరిఖని 2వ బొగ్గు గని ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో నాయకులు నిరసన చేపట్టారు. నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మికుల హక్కులను హరించి వేస్తుందని నాయకులు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని లేదంటే భవిష్యత్తులో కార్మికులకు మనుగడ ఉండదన్నారు. అలాగే గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న సింగరేణి బ్లాక్ లను సింగరేణి సంస్థకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## కార్మిక చట్టాలకునిరసనగా బంద్

### - తెలంగాణలో పలుచోట్ల ఆందోళన




**హైదరాబాద్, ఫిబ్రవరి12( వెలుతురు):**
కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మె ప్రశాంతంగా కొనసాగింది. తెలంగాణ రాష్ట్రంలో సమ్మెతో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో సేవలు నిలిచిపోయాయి. సార్వత్రిక సమ్మెకు సహకరించాలని డ్రైవర్లు ఎక్కడికక్కడే బస్సులు, కార్లు, ఆటోలను అడ్డుకున్నారు. రోడ్డుపైనే వాహనాలను నిలువరించి ప్రయాణికులను దించేస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొన్ని చోట్ల కాలి నడకనతో తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు. అన్ని వర్గాల ప్రజలు తమ సమ్మెకు సహకరించాలని డ్రైవర్లు ప్రజలను వేడుకుంటున్నారు. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొన్నారు. కార్మికుల ఐక్య చర్యతో పనులు నిలిచిపోయాయి. కాగా, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న భారత్ బంద్‌కు కేంద్ర కార్మిక, రైతు సంఘాల ఐక్య వేదిక పిలుపునిచ్చింది. సమ్మె కారణంగా బ్యాంకింగ్, బీమా, రవాణా రంగాలకు అంతరాయం ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, జాతి వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను ప్రతిఘటిస్తూ దేశవ్యాప్త సమ్మెను నిర్వహిస్తున్నట్లు జనవరి 9న కొన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా ప్రకటించిన విషయం తెలిసిందే.

## తిరుచ్చిపై సోమస్కందమూర్తి

**తిరుపతి, ఫిబ్రవరి12( వెలుతురు):**



తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజైన గురువారం ఉదయం శ్రీ కామాక్షి సమేత శ్రీ సోమస్కంధమూర్తి తిరుచ్చిపై అనుగ్రహించారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. మహాదేవుడైన కపిలేశ్వరస్వామిని బ్రహ్మోత్సవ వేళ ఈ తిరుచ్చి వాహనంపై దర్శించే భక్తుల కోరికలు నెరవేరతాయని ఐతిహ్యం. అనంతరం అర్చకులు స్నపన తిరుమంజనం నిర్వహించారు. శ్రీ సోమస్కందమూర్తి, శ్రీ కామాక్షిదేవి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో విశేషంగా అభిషేకం చేశారు.

## గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా జిల్లా స్థాయి ముఖ్యమంత్రి కప్-2025-26 పోటీలు





**రంగారెడ్డి ఫిబ్రవరి12( వెలుతురు):**
రంగారెడ్డి జిల్లా స్థాయి ముఖ్యమంత్రి కప్-2025-26 పోటీలు 12-02-2026న గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో ఫుట్‌బాల్, జూడో, స్విమ్మింగ్, రెజ్లింగ్, టైక్వాండో, అత్యపత్య, పవర్‌లిఫ్టింగ్ మరియు హాకీ విభాగాలలో పోటీలు నిర్వహించబడ్డాయి. రంగారెడ్డి జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల నుండి 1500 మందికి పైగా క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు.పోటీలలో విజేతలకు మెరిట్ సర్టిఫికెట్లు, పతకాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా . శ్రీ మల్లా రెడ్డి - అధ్యక్షుడు, ఒలింపిక్ అసోసియేషన్, శ్రీ జు. వెంకటేశ్వరరావు ఊూ, శ్రీ మధు గారు స్టేడియం అడ్మినిస్ట్రేటర్, ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ మనోహర్, జిల్లా కోచ్‌లు మరియు ఫిజికల్ డైరెక్టర్లు, ఈ కార్యక్రమానికి మంచి జనం హాజరయ్యారు మరియు నిర్వహించారు., అందరి సమన్వయం మరియు కృషి కారణంగా ఈ పోటీలు గొప్ప విజయంతో ముగిశాయి.ఈ పోటీలలో గెలుపొందిన జట్లు మరియు క్రీడాకారులు త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి ముఖ్యమంత్రి కప్ పోటీలలో రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారు.

పోటీ ఫలితాలు

ఫుట్‌బాల్ (బాలురు):
విజేతలు శేరిలింగంపల్లి నియోజకవర్గ జట్టు
రన్నర్స్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ జట్టు

ఫుట్‌బాల్ (బాలికలు):
విజేతలు రాజేంద్రనగర్ నియోజకవర్గ జట్టు
రన్నర్స్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ జట్టు


ఈ జిల్లా స్థాయి ముఖ్యమంత్రి కప్ పోటీలు యువతలో క్రీడా ప్రతిభను పెంపొందింపజేస్తున్నాయని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. రంగారెడ్డి జిల్లా స్థాయి ముఖ్యమంత్రి కప్-2025-26 పోటీలు గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా ముగిశాయని ఆయన అన్నారు. ఈ పోటీలలో ఎంపికైన ఆటగాళ్లను 20-02-2026 నుండి జరిగే రాష్ట్ర స్థాయి ముఖ్యమంత్రి కప్ పోటీలకు పంపుతామని ఆయన అన్నారు. రాష్ట్ర స్థాయిలో మొత్తం 44 ఆటలను నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

## గవర్నర్ ప్రసంగంపై చర్చ ప్రారంభం

### - ఉభయ సభలు నేటికి వాయిదా




**అమరావతి, ఫిబ్రవరి12( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసన మండలి వాయిదా పడ్డాయి. శాసనసభ వాయిదా పడిన కొద్దిసేపటికే శాసనమండలి సైతం శుక్రవారానికి వాయిదా పడింది. గురువారం ఉదయం రెండు సభలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఇరు సభల్లో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగింది. ఇక శాసన మండలిలో అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మంత్రి పార్థసారథి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. ఒకానొక దశలో ఈ ఇరువురు ఒకరిపై ఒకరు ఛాలెంజ్ చేసుకునే వరకు పరిస్థితి వెళ్లింది. దాంతో సభలో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో శాసన మండలి శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ మోషేన్ రాజు ప్రకటించారు. సమావేశాల ప్రారంభం వేళ



గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. ఈ సమావేశానికి వైసీపీ ఎమ్మెల్యేలు మొత్తం 11మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా సభలో పెద్దఎత్తున వారు నినాదాలు, నిరసనలు తెలిపారు. సభ ప్రారంభమైన కొన్ని నిమిషాలకే వైసీపీ సభ్యులంతా వాకౌట్ చేశారు. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై గురువారం చర్చ జరిగింది. అనంతరం సభ శుక్రవారానికి వాయిదా పడింది. మరోవైపు బుధవారం నాడు అసెంబ్లీలో వైసీపీ ఎమ్మెల్యేలు అనుసరించి తీరు పట్ల స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వైసీపీ వాళ్లకి 11 అసెంబ్లీ సీట్లు వచ్చాయని.. అసెంబ్లీకి 11వ తేదీన వచ్చారని.. కేవలం 11 నిమిషాలసేపు సభలో వారు ఉన్నారంటూ స్పీకర్ వ్యంగ్యంగా పేర్కొన్నారు.

## పంట కాలువలోకి దూసుకుపోయిన కారు

### - ఇద్దరికి గాయాలు

**విజయవాడ, ఫిబ్రవరి12( వెలుతురు):** కైకలూరు మండలం పల్లెవాడ పంట కాలువలోకి కారు దూసుకు పోయింది. ఘటనలో ఇద్దరికీ గాయాలు అయ్యాయి. వారిని స్థానికులు బయటికి తీసారు. 108 సహాయంతో కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పశ్చిమ గోదావరి జిల్లా వెంప గ్రామానికి చెందిన తండ్రి కూతురు ఇద్దరూ వైద్య పరీక్షలు నిమిత్తం ఏలూరు హాస్పిటలకి వెళుతుండగా ఘటన చోటు చేసుకుంది.

## మోహినీ అవతారంలో జగన్మోహనాకారుడు

**తిరుపతి, ఫిబ్రవరి12( వెలుతురు):**
శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు గురువారం ఉదయం 8 నుండి 9 గంటల వరకు మోహినీ రూపంలో శృంగార రసాధి దేవతగా సర్వాలంకార భూషితుడై శ్రీనివాసుడు పల్లకీలో, తిరుచ్చిపై చిన్ని కృష్ణుడు ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. పల్లకీ ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, కేరళ కళాకారుల వాయిద్యాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవం కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

## తెరపైకి షుగర్ మమ్మీలు...

**హైదరాబాద్, ఫిబ్రవరి12( వెలుతురు):**
ఒక మనిషి ప్రకృతి సిద్ధంగా నడుచుకుంటే అన్ని బాగానే ఉంటాయి. విధానాలపరంగా వ్యవహరిస్తే ఇబ్బందులు అనేవి తలెత్తకుండా ఉంటాయి. అదే మనిషి డబ్బు మాయలో పడి.. స్టేటస్ సింబల్ మాయలో పడి ప్రకృతికి విరుద్ధంగా నడుచుకుంటే.. ఆ తర్వాత అన్ని ప్రతికూల ఫలితాలు వస్తుంటాయి.డబ్బు అనేది మనిషిని ఆడిస్తూ ఉంటుంది. అవసరాలనేవి మనిషివిని మరోవైపు నడిచేలా చేస్తాయి. డబ్బు లేకుండా మనిషి జీవించలేడు. అవసరాలు తీరకుండా మనుగడ సాగించలేడు. డబ్బు అనేది కొంతమందికి ప్రాధాన్యమైన అవసరమైతే.. మరికొందరికి జీవితం. ప్రాధాన్యమైన అవసరం లాగా డబ్బులు భావించేవారు జీవితాన్ని సుఖవంతంగా సాగిస్తుంటారు. కానీ జీవితమే అనుకునే వారు మాత్రం డబ్బు చుట్టూ పరిభ్రమిస్తుంటారు. డబ్బు చుట్టూ పరిభ్రమించడం మొదలైతే ఆ తర్వాత మనిషి తన ఆకృతిని.. తన అలవాట్లను.. తన వ్యవహారాలను పూర్తిగా మార్చుకోవాల్సి ఉంటుంది. డబ్బు కోసం "మనీ"షిగా మారాల్సి ఉంటుంది. డబ్బు అనేది మనిషిని ఆడించిన తర్వాత.. మనిషి చాలా వాటికి దూరమవుతూ ఉంటాడు. అందులో సంసార జీవితం కూడా ఉంటుంది.డబ్బు, కెరియర్, ఆస్తుల సంపాదన వ్యవహారాలు మనిషిని ఊపిరి తీసుకోకుండా చేస్తున్న నేపథ్యంలో చాలామంది 30 సంవత్సరాలు దాటేవరకు కూడా పెళ్లి చేసుకోవడం లేదు. గతంలో ఈ జాబితాలో పురుషులు ఉండేవారు. ఇప్పుడు మహిళలు కూడా చేరిపోయారు. పురుషులలో రిచ్ డాడీస్



అనేవారు విపరీతమైన కరువులో ఉంటారు. సో కాల్డ్ రిచ్ షుగర్ డాడీస్ 40 నుంచి 50 సంవత్సరాలు వచ్చేదాకా పనిచేస్తూనే ఉంటారు. కెరియర్ కోసం కష్టపడుతూనే ఉంటారు. ఎప్పుడో వారి వయసులో 15 సంవత్సరాల ప్రాయం ఉన్నప్పుడు కోరికలు మొదలవుతాయి. కనీసం 30 సంవత్సరాలు వచ్చేదాకా పెళ్లి కూడా చేసుకునే అవకాశం ఉండదు. వివాహం తర్వాత కోరికలు తీసుకోవడానికి సమయం ఉండదు. జుట్టు తెల్లగా అయ్యేవరకు సంపాదనలోనే అసలు కాలం కాస్త పూర్తవుతుంది. అప్పటికి వయసు అయిపోతుంది. శరీరానికి షుగర్ అనేది తగిలిన తర్వాత.. ఆ డాడి లకు షుగర్ బిడ్డలు తగులుతుంటారు. అందుకే షుగర్ కావాలని శరీరం కోరుతూ ఉంటుంది. వివాహం చేసుకొని డాడీలు అవ్వకుండా.. వయసు పెరిగిన తర్వాత షుగర్ కోసం తాపత్రయపడు తుంటారు. ఇక్కడ ఈ షుగర్ దాడిలతో వ్యవహారం సాగించేవారు కూడా అదే సమస్యతో ఉంటారు.షుగర్ డాడి ల గురించి తెలుసుకున్నాం కదా.. ఇప్పుడు షుగర్ మమ్మిల గురించి కూడా మాట్లాడుకోవాలి. పైన చెప్పిందే వీరికి కూడా వర్తిస్తుంది. ఎందుకంటే నేటి కాలంలో ఆకాశంలో సగం.. అన్నిట్లోనూ సగం అని మహిళలు గట్టి నినాదంతో ముందుకు వెళ్తున్నారు. కెరియర్లో స్థిరపడిన తర్వాత అన్నీ అనుకుంటున్నారు. కానీ అప్పటికే సగం వయసు దాటిపోతుంది. ఇక అప్పుడు పెళ్లి చేసుకోవాలనే కోరిక కూడా చాలామందిలో చచ్చిపోతోంది. ఫలితంగా వారు షుగర్ మమ్మీలుగా మారిపోతున్నారు. దేహం పోరు పెట్టినప్పుడు.. తప్పదు కాబట్టి వారు అదేదారిలో వెళ్తున్నారు. ఇది నైతికమా? అనైతికమా? అనే ప్రశ్నలకు ఆస్కారం లేని వ్యవహారం.దాహం వేస్తే నీళ్లు తాగుతాం. ఆకలి వేస్తే ఆహారం తింటాం. నిద్ర వస్తే పడుకుంటాం. దేహంలో సెగలు రగిలితే.. వాటిని తగ్గించుకునే ప్రయత్నం చేస్తాం. ఇందులో నీతికి.. ఇతర సిద్ధాంతాలకు తావులేదు.షుగర్ డాడి అనేది వెస్ట్రన్ కల్చర్. షుగర్ మమ్మి కూడా అదే బాపతు. కాకపోతే ఈ కల్చర్ మన హైదరాబాద్ నగరంలో విస్తృతంగా ఇప్పుడు కనిపిస్తోంది. వీటికోసం కొన్ని సంస్థలు కూడా పనిచేస్తున్నాయి. కాకపోతే అవి బయటపడవు. షుగర్ డాడిల కంటే షుగర్ మమ్మిలే భారీగా ఖర్చు పెడతారట. ఇదేదో మేం చెబుతున్న మాట కాదు.. ఈ వ్యవహారం సాగిస్తున్న కొన్ని సంస్థలు చెబుతున్న నగ్న సత్యాలు. ఇంకా లోతుగా ఈ సబ్జెక్టు గురించి చెప్పొచ్చు. కాకపోతే అదంతా సెన్సార్ లో ఉంటుంది.

## విశ్వవిద్యాలయాల్లో తుకిడే గ్యాంగులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి12( వెలుతురు):**
ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ భారత వ్యతిరేక కార్యకలాపాలకు కేంద్రంగా ఉంటూ వచ్చింది. తుకిడే గ్యాంగులు ఇందులోనే ఉన్నాయి. పాకిస్తాన్ అనుకూల నినాదాలు బలంగా వినిపించేవి. అక్కడి ప్రొఫెసర్లు కూడా తప్పుడు చరిత్రను నేర్పించారు. పాలస్తీనాకు అనుకూలంగా విద్యార్థుల మైండ్ మార్చి రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. అయితే ఈ యూనివర్సిటీలో కనీ విని ఎరుగని సంఘటన జరిగింది. ఈ యూనివర్సిటీలో విద్యార్థుల ఇష్టారాజ్యం కొనసాగేది. కానీ, గతంలోలాగా ఇప్పుడు నడదు అని అధికారులు షాక్ ఇచ్చారు.గతేడాది నవంబర్ 20న యూనివర్సిటీ లైబ్రరీలో విద్యార్థులు ఫేసియల్ రికగ్నిషన్ వ్యవస్థను ధ్వంసం చేశారు. ఆవేశ ప్రసంగాలు చేశారు. అడ్డుకోబోయిన ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లపై దాడి చేశారు. అయితే తాము ఏం చేసినా చెల్లుతుందనే విధంగా వ్యవహరించారు. కానీ, అధికారులు దీన్ని తీవ్రంగా తీసుకుని ప్రాక్టోరియల్ విచారణ ఆదేశించారు.విచారణ నివేదిక అందిన తర్వాత అధికారులు చర్యలు మొదలు పెట్టారు. ఫిబ్రవరి 8న ఐదుగురు విద్యార్థులపై ఏడాది రస్టికేషన్ విధించారు. వీరిలో స్టూడెంట్స్ యూనియన్ సెక్రటరీ గోపిక బాబు, అధ్యక్షురాలు అతిధి మిశ్రా, సునీల్ యాదవ్, డానిస్ అలీ, నితీష్ కుమార్ ఉన్నారు. ఫిబ్రవరి 13 వరకు వర్సిటీ ఖాళీ చేసి వెళ్లిపోవాలని ఆదేశించారు. శిక్ష పూర్తయిన తర్వాత కూడా రూ.19 వేల జరిమానా చెల్లించాలని పేర్కొన్నారు.జేఎన్‌యూలో భారత




వ్యతిరేక కార్యకలాపాలు, తప్పుడు చరిత్ర బోధన, పాక్ అనుకూల నినాదాలు గతంలో సంచలనం చేశాయి. అధికారులు రాజకీయ జోక్యాలు ఆగమాత్రమే కారణంగా కఠిన చర్యలు తీసుకున్నారు. ఆశ్రయం ఇచ్చినవారిపై కూడా చర్యలు హెచ్చరిక. అయితే విద్యార్థులపై చర్యలను నిరసిస్తూ ఒకరోజు బంద్ పాటించారు. కానీ, ఈ చర్యలు జేఎన్‌యూలో మార్పు తీసుకువస్తాయని నిపుణులు భావిస్తున్నారు.

## నకిలీ గ్రూపుల గుట్టురట్టు 8 మంది సస్పెన్షన్

**పల్నాడు ఫిబ్రవరి12( వెలుతురు):**
పల్నాడు జిల్లా మెప్మా విభాగంలో నకిలీ స్వయం సహాయక సంఘాల పేరిట సాగుతున్న భారీ అవినీతి బట్టలు అయింది. లేని గ్రూపులను సృష్టించి బ్యాంక్ రుణాలను కాజేస్తూ ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసినట్లు అధికారులు గుర్తించారు. ప్రాథమిక విచారణలో ఆరోపణలు నిజమని తేలడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు మెప్మా పీడీ మురళీకృష్ణ ఎనిమిది మంది సిబ్బందిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా కలకలం రేపింది.

## సూట్‌కేస్‌లో యువతి మృతదేహం

**బఠిండా ఫిబ్రవరి12( వెలుతురు):**



పంజాబ్‌లోని బఠిండా జిల్లాలో బుధవారం బెహ్మన్ దివానా గ్రామం సమీపంలో జాతీయ రహదారి పక్కన ఎర్రటి సూట్‌కేస్‌లో సగం కాలిన యువతి మృతదేహం లభ్యమైంది. పొలాల్లో పనిచేస్తున్న వ్యక్తులు సూట్‌కేస్‌ను గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, ఫోరెన్సిక్ బృందం, డాగ్ స్క్వాడ్‌తో కలిసి దర్యాప్తు ప్రారంభించారు. యువతి శరీరంపై గాయాల గుర్తులు ఉన్నాయని, ఆమె వయస్సు సుమారు 20 ఏళ్లు ఉండవచ్చని అంచనా వేశారు.

# యువతరానికి కనెక్ట్ అయ్యే హుషారు పిట్టలు

టాలీవుడ్ యువ నటులు అన్ను, వాసవి గణెళిషన్ జంటగా రూపొందుతోన్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రం 'హుషారు పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బిక్షు దర్శకుడు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ ఏషియన్ సురేష్ ఫిలింస్ విడుదల చేస్తుండగా. ఈ చిత్ర టీజర్‌ను ప్రముఖ నిర్మాత డి.సురేష్‌బాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ.. నిర్మాత బెక్కం వేణుగోపాల్ ద్వారా ఈ సినిమా గురించి తెలిసిందని, సినిమా చూడగానే ఇది నేటి యువతరానికి బాగా కనెక్ట్ అయ్యే రియలిస్టిక్ మూవీ అనిపించిందని ప్రశంసించారు. చిత్రంలోని నటీనటులందరూ అద్భుతంగా నటించారని, ప్రేక్షకులకు ఈ సినిమా తప్పకుండా నచ్చుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దర్శకుడు బిక్షు మాట్లాడుతూ.. 16 ఏళ్ల కష్టానికి ప్రతిఫలంగా ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం కావడం ఆనందంగా ఉందన్నారు. తన నిజజీవితంలో చుట్టుపక్కల జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా, యువతతో పాటు తల్లిదండ్రులు కూడా చూడాల్సిన ఒక బాధ్యతాయుతమైన కథను వినోదాత్మక శైలిలో రూపొందించానని తెలిపారు. సురేష్ ప్రొడక్షన్స్ వంటి పెద్ద సంస్థ ద్వారా సినిమా విడుదల కావడం తన అదృష్టమని పేర్కొన్నారు.నిర్మాత బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ.. ఈ సినిమా చూసినప్పుడు తనకు షాకింగ్‌గా అనిపించిందని, ప్రథమార్థం యూత్‌ఫుల్‌గా ఉంటూనే ద్వితీయార్థంలో ఎంతో మెచ్యూర్డ్ కంటెంట్ ఉంటుందని చెప్పారు. కంటెంట్ నచ్చడం వల్లే సురేష్ బాబు ఈ సినిమాను సపోర్ట్ చేస్తున్నారని, ఇది అందరిలో బాధ్యతను పెంచే చిత్రమని తెలిపారు.హీరో అన్ను తాను మాసినపల్లి రవి పాత్రలో కనిపిస్తానని చెప్పగా, హీరోయిన్ వాసవి గణెళిషన్ తన తొలి చిత్రంలోని పాత్ర అందరికీ నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సంగీత దర్శకుడు చిన్ని చరణ్ మాట్లాడుతూ, ఈ సినిమా తనను మాస్ కమర్షియల్ మ్యూజిక్ డైరెక్టర్‌గా నిలబెడుతుందని ధీమా వ్యక్తం చేశారు. నిర్మాత వెంకట్ యాదవ్ మాట్లాడుతూ, ఏడేళ్ల అనుభవంతో, కథపై నమ్మకంతో ఈ సినిమాను నిజాయితీగా నిర్మించామని, యువతకు మంచి సందేశాన్ని ఇస్తుందని తెలిపారు. అన్ను, వాసవి గణెళిషన్‌తో పాటు గోవర్ధన్, సునీత్ మనోహర్, రమేష్, బలగం బాబు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి చరణ్–అర్జున్ సంగీతాన్ని అందించారు.







# అప్పలసూరిగా జగపతిబాబు

ఒకప్పటి ఫ్యామిలీ హీరో, ప్రస్తుతం స్టార్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా దూసుకుపోతున్న జగపతి బాబు తాజాగా తన లుక్‌తో అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమా కోసం ఆయన పూర్తిగా మారిపోయిన కొత్త రూపం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫోటోను చూసిన నెటిజన్లు ఇతను జగపతి బాబా అంటున్నారు. ఈ చిత్రంలో జగపతి బాబు 'అప్పల సూరి' అనే కీలక పాత్రలో నటిస్తున్నట్లు ఇప్పటికే చిత్రబృందం ప్రకటించింది. ఆ పాత్ర కోసం ఆయన బాగా బరువు తగ్గి, వయసు ముదిరిన వ్యక్తిలా కనిపించేలా ప్రత్యేక మేకోవర్ తీసుకున్నట్టు తెలుస్తోంది. తాజాగా విడుదలైన సెట్స్ ఫోటోలో దర్శకుడు బుచ్చిబాబుతో మాట్లాడుతున్న జగపతి బాబు రూపం చూసి అభిమానులు షాక్ అవుతున్నారు. ఏ కోణంలో చూసినా ఆయన గుర్తుపట్టలేనంతగా మారిపోయారని పలువురు అభిప్రాయపడుతున్నారు. జగపతి బాబు బర్త్ డే సందర్భంగా ఈ పిక్ రిలీజ్ చేశారు మేకర్స్. గతంలో కూడా జగ్గూ భాయ్‌కి సంబంధించిన పిక్ ఒకటి షేర్ చేయగా, అది కూడా నెట్టింట వైరల్ అయింది. ఇక జగపతి బాబు గతంలో కూడా పాత్ర కోసం తన లుక్‌ను పూర్తిగా మార్చుకున్న సందర్భాలు ఉన్నాయి. అయితే ఈసారి 'పెద్ది' కోసం తీసుకున్న మేకోవర్ మాత్రం మరింత విభిన్నంగా ఉండటంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఒకప్పుడు హీరోగా మెప్పించిన ఆయన, తర్వాత విలన్ మరియు క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించి వరుస విజయాలతో తన ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఇక రామ్ చరణ్ – జగపతి బాబు కాంబినేషన్ ఇప్పటికే 'రంగస్థలం' చిత్రంలో ప్రేక్షకులను ఆకట్టుకున్న విషయం తెలిసిందే. మరోసారి ఈ జోడీ 'పెద్ది'లో కనిపించబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి. ఈ సినిమా ఏప్రిల్ 30న విడుదలకు సిద్ధమవుతుండగా, జగపతి బాబు పోషిస్తున్న పాత్ర ఎలా ఉండబోతుందో తెలుసుకోవాలనే ఉత్సుకత సినీ ప్రియుల్లో నెలకొంది. మొత్తానికి, 'పెద్ది' కోసం జగపతి బాబు చేసిన ఈ భారీ మేకోవర్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది.

# సుహాస్ వైవిధ్యంగా హే భగవాన్

వైవిధ్యమైన కథలతో టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో సుహాస్, తాజాగా 'హే భగవాన్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 20న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ ట్రైలర్ చూస్తుంటే.. సీనియర్ నటుడు నరేష్ తన కుటుంబ వ్యాపారాన్ని రహస్యంగా నిర్వహిస్తుంటారు. ఆ వ్యాపారం ఏంటో ఎవరికీ చెప్పకూడదనే నిబంధన ఉంటుంది. అయితే తన తండ్రి వ్యాపారాన్ని సుహాస్ టేకోవర్ చేద్దామనుకుంటాడు. ఈ క్రమంలో ఎదురయ్యే సంఘటనలు ఏంటి అనేది ఈ చిత్ర కథాంశం. 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' తర్వాత సుహాస్ మరియు శివానీ నాగారం మరోసారి జోడీ కట్టడం ఈ సినిమాపై అంచనాలను పెంచుతోంది. దర్శకుడు గోపీ అచ్చర ఈ చిత్రాన్ని అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించడమే కాకుండా, ÷–లకైమాక్స్‌లో ఒక మంచి ఎమోషనల్ టచ్ కూడా ఉంటుందని తెలిపారు. వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను త్రిశూల్ విజనరీ స్టూడియోస్ నిర్మించగా, బన్నీ వాస్ మరియు వంశీ నందిపాటి సంయుక్తంగా విడుదల చేస్తున్నారు.




# వెంకీ అట్లూరితో నాని మూవీకి ప్లాన్

స్టార్ కథానాయకుడు నాని ప్రస్తుతం వరుస హిట్లతో జోష్ మీద ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ది ప్యారడైజ్ సినిమాతో బిజీగా ఉన్న నాని ఆ తర్వాత సుజిత్ దర్శకత్వంలో ఒక సినిమా చేయబోతున్నాడు. అయితే ఈ రెండు చిత్రాలు కాకుండా మరో క్రేజీ దర్శకుడితో నాని చేతులు కలపబోతున్నట్లు తెలుస్తుంది. 'సార్', 'లక్కీ భాస్కర్' వంటి వైవిధ్యమైన చిత్రాలతో వరుస విజయాలు అందుకున్న దర్శకుడు వెంకీ అట్లూరితో నాని సినిమా చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రాన్ని టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మించబోతున్నాడు. 'జెర్సీ' వంటి నేషనల్ అవార్డ్ విన్నింగ్ సినిమా తర్వాత నాని ? సితార కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ ప్రాజెక్ట్ గురించి మరిన్ని వివరాలు త్వరలోనే చిత్రబృందం వెల్లడించనుంది. ప్రస్తుతం నాని శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం మార్చి 26, 2026న విడుదలయ్యే అవకాశం ఉంది. దీని తర్వాత సుజీత్ దర్శకత్వంలో మరో సినిమా చేయనున్నారు. మరోవైపు వెంకీ అట్లూరి ప్రస్తుతం సూర్య హీరోగా 'విశ్వనాథన్ అండ్ సన్స్'చిత్రాన్ని పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఈ కమిట్‌మెంట్లు అన్నీ పూర్తయిన తర్వాత, 2026 ద్వితీయార్థంలో నాని ? వెంకీ అట్లూరి ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.



# 'ఘూస్‌ఖోర్ పండత్' టైటిల్ మార్చండి

మనోజ్ బాజ్‌పేయి ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఘూస్‌ఖోర్ పండత్' సినిమా టైటిల్‌పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, దానిని తక్షణమే మార్చాలని నిర్మాతలను ఆదేశించింది. మనోజ్ బాజ్‌పేయీ ప్రధాన పాత్రలో నీరజ్ పాండే, రితేశ్ షా సంయుక్త దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా టైటిల్ ఓ వర్గాన్ని కించపరిచేలా ఉందని సుప్రీకోర్టులో పిటిషన్ దాఖలుకాగా.. ఈ పిటిషన్‌ని విచారించిన ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారిస్తూ, వాక్ స్వాతంత్య్రం పేరుతో ఒక నిర్దిష్ట సామాజిక వర్గాన్ని కించపరిచే హక్కు ఎవరికీ లేదని, సమాజంలో ఇప్పటికే ఉన్న విభేదాలను ఇలాంటి టైటిళ్లతో మరింత పెంచవద్దని ఘాటుగా వ్యాఖ్యానించింది. 'పండత్' అనే పదానికి 'ఘూస్‌ఖోర్' (అవినీతిపరుడు) అనే పదాన్ని చేర్చడం వల్ల బ్రాహ్మణ సామాజిక వర్గ మనోభావాలు దెబ్బతింటున్నాయని దాఖలైన పిటిషన్లను పరిగణనలోకి తీసుకున్న కోర్టు, కొత్త పేరును ఖరారు చేసి అఫిడవిట్ దాఖలు చేసే వరకు సినిమా విడుదలకు అనుమతి లేదని స్పష్టం చేస్తూ స్టే విధించింది. దీనిపై స్పందించిన నెట్‌ఫ్లిక్స్ మరియు దర్శకుడు నీరజ్ పాండే బృందం, కోర్టు ఆదేశాల మేరకు టైటిల్‌ను మారుస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్లు, టీజర్లను తొలగించగా, తదుపరి విచారణ ఫిబ్రవరి 19న జరగనుంది.



# టాలీవుడ్‌లో మరో రూరల్ కామెడీ డ్రామా.. 'మెన్షన్ హౌస్ మల్లేష్' టీజర్ అదిరింది!


టాలీవుడ్‌లో ప్రస్తుతం రూరల్ బ్యాక్‌డ్రాప్ కామెడీ సినిమాలకు మంచి ఆదరణ లభిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడూ అదే కోవలో తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న చిత్రం 'మెన్షన్ హౌస్ మల్లేష్'. శ్రీనాథ్ మాగంటి హీరోగా, బాల సతీష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను కనకమేడల ప్రొడక్షన్స్ పతాకంపై రాజేష్ నిర్మించారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ టీజర్ చూస్తుంటే.. 'శంకరమ్మ టెంట్ హౌస్' నడుపుకుంటున్న కథానాయకుడు (శ్రీనాథ్ మాగంటి) పెళ్లి జరుగగా.. శోభనం రోజు రాత్రి పెళ్లి కూతురు సడన్ షాక్ ఇస్తుంది. మరి పెళ్లి కూతురు ఇచ్చిన షాక్ ఏంటి. ఈ షాక్ తిన్న మన హీరో ఏం చేశాడు అనేది ఈ సినిమా కథ. ఈ చిత్రం మార్చి 06 ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈచిత్రంలో శ్రీనాథ్ మాగంటితో పాటు, గాయత్రి రమణ, సాయి కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రలు పోషిస్తుండగా.. మురళీధర్ గౌడ్, రాజ్‌కుమార్ కసిరెడ్డి వంటి సీనియర్ ఆర్టిస్టులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అమ్మ ముత్తు సినిమాటోగ్రఫీ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఎడిటింగ్ బాధ్యతలను గ్యారీ బి.హెచ్ నిర్వహించారు.




# విజయ్ దేవరకొండ పెళ్లి

## ఓటిటి హక్కులు తిరస్కరించిన రౌడీబాయ్

టాలీవుడ్ మోస్ట్ క్రేజీ నటులుగా పేరు తెచ్చుకున్న విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారనే వార్తలు గత కొద్దిరోజులుగా ఫిల్మ్ నగర్లో చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వీరి పెళ్లి వీడియో స్ట్రీమింగ్ హక్కుల కోసం ఒక ప్రముఖ అంతర్జాతీయ ఓటీటీ సంస్థ భారీ మొత్తాన్ని ఆఫర్ చేసినట్లు సమాచారం. అయితే ఈ ఆఫర్‌ను విజయ్ దేవరకొండ సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. గతంలో నయనతార ? విఘ్నేష్ శివన్ వివాహ వీడియో స్ట్రీమింగ్ విషయంలో తలెత్తిన న్యాయపరమైన వివాదాలు, డాక్యుమెంటరీ విడుదల కావడానికి పట్టిన సమయం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ జంట అప్రమత్తమైనట్లు కనిపిస్తోంది. అలాగే తన వ్యక్తిగత జీవితంలోని అత్యంత ముఖ్యమైన వేడుకను వ్యాపారం చేయడం విజయ్‌కి ఇష్టం లేదని, అందుకే ఎన్ని కోట్లు ఆఫర్ చేసినా అంగీకరించలేదని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. తమ పెళ్లిని కేవలం కుటుంబ సభ్యులు, ఆత్మీయుల మధ్య అత్యంత ప్రైవేట్‌గా జరుపుకోవాలని వారు భావిస్తున్నట్లు తెలుస్తుంది. తాజా సమాచారం ప్రకారం, ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ ప్యాలెస్‌లో వీరి వివాహం జరగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన ఏర్పాట్లు కూడా ప్రారంభ మయ్యాయని నెట్టింట కొన్ని వీడియోలు వైరల్ అవుతున్నాయి. గతేడాది అక్టోబర్‌లోనే వీరిద్దరికీ నిశ్చితార్థం పూర్తయిందని వార్తలు వచ్చినప్పటికీ, ఈ జంట మాత్రం ఇప్పటివరకు అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. ఏదేమైనా, తమ అభిమాన నటీనటులు ఒకటవుతుండటంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# రైతుల ప్రయోజనాలపై మోడీ అబద్ధాలు

**- వాణిజ్య ఒప్పందంపై పెద్ద ఎత్తున నిరసనలు**

**- భారతీయ కిసాన్ యూనియన్ నేత రాకేశ్ తికాయత్**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి12( వెలుతురు):**

భారత్-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతామని భారతీయ కిసాన్ యూనియన్ బికెయు ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మలను తగలబెడతామని తెలిపింది. బికెయు నేత రాకేశ్ తికాయత్ న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల పరిరక్షణ గురించి మోడీ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందని విమర్శించారు. 1992లో భారత్ తన ఆర్థిక వ్యవస్థ తలుపులు తెరిచి విదేశాలను అనుమతించిందని, ప్రస్తుత పరిస్థితి కూడా అలాగే ఉన్నదని ఆయన చెప్పారు. 'భారత్-అమెరికా ఒప్పందం జరిగిన తీరు చూస్తుంటే అది మన దేశానికి ప్రమాదకారిగా కన్పిస్తోంది. కాబట్టి దానిపై మనం గళం విప్పాల్సిందే' అని అన్నారు. ఇది ఏకపక్ష ఒప్పందమని, ఒత్తిడితో కుదుర్చుకున్నదని తికాయత్ చెప్పారు. ఈ ఒప్పందం భారత రైతులకు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. అమెరికా మన దేశంలోకి సబ్సిడీతో కూడిన వస్తువులను కుమ్మరిస్తుందని, ఫలితంగా మన రైతులు తమ ఉత్పత్తులను విక్రయించలేరని తెలిపారు. రైతుల ప్రయోజనాలను కాపాడతామంటూ ప్రభుత్వం ఇచ్చిన హామీని విలేకరులు ప్రస్తావించగా 'అది అబద్ధం చెబుతోంది. వారు ఏమైనా చెప్పుకోనివ్వండి. నిరసనలు తప్పవు' అని స్పష్టం చేశారు. ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మలను గ్రామాలలో రైతులు దగ్ధం చేస్తారని, ఈ నెల 12న జరిగే సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలుపుతారని అన్నారు. 'మా ట్రాక్టర్లకు ఢిల్లీ ఎంతో దూరంలో లేదు. అవి సిద్ధంగానే ఉన్నాయి' అని వ్యాఖ్యానించారు. వాణిజ్య ఒప్పందం భారత్‌కు న్యాయసమ్మతం కాదని ఆర్జేడీ ఎంపి సుధాకర్ సింగ్ చెప్పారు. ఇది ఉభయులకూ ప్రయోజనకరమైన ఒప్పందం కాదని, భారత్ 18 శాతం సుంకం కడుతుంటే అమెరికా మాత్రం సున్నా టారిఫ్‌కే పరిమితమవుతోందన్నారు. ప్రతిపాదిత విత్తన బిల్లును కూడా ఆయన వ్యతిరేకించారు. రైతులు అధిక ధరకు విత్తనాలు కొనుగోలు చేయాల్సి వస్తుందని తెలిపారు. అమ్‌ఆద్మీ పార్టీ ఎంపి సంజరు సింగ్, ఆల్ ఇండియా కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ కూడా విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

# కాన్పూర్‌లో పాదచారులపై లంబోర్గి కారు

**- ఘటనలో వ్యాపారవేత్త కుమారుడి అరెస్ట్**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12( వెలుతురు):**

ఉత్తర్‌ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో పాదచారుల పైకి లంబోర్గిని కారు దూసుకెళ్లిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రమాదానికి కారణమైన కారును నడిపిన ప్రముఖ పొగాకు వ్యాపారి కేకే మిశ్రా కుమారుడు శివంను తాజాగా పోలీసులు అరెస్టు చేశారు. ఘటన జరిగిన నాలుగు రోజుల తర్వాత ఈ అరెస్టు చోటుచేసుకుంది. కాన్పూర్‌లోని వీఐపీ రోడ్‌లో ఆదివారం మధ్యాహ్నం వేగంగా వస్తున్న లంబోర్గిని కారు ఒక్కసారిగా అదుపుతప్పింది. ఈ క్రమంలో రోడ్డుపై ఉన్న పాదచారులు, వాహనాల పైకి అది దూసుకెళ్లింది. దీనికి ముందు ఈ లగ్జరీ కారు ఓ ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ కారు నడిపింది శివం మిశ్రానే అని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఈ క్రమంలో గురువారం ఉదయం అతడిని అరెస్టు చేశారు. అతడిని కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా.. బుధవారం ఈ కేసులో నాటకీయ పరిణామం చోటుచేసుకుంది. ప్రమాదానికి కారణమైన లంబోర్గిని కారును నడిపింది శివం కాదు.. తానే అంటూ మోహన్ అనే వ్యక్తి కాన్పూర్ కోర్టులో లొంగిపోవడానికి వచ్చాడు. ప్రమాదానికి కొన్ని క్షణాల ముందు శివం మూర్ఛపోయాడని.. అతడిని ఒక చేత్తో పట్టుకొని కారు నడిపానని వెల్లడించారు. ఈ క్రమంలో కారు ఓ ఆటోని ఢీకొట్టిందని, ఆ తర్వాత డివైడర్‌ను ఢీకొట్టి ఆగిపోయిందని వెల్లడించాడు. ప్రమాదం జరిగిన వెంటనే ఆటో లాకింగ్ సిస్టమ్ వల్ల తాను బయటకు రాలేకపోయానని, శివంను డ్రైవర్ సీటులోకి మార్చి.. తాను మరో సీటులోకి వెళ్లినట్లు వివరించాడు. అయితే, ప్రమాద సమయంలో కారు నడిపింది శివం మిశ్రానే అని పోలీసులు నిర్ధరించారు. ఘటన అనంతరం అతడిని డ్రైవర్ సీటు నుంచి బయటకు తీసిన వీడియోలు కూడా వెలువడ్డాయి. పోలీసుల వాదనలను గమనించిన న్యాయస్థానం మోహన్ లొంగిపోవడాన్ని నిరాకరించింది. దీనిపై వివరణాత్మక నివేదిక ఇవ్వాలని పోలీసులను కోరింది. ఘటనా సమయంలో కారు నడుపుతున్నది తానేనని, మిశ్రా కాదని ఒక వ్యక్తి స్థానిక కోర్టుకు వెళ్లి బుధవారం లొంగిపోయారు. అయితే మిశ్రా వాహనం నడిపాడని నిరూపించడానికి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పోలీసులు నిర్ధారించారు. కోర్టు ఎదుట లొంగిపోయేందుకు ఆయన పెట్టుకున్న అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. గురువారం ఉదయం పోలీసులు అతనిని అరెస్ట్ చేశారని, కోర్టు ఎదుట హాజరుపరుస్తారని పోలీస్ కమిషనర్ రఘుబీర్‌లాల్ తెలిపారు. మిశ్రాను ఢిల్లీలోని ఒక ఆస్పత్రి నుండి అదుపులోకి తీసుకున్నారని అన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన 18ఏళ్ల ఈ రిక్షా డ్రైవర్ మహ్మద్ తాఫీక్ ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు.

# కోనసీమ జిల్లాలో అగ్నిప్రమాదం

**- 11 తాటాకు పూరిళ్లు దగ్ధం**

**అంబేద్కర్ కోనసీమ,ఫిబ్రవరి12( వెలుతురు):**

మామిడికుదురు మండలంలోని ఆల్ క్యాస్ట్ కాలనీలో గురువారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 11 తాటాకు ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రమాదం వల్ల 13 కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. మరికొన్ని ఇళ్లకు మంటలు వ్యాపించకుండా త్వరితగతినే మంటలను అదుపుచేశారు. ప్రమాదంలో 13 కుటుంబాలకు చెందిన విలువైన గృహోప కరణాలు, వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. ఓ వ్యక్తి గ్యాస్ సిలిండర్ వెలిగించే సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. అగ్నిమాపక శాఖ అధికారులు ప్రస్తుతం ఆస్తి నష్టాన్ని అంచనా వేస్తున్నారు. పరిహారం, పునరావాసం కోసం సంబంధిత అధికారులు చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాద ఘటనతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది.

# రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు చేయాలి

## లోక్‌సభలో బిజెపి ఎంపి నిషికాంత్ దూబె తీర్మానం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12( వెలుతురు):**

కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని బిజెపి ఎంపి నిషికాంత్ దూబె గురువారం లోక్‌సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆయన వ్యాఖ్యలతో దేశాన్ని తప్పుదోవ పట్టించారని ఆరోపిస్తూ నిషికాంత్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాహుల్ పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాలం నిషేధం విధించాలని దూబే కోరారు. ఈ సందర్భంగా ఆయన పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. 'నేను రాహుల్ సోరస్ సంస్థతో చేతులు కలిపి దేశాన్ని ఎలా తప్పుదారి పట్టిస్తున్నారో వివరిస్తూ ఈరోజు లోక్‌సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టాను. నేను ప్రతిపాదించిన తీర్మానంలో రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఆయనను జీవితకాలం ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని అభ్యర్థించాను' అని అన్నారు. కాగా, నిన్న రాహుల్‌గాంధీ లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మోడీ ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయిందని, భరతమాతను అమ్మేశారని వ్యాఖ్యానించారు. మరుసటి రోజే ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని బిజెపి ఎంపి తీర్మానం ప్రవేశపెట్టారు. అయితే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై సభా హక్కుల తీర్మానానికి కేంద్రం విముఖత వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ బీజేపీ ఏంపీ నిషికాంత్ దూబే గురువారం లోక్‌సభలో 'సబ్‌స్టాంటివ్ మోషన్' దాఖలు చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడమే కాకుండా, జీవితాంతం ఆయన ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ ఎంపీ ప్రవేశపెట్టిన ఆ తీర్మానంపై కేంద్రం విముఖంగా ఉన్నట్టు సమాచారం. అయితే రాహుల్‌గాంధీ బుధవారం చేసిన ప్రసంగం నుంచి కొన్ని వ్యాఖ్యలు తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. 'జార్జ్ సోరోస్ వంటి శక్తుల సహాయంతో రాహుల్ గాంధీ దేశాన్ని ఎలా తప్పుదారి పట్టిస్తున్నారో వివరిస్తూ నేను ఈరోజు లోక్‌సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాను. ఈ విషయాన్ని చర్చించాలని, ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఆయన జీవితాంతం ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని డిమాండ్ చేస్తున్నా' అంటూ దూబే అన్నారు. అమెరికా-భారత్ ట్రేడ్ డీల్ గురించి రాహుల్ గాంధీ బుధవారం లోక్‌సభలో తీవ్ర ఆరోపణలు చేశార. ఈ ఒప్పందం ద్వారా భారత ప్రయోజనాలను పూర్తిగా అమెరికాకు తాకట్టు పెట్టారని ఆయన ఆరోపించారు. ఈ ట్రేడ్ డీల్‌ను రాహుల్ గాంధీ 'పూర్తి లొంగుబాటు'గా అభివర్ణించారు. భారతదేశ ఇంధన భద్రతను అమెరికాకు అప్పగించారని, రైతుల ప్రయోజనాల విషయంలో రాజీ పడ్డారని ఆరోపించారు.

# అమరావతి మన భవిష్యత్‌కు బాట

**- కేవలం రాజధానిగా మాత్రమే కాదు**

**- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో ఎమ్మెల్యే మద్దిపాటి**



**అమరావతి,ఫిబ్రవరి12( వెలుతురు):**

అమరావతి నిర్మాణం ఒక్క రాజధానిగా చూడరాదని, అది తెలుగు ప్రజల భవిష్యత్ అని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. అమరావతిని వ్యతిరేకిస్తున్న వారు అసలు నిజాలు గుర్తించాలన్నారు. ఏపీ శాసనసభలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ గురువారం ప్రారంభమైంది. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు ఈ చర్చను ప్రారంభించారు. ఈ ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి 20 నెలలు అయిన సందర్భంగా, గవర్నర్ తన ప్రసంగంలో ప్రభుత్వ లక్ష్యాలు, విజయాలను ప్రస్తావించారని ఆయన అన్నారు. వైసీపీ హయాంలోని 'జంగిల్ రాజ్' నుంచి రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం బయటపడేసి స్థిరత్వం తీసుకొచ్చిందని వెంకట్రాజు పేర్కొన్నారు. రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు వంటి అనేక అంశాల్లో పురోభివృద్ధి కనిపిస్తోందని తెలిపారు. నేక రంగాల్లో గణనీయమైన మార్పు వచ్చిందని గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్నారని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని.. తనను తాను సామాజిక సేవకుడిగా ప్రకటించుకున్నారని ఆయన చెప్పారు. ఎడారి ప్రాంతాలను కూడా ఉద్యానవనాలుగా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో విద్యా విధానం ఒడిదుడుకులు ఎదుర్కొందని.. గత ప్రభుత్వ పాలకుల వ్యవస్థల విధ్వంసం వల్ల అనేక కంపెనీలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయని ఆయన విమర్శించారు. వైసీపీ హయాంలో మహిళల భద్రత, శాంతిభద్రతలు దారుణమైన పరిస్థితుల్లో ఉన్నాయని ఎమ్మెల్యే వెంకట్రాజు ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం 'సూపర్ సిక్స్' పేరుతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అమరావతి రాజధాని మాత్రమే కాదని.. ఆంధ్రప్రజల భవిష్యత్తు అని ఆయన అన్నారు. నదుల అనుసంధానం, సాగునీరు అందజేయడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. గవర్నర్ ప్రసంగానికి పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు పేర్కొన్నారు.

# పాతబస్తీలో రౌడీ గ్యాంగ్ హల్‌చల్

**- వ్యాపారిపై తల్వార్‌తో దాడి**

**హైదరాబాద్,ఫిబ్రవరి12( వెలుతురు):**

హైదరాబాద్ పాతబస్తీలో రౌడీషీటర్ల ఆగడాలు మితిమీరుతున్నాయి. తాజాగా కాలాపత్తర్ ప్రాంతంలో రౌడీషీటర్ అసద్, అతని గ్యాంగ్ చేసిన దాడి స్థానికంగా తీవ్ర భయాందోళనలు సృష్టించింది. చట్టాన్ని, పోలీసులను ఏమాత్రం లెక్కచేయకుండా వారు జరిపిన ఈ దాడి దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. కాలాపత్తర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫాతిమా ఆస్పత్రి వద్ద ఈ దారుణం చోటుచేసుకుంది. రౌడీషీటర్ అసద్ తన అనుచరులతో కలిసి ఒక షాప్ యజమానిపై కత్తితో దాడికి తెగబడ్డాడు. షాప్ యజమాని తన మోటార్ సైకిల్‌పై కూర్చుని ఉండగా, అసద్ గ్యాంగ్ ఆకస్మికంగా తల్వార్లతో విరుచుకుపడింది. దాడి చేసిన అనంతరం, వారు షాపులోని ఫ్రిడ్జ్‌ను ధ్వంసం చేశారు. అంతేకాకుండా షాప్ అద్దాలను కూడా పగలగొట్టి హంగామా సృష్టించారు. ఈ ఘటనతో స్థానికులు భయంతో వణికిపోతున్నారు. అయితే, ఈ రౌడీషీటర్ పాత నేరస్తుడని పోలీసులు చెబుతున్నారు. రౌడీషీటర్ అసద్ ఆగడాలపై అప్పటి నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ గతంలోనే పీడీ యాక్ట్ నమోదు చేశారు. అసద్ నేర ప్రవృత్తిని పరిగణనలోకి తీసుకున్న పోలీసులు, అతనిపై రాష్ట్ర బహిష్కరణ విధించారు. రాష్ట్ర బహిష్కరణ ఉత్తర్వులు ఉన్నప్పటికీ అసద్ పాతబస్తీలో ఎలా తిరుగుతున్నాడు..?, ఈ దాడికి గల కారణాలేమిటి..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా కేసు నమోదు చేసి, నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. రౌడీషీటర్ల వరుస దాడులతో పాతబస్తీ ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు మరింత కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




నమస్తే,

ఫిబ్రవరి 17న కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే నిరాహార దీక్షకు మద్దతు తెలపండి.

రాష్ట్ర బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17వ తేదీన ఉదయం 10 గంటల నుండి ఇందిరాపార్క్ వద్ద కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గం నిరాహారదీక్షకు పూనుకుంది. దీనికి మీరు హాజరై మద్దతు తెలియజేయాలని కోరుతున్నాము.

అభివందనములతో...
యం.వి.రమణ, రాష్ట్ర అధ్యక్షులు
బెల్లంకొండ వెంకటేశ్వర్లు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com